'తెలుగువారి గుండెచప్పుడు వినగలిగే ఆత్మీయుడిగా ఉంటే చాలు... నా జన్మ ధన్యమైనట్టే'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+20 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 73

మంగళవారం 4-6-2019

కొత్త శిఖరాలకు సెన్సెక్స్

40,268 పాయింట్లకు చేరిన సెన్సెక్స్...
12,089కు చేరిన నిఫ్టీ - బిజినెస్‌లో

పాక్... పడి లేచింది

ప్రపంచకప్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టుపై 14 పరుగులతో నెగ్గిన పాక్ - స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

న్యూస్‌రీల్

హిందీపై కేంద్రం వెనక్కి

■ హిందీ భాషను తప్పనిసరిగా బోధించాలన్న నిబంధనపై కేంద్రం వెనక్కి తగ్గింది. తమిళనాడు, కర్ణాటక సహా దక్షిణాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయం తీసుకుంది.

- వివరాలు 13లో

కేరళలో నిఫా కలకలం!

■ కేరళలో మళ్లీ నిఫా వైరస్ కలకలం సృష్టించింది. కొచిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థికి నిఫా వైరస్ సోకిందని వైద్యులు అనుమానిస్తున్నారు. అయితే దానిని ఇంకా నిర్ధారించాల్సి ఉందని వెల్లడించారు.

- వివరాలు 13లో

ఢిల్లీ మహిళలకు శుభవార్త

■ వచ్చే ఏడాది ఢిల్లీ శాసన సభ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేజ్రీవాల్ రాజధానిలో బస్సు, మెట్రో రైళ్లలో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

- వివరాలు 13లో

నేడు ఎంసెట్ ఫలితాలు

ఉన్నత విద్యా మండలి వర్గాల వెల్లడి

- వివరాలు 4లో

కార్టూన్

కావాలంటే కౌగిలించుకో! పొగిడితే యాక్షన్ ఇలాగే ఉంటుంది.. ఖబడ్దార్!

ఆశా వర్కర్ల గౌరవ వేతనం భారీగా పెంపు.. రూ.3,000 నుంచి రూ.10,000కు..

చిగురించిన 'ఆశ'లు

ఆశా వర్కర్ల వేతనం ఇక నెలకు రూ.10 వేలు

అధికారం చేపట్టిన ఐదో రోజే పాదయాత్ర హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- మెడ్‌టెక్ జోన్‌లో అవినీతిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశం
- ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక వసతులు పెంచాలని సూచన
- ఎన్టీఆర్ వైద్యసేవ ఇకపై వైఎస్సార్ ఆరోగ్యశ్రీగా నామకరణం
- ఆరోగ్యశాఖకు నిధుల కొరత రానివ్వబోమని భరోసా
- ఆరోగ్యశాఖను స్వయంగా పర్యవేక్షించనున్న ముఖ్యమంత్రి
- అధికారులతో సమీక్షలో సీఎం వైఎస్ జగన్ పలు నిర్ణయాలు

ఈ నిర్ణయం వల్ల లబ్ధి పొందే ఆశా వర్కర్ల సంఖ్య

42,000

సాక్షి, అమరావతి:

నిన్నటిదాకా వారి వేతనం రూ.3 వేలు మాత్రమే..

మరి నేడు రూ. 10 వేలు..

రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఆశా వర్కర్ల బాధలు, ఆవేదన విని చలించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీకి కట్టుబడి వారి వేతనాన్ని నెలకు రూ.10 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వేల కిలోమీటర్ల పాదయాత్రలో అడుగడుగునా ఆశా వర్కర్ల ఇబ్బందులను గుర్తించిన వైఎస్ జగన్ తాము అధికారంలోకి రాగానే వారి వేతనం పెంచుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయన ముఖ్యమంత్రి అయిన ఐదో రోజే వారి వేతనాన్ని రూ.10 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించడంతో

మిగతా 5వ పేజీలో ▶

సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో

అవినీతిని సహించను

'సాగునీటి ప్రాజెక్టుల అంతిమ లక్ష్యం ఆయకట్టుకు నీళ్లందించి.. రైతుల మోముపై చిరునవ్వు నింపి.. పేదరికాన్ని నిర్మూలించడమే. తక్షణమే పూర్తయ్యే ప్రాజెక్టుల పనులపై దృష్టి పెట్టండి.. జిల్లాల వారీగా ప్రాధాన్య ప్రాజెక్టులను గుర్తించండి. కరువన్నదే ఎరుగని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే మా లక్ష్యం'

- సీఎం వైఎస్ జగన్

జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- చంద్రబాబు ఒత్తిళ్లకు తలొగ్గి ప్రాజెక్టుల అంచనా వ్యయాన్ని పెంచేశారు
- ఎంత అవినీతి జరిగిందో నా వద్ద సమాచారం ఉంది
- అవినీతి జరిగిన ఆ ప్రాజెక్టుల పనులకు రివర్స్ టెండరింగ్
- 6న నిర్వహించే సమావేశానికి అవినీతి జరిగిన ప్రాజెక్టుల వివరాలతో రావాలని అధికారులకు సీఎం వైఎస్ జగన్ ఆదేశం

2 లో

దేవుడి స్క్రిప్టు గొప్పది

గుంటూరు ఇఫ్తార్ విందులో సీఎం వైఎస్ జగన్

- దేవుడు ఏం చేసినా గొప్పగా చేస్తాడు
- రంజాన్ శుభమాసంలోనే ఎన్నికల ఫలితాలు..
- నేను ముఖ్యమంత్రిని అయ్యాను
- నాన్నను మించిన పాలన అందించాలని దువా చేయండి

- వివరాలు 2లో

సోమవారం గుంటూరులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్ * నమాజ్ చేస్తున్న ముఖ్యమంత్రి

నేడు

విశాఖకు సీఎం వైఎస్ జగన్

ఏసీజేతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి

జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటుపై చర్చ

- వివరాలు 5లో

12 నుంచి అసెంబ్లీ

- 5 రోజుల పాటు సమావేశాలు
- 8న జగన్ సచివాలయ ప్రవేశం
- అదే రోజు మంత్రివర్గ విస్తరణ
- 10న మంత్రివర్గ భేటీ
- 7న శాసనసభాపక్ష సమావేశం

సాక్షి, అమరావతి

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి నూతన శాసనసభ తొలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో నూతనంగా ఎన్నికైన 175 మంది, అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు. స్పీకర్ ఎన్నిక కూడా జరుగుతుంది. కాగా సమావేశాలు ప్రారంభానికి ముందే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మంత్రివర్గాన్ని విస్తరించబోతున్నారు. ఇప్పటికే ఆయన ఈ నెల 8వ తేదీ ఉదయం తొలుత సచివాలయంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అదే రోజున మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సచివాలయంలో జరుగుతుంది. మంత్రివర్గ విస్తరణకు ఒక రోజు ముందుగా 7వ తేదీన వైఎస్సార్ ఎల్పీ సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రివర్గ కూర్పు ఎలా ఉండబోతోందో

మిగతా 5వ పేజీలో ▶

వానలు.. వడగాడ్పులు!

రాష్ట్రంలో విచిత్ర వాతావరణం

- రుతుపవనాలకు ముందు ఇలాంటి పరిస్థితులు సాధారణమేనంటున్న నిపుణులు
- బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

గుంటూరు జిల్లా తెనాలిలో ఈదురుగాలి ధాటికి రోడ్డుపై పడిపోయిన చెట్టు

సాక్షి, విశాఖపట్నం/
సాక్షి, గుంటూరు/నిమ్మనపల్లె(చిత్తూరు జిల్లా):

రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణం నెలకొంది. ఒక పక్క ఎండలు, వడగాడ్పులు, మరోపక్క పిడుగులు, వానలు.. వీటికి ఈదురు గాలులు తోడవుతున్నాయి. వీటి ధాటికి ఇటు కోస్తాంధ్ర, అటు రాయలసీమ ప్రజలు భయాందోళనలకు లోనవుతున్నారు. ఏకధాటిగా ఎండలు కాస్తూ ఉష్ణతాపాన్ని వెదజల్లుతుండగా అనూహ్యంగా ఆకాశంలో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతున్నాయి. ఆ వెనువెంటనే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కాసేపటికే ఈ మేఘాలు మాయమై మామూలు వాతావరణం నెలకొంటోంది. రుతుపవనాలకు ముందు ఇలాంటి

మిగతా 4వ పేజీలో ▶

జాతీయ భద్రతా సలహాదారుగా దోవల్

కేబినెట్ మంత్రి హోదా

■ జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్‌ను కేంద్ర ప్రభుత్వం వరుసగా రెండోసారి నియమించింది. ఆయనకు కేంద్ర కేబినెట్ మంత్రి హోదాను కూడా కల్పించింది. దోవల్ 2014 మే 30న తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీకాలం గత నెల 30న ముగిసింది.

- వివరాలు 13లో

గుడులను 'ఊడ్చే' గుత్తేదార్!

దుర్గగుడి కాంట్రాక్టుపై 'పద్మావతి' పైరవీలు!

- మరోసారి కాంట్రాక్టు పొడిగించుకునేందుకు నారా లోకేష్ బంధువు సంస్థ ప్రయత్నాలు
- మరో 6 పెద్ద దేవాలయాల్లోనూ పారిశుధ్య పనుల కాంట్రాక్టు అదే సంస్థకు
- అదనపు చెల్లింపులతో దుర్గగుడిపై ఏటా రూ.కోటి వరకు భారం

సాక్షి, విజయవాడ:

టీడీపీ హయాంలో విజయవాడలోని కనకదుర్గ గుడితోపాటు మరో ఆరు దేవాలయాల్లో పారిశుధ్య పనుల కాంట్రాక్టును అత్యధిక ధరలకు దక్కించుకున్న సంస్థ దీన్ని మరి కొన్నేళ్లు పొడిగించుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ సంస్థకు టెండర్ కొనసాగించడం దేవస్థానానికి భారంగా మారుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు.

లోకేష్ బంధువు సంస్థ....

మాజీ మంత్రి నారా లోకేష్‌కు బంధువైన తిరుపతికి చెందిన భాస్కరనాయుడు ఆధ్వర్యంలోని పద్మావతి హాస్పిటాలిటీస్ అండ్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ పలు దేవాలయాల్లో పారిశుధ్య పనులను నిర్వహిస్తోంది. గతంలో టీటీడీలో స్వీపింగ్, క్లీనింగ్ కాంట్రాక్టు పనులను దక్కించుకున్న ఈ సంస్థ తీరు వివాదాస్పదం కావడంతో పక్కనపెట్టారు. అయితే టీడీపీ పెద్దల ఒత్తిడితో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలైన ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం, శ్రీశైలం, శ్రీకాళహస్తి, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవాలయం తదితర చోట్ల స్వీపింగ్, క్లీనింగ్ పనులను ఇదే సంస్థకు కట్టబెట్టారు. ఎలాంటి టెండర్లు లేకుండానే అప్పటి దేవాదాయ శాఖ కమిషనర్ మూడేళ్ల పాటు ఈ పనులను కాంట్రాక్టుపై

మిగతా 4వ పేజీలో ▶

వాయుసేన విమానం గల్లంతు

■ 13 మందితో బయలుదేరిన భారత వాయుసేనకు చెందిన ఏఎన్-32 విమానం గాలిలోకి ఎగిరిన 33 నిమిషాల అనంతరం గల్లంతైంది. అస్సాంలోని జొర్హాత్ నుంచి మధ్యాహ్నం 12.27 గంటలకు బయలుదేరిన ఈ విమానం అరుణాచల్‌ప్రదేశ్‌లోని మెంచుకాకు (చైనా సరిహద్దుకు దగ్గర్లో) చేరాల్సి ఉండగా, మార్గమధ్యంలోనే కనిపించకుండా పోయింది.

13లో

దేవుడి స్క్రిప్టు గొప్పది

నమాజ్‌కు ముందు కాళ్లు, చేతులు, ముఖం శుభ్రం చేసుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

గుంటూరు ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- దేవుడు ఏం చేసినా గొప్పగా, ఆశ్చర్యపోయేలా చేస్తాడు
- రంజాన్ శుభమాసంలోనే ఎన్నికల ఫలితాలు.. నేను సీఎంను అయ్యాను
- నాన్నను మించిన పాలన అందించాలని దువా చేయండి

సాక్షి, అమరావతి

దేవుడు ఏం చేసినా చాలా గొప్పగా, ఆశ్చర్యపోయేలా చేస్తాడని, గొప్పగా స్క్రిప్టు రాస్తాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రంజాన్ మాసంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తాను తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించి మెరుగైన పాలన అందించేలా ముస్లిం సోదరులు దువా చేయాలని కోరారు. సోమవారం గుంటూరులోని పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన తొలి అధికారిక కార్యక్రమమైన 'ఇఫ్తార్ విందు'లో సీఎం వైఎస్ జగన్ పాల్గొన్నారు. ముస్లిం సోదరుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొని చాలాసేపు వారితో ఆత్మీయంగా గడిపారు. పవిత్ర రంజాన్ మాసంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన మహ్మద్ ఇక్బాల్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ముస్లిం సోదరుల హర్షధ్వానాల మధ్య జగన్ ప్రకటించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఐదుగురు ముస్లింలకు అసెంబ్లీ టికెట్లు ఇస్తే నలుగురు విజయం సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఇంకా ఏమన్నారంటే...

అస్సలామ్ అలైకుమ్...

'ఈరోజు రంజాన్ శుభమాసంలో ముస్లిం సోదరుల మధ్య ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం నాకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ సందర్భంగా నేను ఒకటి మనవి చేయదల్చుకున్నా. దేవుడు ఏం చేసినా కూడా ఆశ్చర్యంగా, గొప్పగా జరిగింది అనిపించే విధంగా చేస్తాడు. దేవుడు ఎంత గొప్పగా పని చేస్తాడు, ఆయన స్క్రిప్టు రాస్తే ఎంత గొప్పగా ఉంటుందో చెప్పడానికి మొట్ట మొదటి ఉదాహరణ ఇది... ఐదేళ్ల చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాలనను మీరంతా చూశారు. ఆ సమయంలో అక్షరాలా 67 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు ఉంటే... 23 మంది ఎమ్మెల్యేలను అన్యాయంగా, డబ్బులిచ్చి ప్రలోభాలకు గురి చేసి కొనుగోలు చేశారు. అందులో నలుగురిని ఏకంగా మంత్రులనే చేశారు. ఎమ్మెల్యేలు ఫిరాయిస్తే వాళ్లను అనర్హులుగా చేయాలి. లేదా వారి చేత రాజీనామాలు చేయించి ఎన్నికల్లో వాళ్ల పార్టీ గుర్తు మీద మళ్లీ గెలిపించుకుని శాసనసభకు తెచ్చుకోవాలి. కానీ ఇవేమీ జరగలేదు. మన కళ్ల ముందే అన్యాయం, అధర్మం కనిపించింది. అన్ని రకాల మోసాలు, అబద్ధాలు కనిపించాయి. 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ టికెట్‌తో 9 మంది ఎంపీలు గెలిస్తే ముగ్గురిని ఇదే మాదిరిగా కొనుగోలు చేశారు.

రంజాన్ మాసంలోనే...

గత నెల 23వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. అది కూడా రంజాన్ మాసంలోనే. ఇక టీడీపీకి వచ్చిన ఎమ్మెల్యేల సంఖ్య అక్షరాలా 23, ఆ పార్టీకి వచ్చిన ఎంపీ సీట్లు 3. ఫలితాలు వచ్చింది రంజాన్ మాసంలో మే 23వ తేదీన. ఇంత కన్నా గొప్ప స్క్రిప్టు మరెవరూ రాయలేరు. అదొక్క దేవుడు మాత్రమే రాయగలుగుతాడు. రంజాన్ శుభమాసంలోనే జగన్ అనే నేను మీ అందరి చల్లని దీవెనలతో, దేవుడి ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశా. మళ్లీ రంజాన్ మాసంలోనే ముఖ్యమంత్రిగా నా మొట్టమొదటి అధికార కార్యక్రమాన్ని మీ అందరి సమక్షంలోనే ప్రారంభించి ఈ శుభ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నా. ఆ దేవుడి గొప్పతనానికి ఇంత కన్నా ఉదాహరణలు అవసరం లేదు''

పెద్ద ఎత్తున హాజరైన ముస్లింలు..

ఇన్షా అల్లాహ్... ఈద్ ముబారక్ ఇన్ అడ్వాన్స్ ... మీ అందరికీ అభినందనలు అంటూ సీఎం వైఎస్ జగన్ తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం మౌలానా ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌కీ దువా, ఉపవాస దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, షేక్ అంజాద్‌బాష, మహ్మద్ ముస్తఫా, హఫీజ్‌ఖాన్, నవాజ్‌బాష సీఎం వైఎస్ జగన్‌కు ఖర్జూరం తినిపించారు. జగన్ కూడా వారికి ఖర్జూరం తినిపించారు. అనంతరం మగరిబ్‌కీ నమాజ్‌లో వైఎస్ జగన్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు.

జగన్‌కు రుణపడి ఉన్నా: ఇక్బాల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తాను సర్వదా రుణపడి ఉంటానని మాజీ పోలీసు అధికారి, హిందూపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను ఓటమి పాలైనప్పటికీ ఆదరించి ఎమ్మెల్సీని చేస్తామని సీఎం వైఎస్ జగన్ రంజాన్ మాసంలో ప్రకటించడం తనకు నిజంగా శుభవార్త అని తెలిపారు. వైఎస్ జగన్ సుదీర్ఘకాలం రాష్ట్రానికి మంచి పరిపాలన అందిస్తారని తనకు సంపూర్ణంగా విశ్వాసం ఉందని చెప్పారు.

ముస్లిం సోదరులతో కలసి నమాజ్ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

గుంటూరులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలసి నమాజ్ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ముస్తఫా, అంజాద్‌బాష, రెహమాన్, తదితరులు

జగన్‌కు పండును తినిపిస్తున్న ముస్లిం సోదరులు

మున్సిపల్ కార్మికుల కష్టాలపై ముఖ్యమంత్రి ఆరా!

ఇఫ్తార్ విందు ముగించుకుని బయటకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్కడ కనిపించిన మున్సిపల్ కార్మికులను పిలిపించి మాట్లాడారు. వారి జీత భత్యాలపై ఆరా తీశారు. 'జీతాలు ఏమేరకు పెరగాలని ఆశిస్తున్నారు' అని అడిగారు. ముఖ్యమంత్రి ఇలా తమను పిలిచి మాట్లాడడంతో వారు ఉబ్బితబ్బిబ్బయ్యారు. పాదయాత్ర సమయం లోనూ పలుచోట్ల మున్సిపల్ కార్మికులు కలిసి తమ కష్టాలు ఏకరువు పెట్టారని సీఎం గుర్తుచేసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

అవినీతిని సహించను

చంద్రబాబు ఒత్తిళ్లకు తలొగ్గి సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయాన్ని పెంచేశారు

- ఏ ప్రాజెక్టులో ఎంత అవినీతి జరిగిందో నా వద్ద సమాచారం ఉంది
- తక్కువ ఖర్చుతో ఎక్కువగా గోదావరి జలాలను మళ్లించడంపై అధ్యయనం చేసి నివేదికలు ఇవ్వండి
- జలవనరుల శాఖ సమీక్షలో అధికారులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం

జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి

బంజరు భూములను సస్యశ్యామలం చేయాల్సిన సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో అవినీతి, అక్రమాలను సహించే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చిచెప్పారు. 'కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన చంద్రబాబు.. మీపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టుల అంచనా వ్యయాలను భారీగా పెంచేయించారు. ఎక్కువ కమీషన్‌లు ఇచ్చిన కాంట్రాక్టర్లకే పనులు అప్పగించి భారీ ఎత్తున దోచుకున్నారు. ఆ అవినీతి మచ్చ మీపై పడేలా చేశారు.. దీనివల్లే రాష్ట్ర ఖజానాపై భారీగా భారం పడింది. ఎక్కడెక్కడ ఎంత అవినీతి జరిగిందన్న సమాచారం నా వద్ద ఉంది.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది.. ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి.. ఈ నెల 6న నిర్వహించే సమావేశానికి ఎక్కడెక్కడ ఎంత అవినీతి జరిగిందో తెలియజెప్పేలా వాస్తవ వివరాలతో రండి.. ఆ ప్రాజెక్టులకు రివర్స్ టెండరింగ్ నిర్వహిస్తాం.. దీనివల్ల ఎంత ప్రజాధనం ఆదా అయ్యిందన్నది ప్రజలకు వివరిస్తాం.. ఈ ధనం ఆదా కావడానికి కారణమైన అధికారులకు ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానం చేస్తాం.. ఆదా చేసిన సొమ్ముతో కొత్త ప్రాజెక్టుల పనులు చేపట్టడానికి దోహదం చేయండి' అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సీఎం వైఎస్ జగన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రూ.1,57,770 కోట్ల విలువైన సాగునీటి ప్రాజెక్టుల పనులు సాగుతున్నాయని, ఇందులో ఇప్పటివరకూ రూ.62,251 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సీఎంకు వివరించారు. మిగతా పనులు పూర్తి కావాలంటే రూ.95,519 కోట్లు అవసరమని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన వాటిలో రూ.10,704 కోట్ల విలువైన పనులను ప్రారంభించలేదన్నారు. రూ.7,302.56 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయినా.. ఇప్పటివరకూ పనులు ప్రారంభం కాలేదని చెప్పారు. పనులు ప్రారంభించి 25 శాతం లోపు పనులు పూర్తయిన ప్రాజెక్టుల పనుల విలువ రూ.22,880.44 కోట్లని.. వీటికి రూ.1,191.15 కోట్లు వ్యయం చేశామని.. ఆ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రూ.21,681.30 కోట్లు అవసరమని వివరించారు. ఇదే సమయంలో సీఎం వైఎస్ జగన్ జోక్యం చేసుకుంటూ చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల పనులను అవినీతిమయం చేశారన్నారు. 'దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా చేపట్టినప్పుడు సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం ఎంత? సెప్టెంబర్ 2, 2009 వరకూ ఏయే ప్రాజెక్టులకు ఎంత ఖర్చు చేశారు? ఎంత పరిమాణం మేర పనులు పూర్తయ్యాయి? ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ సీఎంల హయాంలో ఏయే ప్రాజెక్టులకు ఎంత ఖర్చు చేశారు.. ఎంత పరిమాణం మేర పనులు పూర్తయ్యాయి? 2014 నాటికి ఏయే ప్రాజెక్టుల్లో ఎంత పరిమాణం పనులు మిగిలాయి? వాటి వ్యయం ఎంత? చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిపోయిన పనుల అంచనా వ్యయాన్ని ఏయే ప్రాజెక్టుల్లో ఎంతకు పెంచేశారు? ఇప్పటివరకూ ఎంత ఖర్చు చేశారు.. ఎంత మేరకు పనులు పూర్తయ్యాయి? ఇప్పటికీ ఎంత పరిమాణం మేర పనులు మిగిలాయి.. వాటి విలువ ఎంత?' అనే వివరాలతో సమగ్ర నివేదికను ఈ నెల 6 నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చంద్రబాబు అవినీతికి పాల్పడకుండా నిజాయతీతో వ్యవహరించి ఉంటే కొన్ని ప్రాజెక్టులైనా పూర్తయ్యేవని, ఆయకట్టుకు నీళ్లందేవని, రైతులకు ప్రయోజనం చేకూరేదని అభిప్రాయపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి, యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టులను పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టీకరించారు.

యుద్ధప్రాతిపదికన పోలవరం

పోలవరం ప్రాజెక్టు పనులను సీఎం వైఎస్ జగన్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఏప్రిల్ 1, 2014కు ముందు పోలవరం ప్రాజెక్టు పనులకు రూ.5,135.87 కోట్లు ఖర్చు చేశామని.. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక అంటే ఏప్రిల్ 1, 2014 తర్వాత రూ.11,537.30 కోట్లు ఖర్చు చేశామని.. ఇందులో రూ.6,727.26 కోట్లను కేంద్రం రీయింబర్స్ చేసిందని.. రూ.4,810.04 కోట్లు ఇంకా బకాయిపడిందని ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు సీఎంకి వివరించారు. ఇప్పటివరకూ పోలవరం ప్రాజెక్టుకు రూ.16,673.17 కోట్లు ఖర్చు చేశామని.. ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.38,875.7 కోట్లు అవసరమని చెప్పారు. ఇదే సమయంలో సీఎం జోక్యం చేసుకుంటూ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.16,010.45 కోట్ల నుంచి రూ.55,548.87 కోట్లకు ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమిని సేకరించడం.. నిర్వాసితులకు పునరావాసం కల్పించడం వల్ల అంచనా వ్యయం పెరిగిందని ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు వివరించారు. 'పోలవరం ప్రాజెక్టు పనుల్లో ప్రధానంగా పోలవరం హెడ్ వర్క్స్‌లో ఏయే కాంట్రాక్టర్లకు ఎంత విలువైన పనులను నామినేషన్ పద్ధతిలో అప్పగించారు? చంద్రబాబు ఒత్తిడి వల్ల ఎంత అంచనా వ్యయం పెంచేశారు? రివర్స్ టెండరింగ్ చేస్తే ఎంత ఆదా అవుతుందన్న వివరాలను ఈ నెల 6లోగా సిద్ధం చేయండి' అని సీఎం ఆదేశించారు. 'పోలవరం రాష్ట్రానికి వరప్రదాయిని. ఆ ప్రాజెక్టు పనులు ఆగడానికి వీల్లేదు. ఎప్పటిలోగా ప్రాజెక్టును పూర్తి చేయవచ్చో చెప్పండి.. చంద్రబాబు తరహాలో ఇప్పుడు పూర్తి చేస్తాం.. అప్పుడు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పకూడదన్నది నా ప్రధాన ఉద్దేశం' అని దిశానిర్దేశం చేశారు. దీనిపై ఈఎస్‌సీ వెంకటేశ్వరరావు స్పందిస్తూ.. హెడ్ వర్క్స్‌లో ప్రధానమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణానికి వీలుగా గోదావరి ప్రవాహాన్ని మళ్లించడానికి కాఫర్ డ్యామ్‌ల పనులు చేస్తున్నామని చెప్పారు. అయితే, ఎగువ కాఫర్ డ్యామ్ పనులు ఈ సీజన్‌లో పూర్తి చేయలేమని.. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచనల మేరకు నిలిపేశామని వివరించారు. వచ్చే సీజన్‌లో కాఫర్ డ్యామ్ పూర్తి చేసి.. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు చేపడతామని తెలిపారు. మొత్తమ్మీద రెండేళ్లలోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయొచ్చని చెప్పారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. ఇప్పటివరకూ చేసిన కాఫర్ డ్యామ్ పనులు వరదకు కొట్టుకుపోకుండా, వరద ఉధృతికి ఒక్క నిర్వాసితుడూ ఇబ్బంది పడకుండా రక్షణాత్మక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వారంలోనే పోలవరం ప్రాజెక్టును క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేయడంపై దృష్టిసారిస్తానన్నారు.

కరువన్నదే ఎరుగని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సాగునీటి ప్రాజెక్టుల అంతిమ లక్ష్యం.. ఆయకట్టుకు నీళ్లందించడమేనని, రైతుల మోముపై చిరునవ్వు చిందేలా చేసి పేదరికాన్ని నిర్మూలించడమేనని సీఎం వైఎస్ జగన్ స్పష్టీకరించారు. కానీ.. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అంతిమ లక్ష్యాన్ని మార్చేసిందని.. చంద్రబాబు జేబులు నింపుకోవడానికే సాగునీటి ప్రాజెక్టులను వినియోగించుకున్నారని చెప్పారు. తమ ప్రభుత్వ లక్ష్యం సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడమేనని స్పష్టం చేశారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వ్యయం, మిగిలిపోయిన పనుల ప్రాతిపదికన ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో చేపడదామన్నారు. 6న నిర్వహించే సమావేశానికి ప్రాధాన్య ప్రాజెక్టుల వివరాలతో రావాలని కోరారు. జిల్లాల వారీగా ప్రాధాన్య ప్రాజెక్టులను గుర్తించడంతోపాటు ఎంత ఖర్చు చేస్తే ఎంత ఆయకట్టుకు నీళ్లు ఇవ్వచ్చో తెలుసుకోవాలన్నారు. యుద్ధప్రాతిపదికన ఆ ప్రాజెక్టులను పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లందిస్తామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో అవినీతిని అరికడితే.. ఆదా అయ్యే సొమ్ముతో కొత్త ప్రాజెక్టులు చేపట్టవచ్చునని.. కరువన్నదే ఎరుగని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ముఖ్యమంత్రి కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, అదనపు కార్యదర్శి ధనుంజయరెడ్డి, విశ్రాంత సీఎస్ అజేయ కల్లం తదితరులు పాల్గొన్నారు. కాగా, నీటిపారుదల శాఖపై సమీక్ష సమావేశం జరుగుతుండగానే బయట వర్షం కురిసింది. నిన్న మొన్నటివరకు తీవ్ర సూర్య తాపంతో ప్రజలను అల్లాడించిన వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సీఎం వైఎస్ జగన్ సోమవారం నీటిపారుదల అంశంపై సమీక్ష ప్రారంభించిన సమయం నుంచే అందుకు తగ్గట్లుగా వాతావరణం అనుకూలించడం విశేషం.

గోదావరి జలాలతోనే సస్యశ్యామలం

కృష్ణా నదిపై కర్ణాటక సర్కార్ ఆల్మట్టి జలాశయం ఎత్తు పెంచుతోందని.. దీనివల్ల నీటి లభ్యత మరింతగా తగ్గుతుందని సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. గోదావరి నదిలో పుష్కలంగా నీటి లభ్యత ఉన్న అంశాన్ని గుర్తు చేశారు. 'ఏటా మూడు నుంచి నాలుగు వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రం పాలవుతున్నాయి. పోలవరం పూర్తయినా గరిష్టంగా 301 టీఎంసీలను మాత్రమే వినియోగించుకోవచ్చు. గోదావరి జలాలను వృథా కానివ్వకుండా వినియోగించుకుంటే.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయొచ్చు.. రాష్ట్రమే కాదు తెలంగాణను కూడా సస్యశ్యామలం చేయొచ్చు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ సీఎం కేసీఆర్ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే తెలంగాణ ఎత్తిపోతల పథకాలు, ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు మళ్లించడానికి కూడా సిద్ధమని కేసీఆర్ మాట ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ గోదావరి జలాల మళ్లింపుపై ఏవైనా చర్యలు తీసుకున్నారా' అని ప్రశ్నించారు. దీనిపై ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు స్పందిస్తూ.. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంపై వ్యాప్కోస్‌తో అధ్యయనం చేయించామన్నారు. ఈ క్రమంలోనే పోలవరం కుడి కాలువ మీదుగా గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజీకి తరలించి.. హరిశ్చంద్రపురం ఎత్తిపోతల ద్వారా నాగార్జునసాగర్ కుడి కాలువకు తరలించే పనులు చేపట్టామని.. ఎన్జీటీ తీర్పు వల్ల వాటిని ఆపేశామని చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి తరలించే గోదావరి జలాలను బకింగ్‌హామ్ కెనాల్ ద్వారా నెల్లూరు జిల్లాలోని పెన్నా డెల్టాకు తరలించడంపై అధ్యయనం చేశామని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. గోదావరి జలాలను తక్కువ ఖర్చుతో భారీ ఎత్తున వినియోగించుకోవడానికి మార్గాలను అన్వేషించాలని, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు గోదావరి జలాలను తరలించడంపై అధ్యయనం చేసి.. నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఆ నివేదికల ఆధారంగా గోదావరి జలాల వినియోగంపై దృష్టి కేంద్రీకరిద్దామని సూచించారు.

రాష్ట్ర నీటిపారుదల స్వరూపం..

రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన భూమి
199.04 లక్షల ఎకరాలు

నీటిపారుదల సౌకర్యం ఉన్న భూమి
104.61 లక్షల ఎకరాలు (భారీ నీటిపారుదల ప్రాజెక్టుల కింద 66.52 లక్షల ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల కింద 5.52 లక్షల ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల కింద 25.61 లక్షల ఎకరాలు, ఏపీఎస్ఐడీసీ కింద 7.86 లక్షల ఎకరాలు)

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయితే సాగులోకి వచ్చే ఆయకట్టు: **34.42 లక్షల ఎకరాలు**

గత ఐదేళ్లలో సర్కార్ సాగునీటి ప్రాజెక్టులకు చేసిన ఖర్చు

ఆర్థిక సంవత్సరం	బడ్జెట్ కేటాయింపు (రూ.కోట్లలో)	ఖర్చు (రూ.కోట్లలో)
2014-15	11,763	9,224
2015-16	10,861	9,546
2016-17	13,255	10,863
2017-18	19,663	8,733
2018-19	25,251	14,015
2019-20	16,891	1441 (మే 22 వరకూ)
మొత్తం	97,684	53,822

(నోట్: ఇప్పటివరకూ చేసిన పనులకు పెండింగ్ బిల్లులు రూ.4,819 కోట్లు)

జలనవరుల శాఖలో ఉద్యోగాల ఖాళీలు..

హోదా	మంజూరైన పోస్టులు	పనిచేస్తున్న ఉద్యోగులు	ఖాళీలు
ఇంజనీర్-ఇన్-చీఫ్	03	01	02
చీఫ్ ఇంజనీర్లు	20	18	02
సూపరింటెండెంట్ ఇంజనీర్లు	53	48	05
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు	267	242	25
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు	943	925	18
ఏఈఈ/ఏఈ	3,416	2,690	726
మొత్తం	4,702	3,924	778

బిజీబిజీగా సీఎం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోమవారం బిజీబిజీగా గడిపారు. ఉదయం ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ కేవీ నాంచారయ్య, బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి ఉదయలక్ష్మి, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబుతోపాటు పలువురు ఐఏఎస్ అధికారులు సీఎంను కలిశారు. అనంతరం ఉదయం 10.38 గంటలకు వైద్య శాఖపై సమీక్ష ప్రారంభించి మధ్యాహ్నం 12.55 గంటలకు ముగించారు. తిరిగి మధ్యాహ్నం 3 గంటల తర్వాత నీటిపారుదల శాఖపై సమీక్ష ప్రారంభించి సాయంత్రం వరకు కొనసాగించారు. అనంతరం గుంటూరులో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం రాగానే నోటిఫికేషన్ జారీ

ఆర్జీయూకేటీ వీసీ ఆచార్య వేగేశ్న రామచంద్రరాజు

నూజివీడు: రాష్ట్రంలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలలో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే విడుదల చేస్తామని ఆర్జీయూకేటీ వీసీ ఆచార్య వేగేశ్న రామచంద్రరాజు తెలిపారు. కృష్ణా జిల్లా నూజివీడులో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు ఇచ్చే డిప్రివేషన్ స్కోర్‌పై న్యాయ వివాదాలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదికలు అందజేశామని, దానిపై నిర్ణయం తీసుకున్న వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నామన్నారు.

10 వరకు సెలవులో ఠాకుర్

సాక్షి, అమరావతి: మాజీ డీజీపీ ఆర్పీ ఠాకుర్ ఈ నెల 10వ తేదీ వరకు సెలవు పెట్టినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఆయనను ప్రభుత్వం గత నెల 30న ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌గా బదిలీ చేసింది. దీంతో ఆ మరుసటి రోజే శాంతిభద్రతల ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్‌కు బాధ్యతలు అప్పగించి ఠాకుర్ సెలవుపై వెళ్లారు. ఈ నెల 1న గౌతమ్ సవాంగ్ కొత్త డీజీపీగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

పెరిగిన వేతనాలకు రూ. 52.97 కోట్ల నిధులు

సాక్షి, అమరావతి: మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులకు పెంచిన వేతనాలకు వీలుగా ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు 52,97,76,000 రూపాయల అదనపు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు జీఓ 170 జారీ చేసింది. రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 1,000 వేతనాన్ని రూ. 3 వేలకు పెంచుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనివల్ల రాష్ట్రంలో 88,296 మంది కుక్, కమ్ హెల్పర్లకు మేలు జరుగుతుంది.

ఆప్మెల్ ఎండీగా రామచంద్రమూర్తి

రామచంద్రమూర్తి

కొండపల్లి (ఇబ్రహీంపట్నం): ఏపీహెచ్ఎంఈఎల్ (ఆప్మెల్) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా తెలంగాణ రాష్ట్రానికి చెందిన జీఎస్ రామచంద్రమూర్తి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎండీగా పనిచేసిన పి.అర్జున్ పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో రామచంద్రమూర్తి బదిలీపై వచ్చారు. గతంలో సింగరేణి కాలరీస్‌లో 33 సంవత్సరాలు పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు. కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో అదనపు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన ఉత్పత్తులను సకాలంలో తయారు చేసి సంస్థ పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎండీకి కార్మికులు అభినందనలు తెలిపారు.

కృష్ణా తీరాన్ని కాంక్రీట్ జంగిల్ చేస్తారా?

కృష్ణానది లోపల కట్టిన అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

అక్రమ కట్టడాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే

- నిర్మాణాలు చేస్తుంటే ఏం చేస్తున్నారని ఆగ్రహం
- వెంటనే తొలగించాలని హుకుం
- లేకుంటే కోర్టుకు వెళతామని హెచ్చరిక

తాడేపల్లిరూరల్: రిజర్వ్ కన్జర్వేటివ్‌లో ఒక చిన్న మొక్క నాటాలన్నా ఇరిగేషన్ శాఖ అనుమతులు తీసుకోవాలని, అలాంటిది టీడీపీ నేతలు ఇష్టానుసారం అక్రమ నిర్మాణాలు చేస్తూ కృష్ణానదీ తీరాన్ని కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మండిపడ్డారు. కృష్ణానది ఎగువ ప్రాంతంలో ఉండవల్లి కరకట్ట వెంట కొత్తగా ఏర్పాటుచేసిన అక్రమ కట్టడాలను ఆర్కే సోమవారం పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఈఈతో ఫోన్‌లో అక్రమ కట్టడాలను ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నించగా, మొదట అక్రమ కట్టడాలను ఎక్కడా కట్టడం లేదంటూ ఆయన బదులిచ్చారు. ఎక్కడ కడుతున్నారో సర్వే నంబర్‌తో సహా ఆర్కే ఈఈకి తెలియజేయడంతో వాటిని తొలగించామని సమాధానమిచ్చారు. వెంటనే ఎమ్మెల్యే ఆర్కే ''నేను సంఘటనా స్థలంలోనే ఉన్నాను'' అని చెప్పగా ఈఈ మాట దాటవేసేందుకు ప్రయత్నం చేశారు. అనంతరం ఆర్కే విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నదీ తీర ప్రాంతాల్లో ఎటువంటి కట్టడాలు కట్టకూడదని చెప్పినప్పటికీ, టీడీపీకి తొత్తులుగా మారిన ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కరకట్ట వెంట నివాసం ఉంటున్నారని రైతులను పంట పొలాల్లోంచి ఉత్పత్తులను బయటకు కూడా తీసుకువెళ్లనీయకుండా ఆంక్షలు విధించారని, అయితే కరకట్ట నుంచి నదీ తీర ప్రాంతానికి వందల లారీల మట్టి తోలుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విచిత్రమన్నారు. జెడ్పీ మాజీ చైర్మన్, టీడీపీ నేత పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో తీరంలో ఈ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు స్థల యజమాని కోటేశ్వరరావు తెలిపారని ఆర్కే చెప్పారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించకపోతే, కోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామని ఆర్కే స్పష్టం చేశారు.

గోడౌన్లలోనే ఆదరణ వస్తువులు

- టీడీపీ ప్రభుత్వ హయాంలో సగం మందికి పంపిణీ
- ఎన్నికల కోడ్ వచ్చిందని మధ్యలో ఆపేసిన అధికారులు
- నూతన ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూపు

సాక్షి, అమరావతి: ఆదరణ పేరుతో బీసీలకు వలవేసిన తెలుగుదేశం ప్రభుత్వం వృత్తి పనిముట్లు కొందరికి పంపిణీ చేసి కొందరికి ఆపేసింది. ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆపేశామని ప్రకటించింది. ఏదో ఒక వస్తువు ఇస్తే బీసీల ఓట్లు తమకే పడతాయన్న ఆలోచనతో గత టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. మొత్తం నాలుగు లక్షల మందికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా ఇప్పటి వరకు రెండున్నర లక్షల మందికి వృత్తి పనిముట్లు పంపిణీ చేశారు. కొందరికి పనిముట్లు దొరకటం లేదని పది వేల వంతున డబ్బులు పంచారు. ఎన్నికలు ముగిసి, కోడ్ ఎత్తివేసిన తరువాత ఆదరణ పథకం కింద కొనుగోలు చేసిన వస్తువులు పంపిణీ చేయాలా వద్దా అనే విషయంలో అధికారులు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఇప్పటి వరకు పది వేల మందికి అక్కడక్కడ వస్తువులు స్థానిక ఎమ్మెల్యేల ద్వారా పంపిణీ చేశారు. మిగిలిన వస్తువులన్నీ ఆయా జిల్లాల్లోని గోడౌన్ పాయింట్లలో గత రెండు నెలలుగా నిల్వ ఉన్నాయి.

వాటా చెల్లించని వారిని ఏమి చేద్దాం?

లబ్ధిదారుని వాటా కింద పది శాతం డబ్బులు చెల్లించాలి. కొందరికి పనిముట్లు శాంక్షన్ అయినా వాటా చెల్లించలేదు. అటువంటి వారిని లబ్ధిదారుల జాబితాలో నుంచి తొలగించాలా, కొనసాగించాలా అనే విషయంలో ఇంకా అధికారులు నిర్ణయం తీసుకోలేదు. కొందరు లబ్ధిదారులు వాటా చెల్లించి కూడా వస్తువులు తీసుకోలేదు. అటువంటి వారిని ఏమి చేయాలన్న విషయంలో అధికారులకు సరైన స్పష్టత లేదు.

కొత్త ప్రభుత్వమే నిర్ణయించాలి..

ఈ పనిముట్ల పంపిణీ, లబ్దిదారుల తుది ఎంపిక విషయంలో కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. వస్తువుల కొనుగోలులో గత ప్రభుత్వ పెద్దలకు కోట్లలో పర్సెంటేజీలు ముట్టాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాలపై కొత్త ప్రభుత్వ ధోరణి ఎలా ఉంటుందన్న విషయమై కూడా అధికారుల్లో చర్చ జరుగుతోంది. కొత్త ప్రభుత్వమే ఈ మిగిలిపోయిన వస్తువుల పంపిణీపై నిర్ణయం తీసుకుంటుందని, ఆ నిర్ణయం మేరకు పథకం అమలు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

దేశాభివృద్ధిలో రైతాంగం కీలకం

- రైతుల ఆర్థిక అంశాల అవగాహనకోసం విస్తృత కార్యక్రమాలు
- ఆర్బీఐ తెలుగు రాష్ట్రాల రీజనల్ డైరెక్టర్ సుబ్రత దాస్

సాక్షి, హైదరాబాద్: దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయ రంగమే కీలకమని భారతీయ రిజర్వ్ బ్యాంకు తెలుగు రాష్ట్రాల ప్రాంతీయ సంచాలకులు సుబ్రత దాస్ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతులకు ఆర్థిక సహకార కార్యక్రమాలు విస్తృతం చేయాల్సి ఉందన్నారు. రైతులకు రుణ మంజూరీని పెంపొందించడంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేస్తోందన్నారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన 'ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2019' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థలో రైతులు ఒక భాగమన్నారు. రైతులకు ఆర్థిక అంశాల అవగాహన కోసం ప్రతి సంవత్సరం రిజర్వ్‌బ్యాంకు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కరపత్రాలు, వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలతో ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వీటిని బ్యాంకులు, ఏటీఎంలు, వెబ్ సైట్‌లే కాకుండా రైతులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ప్రదర్శిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ రాహుల్ బొజ్జా, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సుందరం శంకర్, ఆర్బీఐ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.ఉష తదితరులు హాజరయ్యారు.

'ఆ థియేటర్ల సీజ్ ఉత్తర్వుల అమలు నిలిపివేత'

సాక్షి, అమరావతి: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి లక్ష్మీస్ ఎన్టీఆర్ సినిమాను ప్రదర్శించారంటూ వైఎస్సార్ జిల్లాలోని మూడు సినిమా థియేటర్లను సీజ్ చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల అమలును హైకోర్టు నిలిపేసింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తితో కూడిన ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తమ థియేటర్ల సీజ్‌ను సవాలు చేస్తూ మూడు సినిమా థియేటర్ల యజమానులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యాలపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాది కె.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. థియేటర్లను సీజ్ చేసే అధికారం జాయింట్ కలెక్టర్‌కు లేదన్నారు. హైకోర్టు గతంలోనే ఓ తీర్పు ద్వారా స్పష్టం చేసిందని నివేదించారు.

Mahindra
"నా సఫలతకి కారణం నా మొదటి పిక్-అప్"
BOLERO MAXITRUCK PLUS
17.7 kmpl మైలేజ్
థ్రీ టెంపరేచర్ సెన్సర్
AUTOMOTIVE MANUFACTURERS PVT. LTD.: 77997 39117.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
(రిజిస్టరు నెం.AMC/KNA/DCO/2016/122)
డోరు నెం. 54-16-3/3, ప్లాట్ నెం. 48, రోడ్ నెం. 3, లయోలా గార్డెన్స్, విజయవాడ-520008. ఫోన్: 0866-2452129.
ఇ-మెయిల్: housing.emp@gmail.com, www.aphousingsociety.com
Ref : 9/EC/2019 Dt: 03-06-2019
ప్లాటు కొనుగోలు కొరకు దరఖాస్తు ఆహ్వానము
సొసైటీ ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న నూతన రాజధాని అమరావతికి దగ్గరలో కేతనకొండ ఉద్యోగ కాలనీలో సభ్యత్వం మరియు ప్లాట్ల కొనుగోలు కొరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నది.

కాలనీ అభివృద్ధి చేస్తున్న ప్రదేశం:	నవీపోతవరం గ్రామం, కేతనకొండ గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా. (విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారికి 1 KM దూరంలో)
ప్రతిపాదిత లే అవుట్ మొత్తం విస్తీర్ణం:	ఎకరాలు 70.19 సెంట్లు
ఇప్పటికే సొసైటీ పేరున రిజిస్టర్ అయిన భూమి విస్తీర్ణం	ఎకరాలు 50.54 సెంట్లు
మొత్తం ప్లాట్లు అంచనా:	800 ప్లాట్లు
ప్రస్తుత సభ్యులకు కేటాయించగా మిగిలిన ప్లాట్ల సంఖ్య:	150 ప్లాట్లు
ప్లాటు సైజులు (చ.గజాలలో):	165, 244, 300, 400 చ.గజాలు (400 చ.గజాలు గెజిటెడ్ అధికారులకు మాత్రమే)
ధర:	చ.గజ ఒక్కింటికి రూ. 7,750/- అన్ని డెవలప్‌మెంట్లతో కలిపి (రిజిస్ట్రేషన్ చార్జీలు అదనం)
బ్యాంక్ లోన్ సదుపాయం:	SBI లేదా ఆంధ్రాబ్యాంక్ వారి నుండి లభించును
దరఖాస్తుదేయుటకు ఎవరు అర్హులు:	ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో పనిచేస్తున్న రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు చేసు కొనుటకు అర్హులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ క్లాస్-IV మొ॥ హోదాల ఉద్యోగులు, APSRTC & ఇతర కార్పొరేషన్ల ఉద్యోగులు, BSNL, బ్యాంక్, రైల్వే, పోస్టల్ మొ॥ అన్ని రకాల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అవకాశం కలదు.

ప్లాటు పొందు విధానం: ఎ) రూ. 1500/-లు చెల్లించి సొసైటీలో సభ్యత్వం తీసుకొనవలెను, బి) ప్లాటు దరఖాస్తుతో పాటు మొత్తం విలువలో 40% అనగా చ.గజ రూ 3,100/- అడ్వాన్సుగా చెల్లించి సేల్ అగ్రిమెంటు పొందవలెను. సి) మిగిలిన మొత్తం రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించవలెను. డి) AP CRDA నుండి లే అవుట్ అనుమతి రాగానే సభ్యులందరి సమక్షంలో లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించబడును
చెల్లింపులు: అన్ని చెల్లింపులు ఖచ్చితంగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ / చెక్కు / డి.డి. ద్వారా మాత్రమే చెల్లించవలెను. నగదు ఎట్టి పరిస్థితులలోనూ తీసుకొనబడదు
మిగిలిన వివరములకు సొసైటీ ఆఫీసును స్వయంగా గానీ లేదా 9100666208/ 9100666219, 0866-2452129లను సంప్రదించగలరు.
తేది: 03-06-2019 సం/- సెక్రటరీ

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED IMMEDIATELY
A Leading MNC Two/ Four wheeler spare parts Production, ISO, Electrical / Electronics, Software / Hardware, Garments Textiles (P) Ltd. Co. Needs Male/ Female candidates Fresh / Exps. Age: 18 to 40.
QUALIFICATION All B.Tech, All Degree (UG/PG), All Diploma, All ITI, 5 to Intermediate (Results waiters can also apply) (All back class also apply)
JOB HR-Manager, Administrate, All Engineer, Production, QC Supervisor, Programmer, Designer, Accountant, System Operator, BPO, Call Center, Office Staff, All Technician, CNC Operator, Export Job.
SALARY Rs. 15,000 to Rs. 35,000 (Room, Mess, ESI, PF available)
WORKING PLACE Hyderabad, Chennai, Bangalore, Coimbatore
Apply to : By E-mail, Courier, Postal. | Apply within 5 days
SRM INDUSTRIAL - HR
Kalliappa Complex, Veerapandi Pirivu, Jothipuram (po), Coimbatore Dt. Pin - 641 047, Tamilnadu.
Email : srmindustrial72@gmail.com

KAKINADA INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
Approved by AICTE and Affiliated to JNTUK, Kakinada
RAMACHANDRAPURAM (M), East Godavari Dist., A.P. 533 255
E-Mail : kitscareers@gmail.com, Phone : 94920 39968
FACULTY RECRUITMENT
Applications are invited for the following posts :

Post (s)	Departments
Professor / Assoc. Professor / Asst. Professor / Stenographer / Lab Technicians / Librarian / Network Admin / Accountant / Hostel Incharge / Junior / Senior / Library Assistants	EEE, ECE, MECH, CIVIL, CSE Petroleum, Mining, Agriculture B-Pharmacy and MBA, Chemistry Mathematics, English, Physics & PD

Qualifications and Salary : As per AICTE Norms
Interested and Eligible Candidates may send the resume on or before 08-06-19 along with proof of Educational Qualifications, PAN Card and Aadhar Card to Mail ID : kitscareers@gmail.com. Interviews will be conducted on 8th, 9th & 10th June-2019 at College Campus, Telephonic Interviews also allowed.
Sd/- CHAIRMAN Adavalli Naveen Kumar

Continental Hospitals, a part of IHH Healthcare, a leading premium integrated healthcare provider is looking for Nursing Professionals to join their state-of-the-art NABH & JCI accredited facility at Gachibowli, Hyderabad.
Sr. Staff Nurse - OT, ICU & Emergency
Nursing Graduates (BSc/MSc) with 2+ Years of experience in respective areas. Work Experience in a Hospital which is NABH / JCI accredited would be an added advantage.
Staff Nurse - Wards
Fresh Nursing Graduates (BSc / MSc) with Good Academic Background and valid registration a must.
Infection Control Nurses
Nursing Graduate (BSc / MSc) with 4+ Years of experience in a NABH / JCI accredited Hospital would be preferred.
Candidates desirous of persuing a career with us may mail their Professional Snapshot to careers@continentalhospitals.com or walk-in to Continental Hospitals Pvt. Ltd. Plot No. 3, Road No. 2, IT & Financial District, Gachibowli, Hyderabad - 32.
Monday - Saturday | between 9.00 am - 5.00 pm or Call: 040 - 67 000 000 | Extn - 1467 for scheduling an interview
Continental Hospitals
A GLENEAGLES FACILITY
040-6700 0000 www.continentalhospitals.com 77 99 360 360
Financial Dist, Nanakramguda, Gachibowli, Hyderabad - 500032

కావలెను మైథిలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (MIMS) నర్సింగ్ కాలేజ్, గూడూరు నందు పనిచేయుటకు
M.Sc Nursing, B.Sc Nursing
(Freshers / Experienced)
0-3 సం॥ భోదన అనుభవము కల్గిన వారు కావలెను. భోజనం మరియు హాస్టల్ వసతి కలదు. అర్హతను బట్టి జీతము నిర్ణయించబడును.
ఇంటర్వ్యూ ప్రదేశము రత్నమ్మ కాలేజ్ ఆఫ్ నర్సింగ్
Sy.No.: 917, మిథిలా నగర్, పోటుపాలెం పంచాయితి, ఈస్ట్ గూడూరు, S.P.S.R. నెల్లూరు జిల్లా. సెల్ : 8886685596, 8886685597
e-mail: rathnammacollegeofnursing@gmail.com

GUDLAVALLERU ENGINEERING COLLEGE
(An Autonomous Institute with Permanent Affiliation to JNTUK, Kakinada)
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674 - 273737 / 273888, Website: www.gecgudlavalleru.ac.in
Staff Recruitment
Applications along with bio-data, photocopies of all certificates and pass port size photo, are invited from the eligible candidates with Ph.D degree for the posts of Professor/ Associate Professor/ Assistant Professor in Civil / CSE. Applications are also invited for the post of Assistant Professor in Civil/ CSE/ English with Post Graduate degree in the respective disciplines and Electrical Maintenance Supervisor so as to reach this office on or before 07-06-2019. Soft copies of resume and quarries, if any, may be sent to viceprincipal.administration@gecgudlavalleru.ac.in
GEC/Advt/2019, dt.31-05-2019 Secretary & Correspondent

ఉద్యోగ అవకాశము
విశాఖపట్నం మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న మా బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు మరియు శారీరక దారుఢ్యం ఉన్న అభ్యర్థులు కావలెను.

Post	Qualification	Age	Salary
Trainee Helper Drivers & Plumbers	S.S.C Pass or Fail / ITI Fitter & Elect. (Pass)	19-28 yrs	Rs. 11000

గమనిక : ఆసక్తిగల అభ్యర్థులు తమ ఐయోడేటాతో, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు డ్రైవింగ్ హెవీ లైసెన్స్ జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు పగలు లేదా రాత్రి షిఫ్టులలో పనిచేయవలసి యుండును.

10-06-2019	శ్రీ లక్ష్మీ శ్రీనివాస లాడ్జి, బస్టాండ్ దగ్గర, జగ్గయ్యపేట	కృష్ణా జిల్లా
11-06-2019	అతిథి ఇన్, బస్టాండ్ ఎదురుగా, జగ్గయ్యపేట	
12-06-2019	R.K. ప్యారడైజ్ హోటల్, బస్టాండ్ ఎదురుగా, మచిలీపట్నం	
13-06-2019	హోటల్ ఐలాపురం, గాంధీనగర్, విజయవాడ	
14-06-2019	గౌతమ్ గ్రాండ్ హోటల్, రైల్వే స్టేషన్ దగ్గర, తెనాలి	గుంటూరు జిల్లా
15-06-2019	కోమల రెసిడెన్సీ, S.S & N. కాలేజి ఎదురు, నరసరావుపేట	
16-06-2019	హోటల్ సింధూరి, బ్రాడిపేట, గుంటూరు	
17-06-2019	సప్తగిరి లాడ్జి, కాలేజి రోడ్డు, మార్కాపురం	ప్రకాశం జిల్లా
18-06-2019	నారాయణ ప్యాలెస్, బస్టాండ్ దగ్గర, ఒంగోలు	
19-06-2019	సాయికృష్ణ రెసిడెన్సీ, రైల్వేస్టేషన్ ఎదురుగా, చీరాల	

Interview Time : 9am - 4pm
సదుపాయములు : 1.బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి 2. ఉచిత యూనిఫాం 3.ప్రావిడెంట్ ఫండ్ 4.ఈ.యస్.ఐ. 5. వార్షిక బోనస్ 6. భోజన ఖర్చులో రాయితీ
Contact : 9346998345

WANTED LECTURERS
Faculty required to teach B.Sc., B.Com., BBA, BCA, MCA & MBA classes in the following subjects in our Degree Colleges at North Andhra and Godavari Districts.
MATHS COMPUTERS PHYSICS CHEMISTRY
VFX GAMING MANAGEMENT COMPOSITING
SOFT SKILLS DIGITAL MARKETING DATA SCIENCES
ARTIFICIAL INTELLIGENCE & ROBOTICS
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Mail your Resume immediately by post /email
ADITYA DEGREE COLLEGE
H.O : Laxminarayananagar, KAKINADA-533003.
Ph : 0884 - 2376665,2385359,9704376667
http://aditya.ac.in/degree | email : career@aditya.ac.in

WALK-IN INTERVIEW
Applications are invited from suitable candidate for following positions
- Professor / Associate Professor / Assistant Professor / Senior Residents
  Anaesthesiology, General Medicine, General Surgery OBG & Gynaecology, Paediatrics, Radiodiagnosis
  Qualification: As per MCI Norms
- Medical Officers
  Qualification: MBBS with Registration
- Nursing Staff
  Qualification: B.Sc -Nursing / GNM
- Paramedical Staff
  Lab Technician, Emergency Technician, Bio Medical Technician, Neurology Technician, CSSD Technician, Dialysis Technician, Cardiac Technician, Anesthesia Technician, X-Ray & CT Technician
  Qualification: B.Sc (or) Diploma

Salary commensurate with Experience
Interested candidates please WALK-IN along with your CV and original certificates from 06-06-2019 to 08-06-2019 in between 9AM to 5PM (or) send your CV to hrservices@narayanamedicalcollege.com
NARAYANA MEDICAL COLLEGE HOSPITAL
CHINTHAREDDYPALEM NELLORE - 524002
0861-2355511/2300595/2350553 | Ext:2379/2244/2259

www.lpu.in
LOVELY PROFESSIONAL UNIVERSITY
Transforming Education Transforming India
"JAI JAWAN JAI KISAN JAI VIGYAN JAI ANUSANDHAN"
- Shri Narendra Modi, Hon'ble Prime Minister of India at Lovely Professional University on 3rd January 2019
History was created at LPU when Hon'ble Prime Minister added 'Jai Anusandhan' (Research) to the slogan, 'Jai Jawan, Jai Kisan, Jai Vigyan' during his visit to LPU to inaugurate the 106th Indian Science Congress
Sh. Narendra Modi, Hon'ble Prime Minister of India with Mr. Ashok Mittal, Chancellor LPU; Dr. Harsh Vardhan, Minister of Science & Technology; and, Mr. V.P. Singh Badnore, Governor of Punjab at LPU Campus
LPU BECOMES THE FIRST & ONLY PRIVATE UNIVERSITY OF THE COUNTRY TO HOST SH. NARENDRA MODI, HON'BLE PRIME MINISTER OF INDIA
From Google to Microsoft, LPU Students are working with top brands at packages of over ₹ 1 crore
Think BIG
Aditya Shukla, System Development Engineer, amazon USA
Utkarsh Gautam, Wireless System Engineer, Google USA
Sukhdeep Saini, Manager Software Quality Engg., Apple USA
Punica Bhardwaj, Senior Analyst, EY USA
Shalin Pratap Singh, Sr. Software Engineer, Adobe USA
nirf LPU Ranked Amongst India's Top Universities in MHRD, Govt. of India, NIRF 2019 Rankings
APPLICATIONS OPEN FOR PROGRAMMES AFTER 10TH, 12TH, GRADUATION & POST GRADUATION IN
Engineering, Computer Applications / IT, Agriculture, Food Technology, Nutrition and Dietetics, Biotechnology, Microbiology, Biochemistry, Environmental Sciences, Forensic Sciences, Botany/ Zoology, Chemistry, Physics, Mathematics
Management, Commerce, Economics, Law, Hotel Mgmt. and Tourism, Architecture, Planning, Interior & Furniture Design, Product & Industrial Design, Fashion Design, Multimedia & Animation, Journalism & Film Production, Fine Arts, Performing Arts
Pharmaceutical Sciences, Ayurvedic Pharmaceutical Sci., Physiotherapy, Medical Laboratory Science, Education, Physical Education, Arts (Humanities), Political Science, Public Administration, Geography/ History, Psychology/ Sociology, English and Foreign Languages, Indian Languages, Library Science
Admission to Dual Degrees, Integrated Programmes, Honours, Lateral Entry, Specializations are also open in various disciplines.
ADMISSION TO PH.D. PROGRAMMES ALSO OPEN. For details, refer university website www.lpu.in
SCHOLARSHIP OF UPTO ₹ 3 LAKH PER STUDENT
The university does not accept Donation. Admission is made on Merit Basis. No consultant for admission has been engaged in any part of India. In case anybody misguides, complain to that effect must be lodged at complaints@lpu.co.in
Meet our Counsellors in Andhra Pradesh Time: 10 AM to 7 PM Toll Free: 1800-102-4874

VIJAYAWADA	#40-1-60, 1st Floor, Chand Imprea, Beside Yes Bank,Benz Circle	04-15 June
NELLORE	Hotel Minerva Grand, Grand Trunk Road, Saraswathi Nagar, Dargamitta	04-06 June

LOVELY PROFESSIONAL UNIVERSITY (LPU), Jalandhar-Delhi G.T. Road, Phagwara, Punjab
admissions@lpu.co.in | SMS LPU to 53030 | Toll Free: 1800-102-4874 SUNDAY OPEN

గుడులను 'ఊడ్చే' గుత్తేదార్!

▶ మొదటి పేజీ తరువాయి

అప్పగించడం గమనార్హం. 2018లో మరో ఏడాది పాటు దీన్ని పొడిగించారు. ఈ ఏడాది ఆగస్టుతో కాంట్రాక్టు గడువు ముగియనుంది.

దేవస్థానంపై అదనపు భారం...

2015 వరకు దుర్గగుడిలో పారిశుద్ధ్య పనులకు స్థానికంగా దేవస్థానం అధికారులే టెండర్ పిలిచి అర్హత కలిగిన సంస్థకు అప్పగించేవారు. సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమించి స్వీపింగ్, క్లీనింగ్ మెటీరియల్‌ను దేవస్థానమే కొనుగోలు చేసి నిర్వహణ బాధ్యతలు పర్యవేక్షించింది. ఇందుకోసం నెలకు రూ.25 లక్షల వరకు దేవస్థానానికి ఖర్చు అయ్యేది. టీడీపీ పాలనలో లోకేష్ సిఫారసుతో పద్మావతి సంస్థకు నెలకు రూ. 33 లక్షల చొప్పున కాంట్రాక్టుపై ఇచ్చారు. దీంతో దుర్గగుడి దేవస్థానంపై ఏడాదికి అదనంగా రూ.96 లక్షల వరకు భారం పడింది. గత నాలుగేళ్లుగా ఈ కాంట్రాక్టు కొనసాగింది. అయితే పారిశుధ్య పనులను నిర్ణీత ప్రమాణాల మేరకు నిర్వహించడంలో కాంట్రాక్టు సంస్థ విఫలమైంది. మరోవైపు పద్మావతి సంస్థలో పనిచేసే సిబ్బందికి సకాలంలో జీతాలు కూడా చెల్లించడం లేదు.

'పద్మావతి' పైరవీలు

మరో మూడేళ్లు తమనే కొనసాగించాలని పద్మావతి సంస్థ ప్రతినిధులు దేవదాయశాఖ ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. వీలైనంత త్వరగా టెండర్ ఖరారు చేయించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దుర్గగుడి టెండర్ ఖరారు అయితే మిగిలిన దేవాలయాల్లో కూడా పొడిగించుకోవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ సంస్థను పక్కన పెట్టి ఈ టెండర్లు ద్వారా తక్కువ రేటుకు పారిశుధ్య పనులు నిర్వహించే సంస్థకు పనులు అప్పగించాలని పలువురు అధికారులు సూచిస్తున్నారు.

నేడు ఎంసెట్ ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి: ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఎంసెట్-2019 ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం విడుదలవుతాయని ఉన్నత విద్యామండలి వర్గాలు తెలిపాయి. ఎంసెట్-2019 పరీక్షలకు ఇంజనీరింగ్ విభాగంలో 1,85,711 మంది, అగ్రి, మెడికల్ విభాగంలో 81,916 మంది పరీక్షలు రాశారు. ఈ ఫలితాలను గతనెల ఒకటి లేదా మూడో తేదీన విడుదల చేయాలని భావించినా తెలంగాణ ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఏర్పడిన గందరగోళం వల్ల విడుదల ఆలస్యమైంది. ఈ ఫలితాల సమాచారం ఎంసెట్ అధికారులకు ఇటీవలే చేరింది. దీని ఆధారంగా ఎంసెట్ ర్యాంకులతో ఫలితాల సమాచారాన్ని అధికారులు రూపొందించారు. ఆయా విద్యార్థుల ర్యాంకులు, ఇతర సమాచారం వారివారి మొబైల్ నంబర్లకు పంపించనున్నారు.

రాజకీయాలకు స్వస్తి : జేసీ

అనంతపురం టౌన్: రాజకీయాలకు స్వస్తి పలుకుతున్నట్లు అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌ను ఆయన చాంబర్‌లో కలిసిన తర్వాత మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ వాడేనని, మంచి ముఖ్యమంత్రిగా రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. అయితే ఇప్పుడే ఆయన పాలనపై విమర్శలు మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనకు అత్యంత సన్నిహితుడన్నారు. చిత్తూరు జిల్లాలో చేపట్టిన రచ్చబండ పర్యటనకు వెళ్తూ వచ్చిన వెంటనే తనను, జానారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన మరణించారన్నారు. తాను ఎప్పుడూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వ్యక్తిగతంగా ద్వేషించలేదని చెప్పారు. ఎన్నికల్లో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని.. ఎన్నికలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నాలను కొనసాగిస్తానన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నుంచి ఆహ్వానం వస్తే ఏమి చేస్తారని అడగ్గా వచ్చినప్పుడు చుద్దాములే అంటూ సమాధానం దాట వేశారు.

శ్రీసిటీకి మరో ప్రతిష్టాత్మక అవార్డు

అవార్డును అందుకుంటున్న శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి

వరదయ్యపాళెం (చిత్తూరు జిల్లా): శ్రీసిటీకి మరో ప్రతిష్టాత్మకమైన అవార్డు దక్కింది. ఎన్‌డీటీవీ అనుబంధ 'ది బ్రాండ్ స్టోరీ' సంస్థవారి 'ఇండియాస్ మోస్ట్ అడ్మైరబుల్ బ్రాండ్-2019' అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డును ది బ్రాండ్ స్టోరీ సంస్థ ప్రతినిధులు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి అందజేశారు. అలాగే శ్రీసిటీ అభివృద్ధిపై బ్రాండ్ స్టోరీ సంస్థ తీసిన ప్రత్యేక కథనాన్ని ఈనెల 2న ఎన్‌డీటీవీ ప్రాఫిట్ టీవీలో ప్రసారం చేసినట్లు తెలిపారు. దీనిపై శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ శ్రీసిటీ ఏర్పరిచిన ఉన్నత ప్రమాణాలకు ఈ అవార్డు ఓ గుర్తింపు లాంటిదన్నారు. ఇలాంటి ప్రశంసలు తమ పనితీరును, ఆవిష్కరణను గుర్తుచేయడంతో పాటు ఈ ప్రాజెక్టును మరింత ఉత్సాహంతో అభివృద్ధి పరిచేందుకు సహకరిస్తుందన్నారు.

పిల్లల సంరక్షణ సంస్థల వద్ద పోలీస్ బీట్

- డీజీపీ గౌతమ్ సవాంగ్
- డీజీపీని కలిసి అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు

డిజిపి గౌతం సవాంగ్‌ను కలిసిన కృష్ణాజిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ బివిఎస్ కుమార్

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా పిల్లల సంరక్షణ సంస్థల వద్ద పోలీస్ బీట్ పాయింట్స్ (గస్తీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని డీజీపీ గౌతమ్ సవాంగ్ వెల్లడించారు. కృష్ణా జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ బీవీఎస్ కుమార్ గౌతమ్ సవాంగ్‌ను సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయమై డీజీపీకి వినతిపత్రం అందించారు. ఆయా సంస్థల వద్ద పోలీస్ బీట్ ఏర్పాటు చేసేలా త్వరలో నిర్వహించే జిల్లాల ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్ల సమావేశంలో చర్చించి చర్యలు చేపడతామని డీజీపీ తెలిపినట్టు బీవీఎస్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతోపాటు ఆడ పిల్లలు ఉండే సంరక్షణ సంస్థల వద్ద ఫిర్యాదుల పెట్టెను నేరుగా పోలీసులు పరిశీలించి సమస్యలుంటే వారే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డీజీపీ చెప్పినట్టు తెలిపారు. ఇదిలా ఉంటే బెజవాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు పలువురు డీజీపీ సవాంగ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. డీజీపీని కలిసిన వారిలో బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోపూరి లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శి వైవీసీహెచ్ రాజశేఖర్, కార్యదర్శి రమణి ఉన్నారు. వైఎస్సార్ స్టేట్ లీగల్ సెల్ కమిటీ కార్యదర్శులు పిల్లా రవి, బర్రే శ్రీనివాసరావు, ఒగ్గు గవాస్కర్, వేలూరి శ్రీనివాసరావు, సీహెచ్ మన్మథరావు, బి.సతీష్ డీజీపీని కలిసి అభినందనలు తెలిపారు.

ఎఫ్ఐఎస్ఎస్ఈ రాష్ట్ర కమిషనర్‌గా నాయక్

సాక్షి, అమరావతి: పాఠశాలలు, కళాశాలల్లో ఆటలు, స్కాటింగ్ విద్యను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫర్ స్పోర్ట్స్, స్కాటింగ్ అండ్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఐఎస్ఎస్ఈ) ఆంధ్ర రాష్ట్ర కమిషనర్‌గా నూన్సావత బద్దు నాయక్‌ను నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులిచ్చింది. అన్ని రాష్ట్రాల పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలు, స్కాటింగ్‌ను ప్రోత్సహించడానికి ఈ మధ్యనే కేంద్రం ఎఫ్ఐఎస్ఎస్ఈని ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ఏపీ కమిషనర్‌గా నియమితులైన బద్దు నాయక్ అంతర్జాతీయ క్రీడా, వినోద కార్యక్రమాల నిర్వాహకునిగా పేరు తెచ్చుకున్నారు. నాయక్ జూన్ 6, 7 తేదీల్లో ఢిల్లీలోని ఎఫ్ఐఎస్ఎస్ఈ ఉన్నతాధికారులను కలుసుకున్న తరువాత 8న సీఎం వైఎస్ జగన్‌ని మర్యాదపూర్వకంగా కలవనున్నట్లు ఎఫ్ఐఎస్ఎస్ఈ తన ప్రకటనలో పేర్కొంది.

పథకం రద్దయినా ప్రమోషన్లు

సాక్షర భారత్‌లో 166 మంది కొనసాగింపు

- 14 నెలలుగా ఇదే తంతు
- కూర్చోబెట్టి రూ.14.72 కోట్ల జీతాలు
- ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు అడ్డగోలు నిర్ణయాలు
- చంద్రబాబు సర్కారు లీలలు!

సాక్షి, విశాఖపట్నం: ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు చంద్రబాబు ప్రభుత్వం అన్ని రకాల అడ్డదారులూ తొక్కింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమైపోతే నాకేంటి... అన్న చందంగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంది. అవసరంలేని ఉద్యోగాలకు డెప్యుటేషన్‌పై పంపడమే కాదు.. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మరీ వారికి పదోన్నతులు కల్పించింది. ఏడాదికి పైగా వారిని కూర్చోపెట్టి కోట్లాది రూపాయల జీతాలను చెల్లించింది.

అవసరం లేకున్నా కొలువులు...

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలన్న లక్ష్యంతో సాక్షర భారత్ 2010 సెప్టెంబర్‌లో ప్రారంభమై 2018 మార్చిలో నిలిచిపోయింది. దీనిద్వారా విద్యా బోధనకు రాష్ట్ర వ్యాప్తంగా 20,061 మంది మండల, విలేజి కో-ఆర్డినేటర్లు ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమం ఆగిపోవడంతో వీరందరినీ ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాక్షర భారత్ కార్యక్రమం పర్యవేక్షణకు డెప్యుటేషన్‌పై ఉపాధ్యాయులను సూపర్‌వైజర్లుగా నియమిస్తారు. సాక్షర భారత్ నిలిచిపోవడంతో మండల, విలేజి కో-ఆర్డినేటర్ల మాదిరిగానే ఈ సూపర్‌వైజర్ల అవసరం కూడా లేకుండాపోయింది. దీంతో వీరిని వారి మాతృసంస్థకు పంపేయాల్సి ఉంది. అలా చేయకపోగా అదనంగా సూపర్‌వైజర్లను నియమించారు. ప్రాజెక్టు నిలిచిపోయిన నాటికి రాష్ట్రంలో సూపర్‌వైజర్లు, ఏపీవోలు, పీవోలు, అసిస్టెంట్ డైరెక్టర్లు మొత్తం 166 మంది ఉన్నారు. వీరిలో 46 మంది సూపర్‌వైజర్లున్నారు. మిగిలిన వారు వయోజన విద్యాశాఖ నుంచి వచ్చిన వారు. తాజాగా మరో 13 మందిని కొత్తగా తీసుకున్నారు. ఈ 46 మందిలో చిత్తూరు జిల్లాలో 12 మంది, అనంతపురం జిల్లాలో 14, నెల్లూరు జిల్లానుంచి 10మంది ఉన్నారు. ఈ సూపర్‌వైజర్లకు అనతికాలంలోనే ఏపీవోలు, పీవోలు, ఏడీలుగా అడ్డదారిలో పదోన్నతులూ కల్పించారు. ఇటీవల ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఈ పదోన్నతులివ్వడం విశేషం! ఇలా ఈ 166 మందికి గడచిన 14 నెలలుగా సాక్షర భారత్ లేకపోయినా కూర్చోబెట్టి చంద్రబాబు ప్రభుత్వం రూ.14.72 కోట్లు జీతాల రూపంలో చెల్లించింది. ఈ వ్యవహారంలో త్వరలో పదవీ విరమణ చేయనున్న వయోజన విద్య రాష్ట్ర డైరెక్టర్ పాత్ర ఉందని చెబుతున్నారు.

కాలక్షేపం ఉద్యోగాలు...

సాక్షర భారత్ సూపర్‌వైజర్ పోస్టులోకి డెప్యుటేషన్‌పై వెళ్లడానికి ఉపాధ్యాయులు ఉబలాటపడటానికి కారణాలున్నాయి. బడిలో రోజూ పాఠాలు చెప్పే పనుండదు. డివిజన్ స్థాయిలో ఒకరిద్దరు మాత్రమే ఉంటారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో సమీక్షల్లో పాల్గొనడంతో పాటు నెలకు పర్యటనలు పేరిట రూ.10 వేల వరకు జీతానికి అదనంగా వస్తుండడంతో ఈ పోస్టులకు ఆసక్తి చూపుతారు.

ఎన్నికల ఎత్తుగడ...

తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల వేళ మండల, విలేజి కోఆర్డినేటర్లు, ఆ కుటుంబాల ఓట్ల కోసం గాలం వేసింది. తొలగించిన 20,061 మందిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చింది. వారిలో నమ్మకం కుదర్చడానికి అవసరం లేకపోయినా మండల కోఆర్డినేటర్లకు శిక్షణ ఇచ్చేందుకు రెండు నామమాత్రపు మెమోలు (600/బి2/డిఏఈ/2017ఃతేది 3.4.19, 15.4.19) కూడా జారీ చేసింది. శిక్షణకయ్యే ఖర్చు మొత్తాన్ని జిల్లా సాక్షరత సమితి నిధుల నుంచి విడుదల చేయాలని ఆయా కలెక్టర్లకు సూచించింది. కొన్ని జిల్లాల కలెక్టర్లు నిధులు విడుదల చేసినా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందంటూ తిరస్కరించారు. మిగిలిన జిల్లాల్లో కోట్లాది రూపాయలు అవసరం లేకున్నా కట్టబెట్టారు.

వెలుగులోకి వచ్చిందిలా...

ఈ వ్యవహారాన్ని ఆర్టీఐ యాక్ట్ అండ్ కన్స్యూమర్ అఫైర్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ కాండ్రేగుల వెంకటరమణ సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి తెచ్చారు. న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బదిలీలు, పదోన్నతులను రద్దు చేయాలని, పర్యవేక్షకులను వారి మాతృ సంస్థలకు పంపాలని, ఖాళీగా ఉన్న వయోజన విద్యాశాఖ ఉద్యోగుల సేవలను ఇతర శాఖలకు ఉపయోగించాలని వెంకటరమణ కోరుతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తదితరులకు ఫిర్యాదు చేశారు.

పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరాపై కసరత్తు

ముఖ్యమంత్రి జగన్ ఏడాది తర్వాత చేస్తానన్న హామీలపైనా ఇప్పుడే కదలిక

- పొదుపు సంఘాల వారీగా రుణాల వివరాలు బ్యాంకర్ల సంఘం నుంచి సేకరించే పనిలో అధికారులు
- వచ్చే ఏడాది నుంచి నాలుగు దఫాలుగా నేరుగా మహిళలకే చెల్లింపునకు ప్రతిపాదనలు
- సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే నవరత్నాల అమలుపై సీఎం వైఎస్ జగన్ స్పష్టమైన ప్రకటన

సాక్షి, అమరావతి: నవరత్నాల పేరిట రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రభుత్వంలో శాఖల వారీగా కసరత్తు మొదలైంది. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే నవరత్నాల అమలుపై జగన్ స్పష్టమైన ప్రకటన చేసిన నేపథ్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు మేనిఫెస్టోను తెప్పించుకొని తమ శాఖ పరంగా ప్రకటించిన హామీలపై ప్రాథమిక సమాచార సేకరణలో నిమగ్నమయ్యారు. జగన్ తాను అధికారంలోకి వచ్చిన రెండో ఏడాది నుంచి అమలు చేస్తానన్న హామీలపైనా అప్పుడే ముందస్తు కార్యాచరణ మొదలైంది. వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా ఎన్నికల రోజు వరకు అక్కచెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తం సొమ్మును నాలుగు దఫాలుగా నేరుగా వారికే ఇస్తామని జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వైఎస్సార్ ఆసరా పథకాన్ని వచ్చే ఏడాది నుంచి అమలు చేయాల్సి ఉంటుంది. అయితే, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులు ఈ హామీ అమలుకు ఇప్పటి నుంచే కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల రోజు నాటికి సంఘాల వారీగా ఉన్న రుణాల వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) నుంచి తెప్పించుకునే పనిలో పడ్డారు. ఈ మేరకు ఎస్ఎల్‌బీసీకి సోమవారం సెర్ప్ అధికారులు ఒక లేఖ రాశారు. అదే విధంగా రుణాలను మహిళలు యథావిధిగా చెల్లించేలా పొదుపు సంఘాలకు ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించే ఆలోచనలో సెర్ప్ అధికారులు ఉన్నారు. ఒక ట్రెండు జిల్లాల్లో కొన్ని చోట్ల వైఎస్సార్ ఆసరాపై అంతగా అవగాహన లేని పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వమే నేరుగా రుణమాఫీ చేస్తుందన్న భావనతో ఎన్నికల ముందు నుంచే చెల్లింపులు నిలిపివేసినట్టు సెర్ప్ అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ముఖ్యమంత్రితో సమావేశం తర్వాత దీనిపై మహిళలకు అవగాహన కలిగించేలా చైతన్య కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తద్వారా డిఫాల్టర్లుగా మారకుండా చర్యలు చేపట్టనున్నారు. ఎన్నికల నాటికి ఉన్న రుణం మొత్తాన్ని ప్రభుత్వం నాలుగు దఫాలుగా డ్వాక్రా మహిళల చేతికే ఇవ్వనుందని చెప్పనున్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్, విప్ పదవులు రద్దు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ చీఫ్ విప్, ప్రభుత్వ విప్ హోదాలను ఏపీ సర్కారు రద్దు చేసింది. శాసనసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఓటమిపాలవడంతో సీఎం పదవికి చంద్రబాబు రాజీనామా చేసిన విషయం విదితమే. సీఎం రాజీనామా చేస్తే మంత్రి మండలితోపాటు ప్రభుత్వ చీఫ్ విప్, విప్ హోదాలు కూడా రద్దయినట్టే. ఇదే ప్రకారం శాసనసభలో చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి, ప్రభుత్వ విప్‌లు చింతమనేని, కూన రవికుమార్, యామినీ బాల, పీజీవీఆర్ నాయుడు, అత్తర్ చాంద్ బాషా,మండలిలో చీఫ్ విప్ పయ్యావుల, విప్‌లు డొక్కా, బుద్దా పదవులు కోల్పోయారు. ఈమేరకు జీవో జారీ కావాల్సి ఉన్నందున ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాల్సి వచ్చింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో నియమితులైన వీరందరి హోదాలు గత నెల 25 నుంచి రద్దయినట్లు సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం సోమవారం ఉత్తర్వులిచ్చారు.

వానలు.. వడగాడ్పులు!

▶ మొదటి పేజీ తరువాయి

పరిస్థితులు (ప్రీమాన్సూన్ థండర్ స్టార్మ్) సాధారణమేనని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర కోస్తా-దక్షిణ ఒడిశాలకు ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టానికి 3.6 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవరించి ఉంది. దీని ప్రభావంతో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయి. మరోవైపు మంగళవారం కోస్తాంధ్రలో వాతావరణం సాధారణంగాను, రాయలసీమలో సాధారణం కంటే 2-4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగాను నమోదవుతాయని ఐఎండీ సోమవారం తెలిపింది. బుధవారం నుంచి కోస్తాంధ్రలో వడగాడ్పులు వీస్తాయని వెల్లడించింది. కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు కూడా పడే ప్రమాదం ఉందని ఐఎండీ వివరించింది. గడచిన 24 గంటల్లో రామగిరిలో 7, కంబదూరులో 6, చెన్నేకొత్తపల్లి, కనుప్ప, పెనుకొండ, కనేకల్, కురుపాంలలో 5, పాడేరు, రోళ్ల, ఆత్మకూరు, రోళ్ల, మడకసిరల్లో 4, ఇచ్ఛాపురం, ఓబులదేవరచెరువు, శాంతిపురం, అమరాపురం, హిందూపురం, ఓరుమామిళ్ల, ఆమడగూరు, ఆలూరుల్లో 3 సెం.మీల వర్షపాతం నమోదైంది.

పిడుగుపడి మృతిచెందిన గొర్రెలు

గుంటూరు జిల్లాలో భారీ వర్షం

గుంటూరు జిల్లాలోని పొన్నూరు, చేబ్రోలు, వేమూరు, రేపల్లె, తెనాలి, కొల్లూరు, నిజాంపట్నం, చెరుకుపల్లి, నగరం, కొల్లిపర, భట్టిప్రోలు, అమృతలూరు, కర్లపాలెం మండలాల్లో సోమవారం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. పొన్నూరు, చేబ్రోలు సహా పలు మండలాల్లో మామిడి, అరటి, దొండ, కాకరకాయ తోటలు దెబ్బతిన్నాయి. గుంటూరు, చిలకలూరిపేట, బాపట్ల సహా పలు పట్టణాల్లో సైతం ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిశాయి. చిత్తూరు జిల్లా పూలవాండ్లపల్లెలో పిడుగుపడి 45 గొర్రెలు మృతి చెందాయి. 4 లక్షల రూపాయల దాకా ఆస్తినష్టం జరిగినట్లు బాధిత దంపతులు వెంకటరమణ, కాంతమ్మ తెలిపారు.

సుప్రీంకోర్టులో రవిప్రకాశ్‌కు చుక్కెదురు

- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరణ
- హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టీకరణ
- కేసును మెరిట్ ఆధారంగా విచారించాలని ఉన్నత న్యాయస్థానానికి ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: ఫోర్జరీ, డేటా చౌర్యం కేసులో టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్‌కు మరోసారి చుక్కెదురైంది. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన మూడు కేసుల్లో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. ఈ విషయంలో గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పక్కనపెడుతూ తాజాగా మెరిట్ ఆధారంగా కేసును విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయడాన్ని సవాల్ చేస్తూ రవిప్రకాశ్ ఇటీవల దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఇందూ మల్హోత్రా, జస్టిస్ ఎంఆర్ షాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున మాజీ సొలిసిటర్ జనరల్ రంజిత్ కుమార్ వాదనలు వినిపిస్తూ.. సీఆర్‌పీసీ సెక్షన్లు 160, 41ఏ కింద రెండు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ రవిప్రకాశ్ విచారణకు హాజరుకాలేదని వాదించారు. రవిప్రకాశ్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. రవిప్రకాశ్‌ను అరెస్టు చేసే ఉద్దేశంతోనే పోలీసులు పదేపదే ఆయన ఇంటికొచ్చి సోదాలు చేస్తున్నారని చెప్పగా, అది తప్పుడు విశ్లేషణ అంటూ తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది కౌంటర్ చేశారు. కాగా, సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ కింద పోలీసులు నోటీసులు జారీ చేస్తే తప్పకుండా విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసిన ధర్మాసనం, ఈ కేసులో తాము ముందస్తు బెయిల్ ఇవ్వబోమని తెలిపింది. ముందస్తు బెయిల్ కోసం తిరిగి హైకోర్టునే ఆశ్రయించాలని చెప్పింది. హైకోర్టు రవిప్రకాశ్ బెయిల్ పిటిషన్‌ను మెరిట్స్ ఆధారంగా విచారణ జరపకుండా కొట్టేయడంతో.. ఈ కేసును హైకోర్టు తిరిగి విచారించాలని ఆదేశించింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పక్కనపెట్టింది. జూన్ 10న మెరిట్స్ ఆధారంగా కేసును విచారించి తేల్చాలని ఆదేశించింది. పోలీసులు ఒకవేళ రవిప్రకాశ్‌ను అరెస్టు చేయదలిస్తే 48 గంటల ముందు నోటీసులు జారీ చేసి అరెస్టు చేయవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

అద్దెల్లో 'కోడెల' అక్రమాలు

తన భవనానికి అద్దె కోసం ప్రభుత్వ కార్యాలయాలు గుంటూరుకు మార్పు

- ఆరోగ్యశ్రీ, ఔషధ నియంత్రణ, ఫార్మసీ కౌన్సిల్ కార్యాలయాలు తన భవనంలోకి
- విజయవాడలో ఉండాల్సిన ఆఫీసులు స్పీకర్ ఒత్తిళ్లతో తరలింపు
- ఇతర కార్యాలయాల్లో చదరపు అడుగుకు అద్దె 16 రూపాయలే
- కోడెల భవనానికి చదరపు అడుగుకు 25 రూపాయలు అద్దె
- నెలకు ఒక్క భవనానికి రూ. 16 లక్షలు పైనే చెల్లిస్తున్న ప్రభుత్వం

సాక్షి, అమరావతి: మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అక్రమాలు రోజుకొకటి బయట పడుతున్నాయి. ఇప్పటికే గుంటూరు జిల్లా సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో 'కోడెల టాక్స్' వసూలు చేశారు. ఇక తన భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెకివ్వడంలోనూ కోడెల మార్కు హస్తలాఘవం ప్రదర్శించారు. ప్రభుత్వం తన భవనానికి ఎంత అద్దె చెల్లించాలో స్పీకర్‌గా ఉన్న ఆయనే నిర్ణయించారు. వైద్య ఆరోగ్యశాఖలోని కీలక కార్యాలయాలన్నీ గుంటూరులోని కోడెల భవనానికి తరలించారు. ఇతర ప్రభుత్వ కార్యాలయాలన్నీ చదరపు అడుగుకు 16 రూపాయలు చెల్లిస్తుండగా, కోడెల భవనానికి మాత్రం 25 రూపాయల కంటే ఎక్కువగా చెల్లిస్తున్నారు. ఇరుకు గదులు, ఫైర్ సేఫ్టీ కూడా లేకపోయినా కోడెల భవనానికి ఎక్కువ మొత్తంలో అద్దె చెల్లిస్తున్నారు.

కోడెల భవనం వివరాలు ఇలా ఉన్నాయి

భవనం ఉన్న ప్రాంతం	చుట్టుగుంట, గుంటూరు
భవనం విస్తీర్ణం సుమారు	60,000 చదరపు అడుగులు
నెలకు అద్దె (చదరపు అడుగుకు)	25 రూపాయలు
60 వేల చదరపు అడుగులకు	15 లక్షల రూపాయలు (నెలకు)
ఏడాదికి భవనానికి అద్దె	1.80 కోట్ల రూపాయలు
గత మూడేళ్లు చెల్లించిన అద్దె	5.40 కోట్ల రూపాయలు
చదరపు అడుగుకు రూ.16 లెక్కన	9.60 లక్షల రూపాయలు (నెలకు)
ఏడాదికి చెల్లించే అద్దె	1.52 కోట్ల రూపాయలు
గడిచిన మూడేళ్లకూ అయ్యే అద్దె	3.45 కోట్ల రూపాయలు
కోడెలకు అదనంగా చెల్లించిన అద్దె	1.95 కోట్ల రూపాయలు

తెలుగును పాలనా భాషగా అమలు చేయాలి

సీఎం వైఎస్ జగన్‌కు మాజీ ఎంపీ యార్లగడ్డ వినతి

సీఎం వైఎస్ జగన్‌కు కలిసిన యార్లగడ్డ

సాక్షి, అమరావతి: మన రాష్ట్రంలో పాలనా భాషగా తెలుగును అమలు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కోరారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తెలుగు తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా అన్ని విద్యాలయాల్లో బోధించాలన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి జీవం పోయాలని విన్నవించారు. అలాగే తెలుగుకు ప్రాచీన భాష హోదా సాధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్రలో కృతార్థులుగా నిలిచిపోయారని యార్లగడ్డ కొనియాడారు. గత ఐదేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం తెలుగు భాష, సంస్కృతులను గోతిలో పాతిపెట్టిందని వాపోయారు. నాలుగు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని సీఎం వైఎస్ జగన్‌కు అందజేసినట్లు తెలిపారు. అందుకు సీఎం స్పందించి ఆ డిమాండ్ల సత్వర సాధనకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారని యార్లగడ్డ చెప్పారు.

ఆగస్టు 1 నుంచి మార్కెట్ విలువల సవరణ!

- గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రెండేళ్లకు, పట్టణాల్లో ఏటా సవరణ సాధారణం
- చాలా చోట్ల బహిరంగ మార్కెట్, ప్రభుత్వ విలువల మధ్య భారీ వ్యత్యాసం
- ఈ తేడా వల్లే రియల్ ఎస్టేట్ రంగంలో భారీగా నల్లధనం
- నల్లధనం కట్టడికి స్థిరాస్తి విలువల పెంపు ఉత్తమమంటున్న అధికారులు
- రాష్ట్ర ఆర్థిక లోటు రీత్యా కూడా పెంచాల్సిందేనంటున్న నిపుణులు

సాక్షి, అమరావతి: బహిరంగ మార్కెట్ ధరల్లో కనీసం 50 శాతం ఉండేలా స్థిరాస్తి మార్కెట్ విలువలను ప్రభుత్వం సవరించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. భూములు, స్థలాలు, భవనాలు లాంటి స్థిరాస్తి మార్కెట్ విలువలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రెండేళ్లకు, పట్టణ ప్రాంతాల్లో ఏటా సవరించడం రివాజుగా వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో 2017లో, పట్టణ ప్రాంతాల్లో 2018లో గత ప్రభుత్వం స్థిరాస్తి విలువలను పెంచింది. నిబంధనల ప్రకారం.. ఈ ఏడాది ఆగస్టు ఒకటి నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్థిరాస్తి మార్కెట్ విలువలను ప్రభుత్వం సవరించాల్సి ఉంది. ఇందుకోసం భూములను సర్వే నంబర్ల వారీగానూ, స్థలాలను ప్లాట్ల నంబర్ల వారీగానూ సబ్ రిజిస్ట్రార్లు పరిశీలించాల్సి ఉంటుంది. అంతేకాకుండా బహిరంగ మార్కెట్‌లో వాస్తవంగా వాటి ధర ఎంత ఉందో తెలుసుకుని, తదనుగుణంగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువలను సవరించి.. నివేదికలను మార్కెట్ విలువల రివిజన్ కమిటీ చైర్మన్లకు సమర్పించాల్సి ఉంటుంది. పట్టణ ప్రాంతాలకు మార్కెట్ విలువల రివిజన్ కమిటీ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, గ్రామీణ ప్రాంతాలకు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ/ సబ్ కలెక్టర్) ఉంటారు. కమిటీ ఆమోదించిన తర్వాత ప్రభుత్వ సమ్మతితో కొత్త మార్కెట్ విలువలు అమలు చేయాల్సి ఉంటుంది.

రాజధాని ప్రాంతంలో పొంతన లేని ధరలు

రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో భూములు, స్థలాలు బహిరంగ మార్కెట్‌లో క్రయ, విక్రయాలు సాగుతున్న ధరలకు, ప్రభుత్వ మార్కెట్ విలువలకు ఏ మాత్రం పొంతన లేదు. తుళ్లూరు, తాడికొండ, తాడేపల్లి, మంగళగిరి తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో టీడీపీ నేతలు, అప్పటి మంత్రులు ఈ ప్రాంతంలో రాజధాని ప్రాంతం వస్తుందని ముందే తెలుసుకుని నామమాత్రపు ధరతో సన్న, చిన్నకారు రైతులు, దళితుల నుంచి భారీగా భూములు కొనుగోలు చేశారు. సర్కారు పెద్దలతోపాటు వారి అనుచరులు ఇలా చౌకగా భూములు కొట్టేయాలనే దురుద్దేశంతోనే టీడీపీ ప్రభుత్వం 2015 – 17లో రాజధాని ప్రాంతంలో స్థిరాస్తి మార్కెట్ విలువలను పెంచరాదని నిర్ణయించింది. రాష్ట్రమంతా పెంచినప్పటికీ అప్పట్లో సీఆర్‌డీఏ పరిధిని ఈ పెంపు నుంచి మినహాయించింది. ప్రభుత్వం మార్కెట్ విలువలు పెంచితే సాధారణంగా బహిరంగ మార్కెట్ విలువ కూడా పెరిగినట్లవుతుంది. అందువల్ల టీడీపీ నేతలు ఎక్కువ ధరకు భూములు కొనాల్సి వచ్చేది. పైగా మార్కెట్ విలువలు పెరిగితే ఆ మేరకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, బదిలీ సుంకం రూపంలో ఎక్కువ మొత్తం రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఖర్చు తగ్గించుకోవడం, తక్కువ ధరకే భూములు/ స్థలాలు కొట్టేయాలనే స్వార్థంతోనే టీడీపీ ప్రభుత్వ పెద్దలు మార్కెట్ విలువల పెంపును ఈ ప్రాంతానికి మినహాయించారనేది బహిరంగ రహస్యమే. అందువల్లే సీఆర్‌డీఏ, రాజధాని ప్రాంతంలో బహిరంగ మార్కెట్‌లో భూములు, స్థలాలు, భవనాల ధరలకు; ప్రభుత్వ విలువలకు మధ్య చాలా తేడా ఉంది. మార్కెట్ విలువలు పెంచితే భూసేకరణ వ్యయం కూడా పెరుగుతుంది. దీనివల్ల రైతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. ఇది కూడా ఇష్టం లేకే బాబు సర్కారు ఇక్కడ ప్రభుత్వ స్థిరాస్తి విలువలు పెంచలేదు. 'ఎక్కడైనా అభివృద్ధి చెందే, చెందుతున్న ప్రాంతంలో భూములు/ స్థిరాస్తుల విలువలు పెంచాలి. అయితే బాబు సర్కారు దీనికి విరుద్ధంగా వ్యవహరించింది. ఇందుకు కారణమేమిటో అందరికీ తెలుసు' అని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

మార్కెట్ విలువల సవరణతో ప్రయోజనాలివీ..

వాస్తవ ధరలకు, ప్రభుత్వ విలువలకు మధ్య భారీ తేడా ఉండటం అనేక అనర్థాలకు దారితీస్తోంది. ఇలాంటి వ్యత్యాసం వల్లే రియల్ ఎస్టేట్ రంగంలో 40 నుంచి 50 శాతానికిపైగా నల్లధనం ఉంటోంది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే ప్రభుత్వానికి ఆదాయ పన్ను ఎగవేత అధికమవుతుంది. బ్లాక్‌మనీ.. వైట్‌మనీ అయితేనే ఆదాయ పన్ను రూపేణా సర్కారుకు ఎక్కువ మొత్తం వస్తుంది. సంక్షేమ పథకాల అమలుకు, ఉద్యోగులకు వేతనాల చెల్లింపునకు ఇది అవసరం. మార్కెట్ విలువలు పెంచితే ప్రస్తుతం తీవ్ర ఆర్థిక లోటు, అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఎంతో కొంత ఆదాయం పెరుగుతుంది. ఈ కారణాల వల్ల స్థిరాస్తి విలువలు పెంచాల్సిన అవసరం ఉందని వివిధ వర్గాల నిపుణులు చెబుతున్నారు. గత నెలలో జరిగిన సెంట్రల్ వాల్యుయేషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న వివిధ విభాగాల నిపుణులు కూడా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీకి ఇదే సూచించారు. దీంతో రిజిస్ట్రేషన్ విలువల సవరణపై మార్గనిర్దేశం చేయాలంటూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాశారని విశ్వసనీయంగా తెలిసింది.

హవ్వ.. ఇంత వ్యత్యాసమా?

టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టణ ప్రాంతాల్లో ఏటా స్థిరాస్తి విలువలు పెంచుతూ వచ్చింది. రాజధాని ప్రాంతం కూడా పట్టణ ప్రాంతం కిందకే వస్తుంది. అక్కడా పెంచాల్సి ఉన్నప్పటికీ 2017 వరకూ సీఆర్‌డీఏ ప్రాంతాన్ని స్థిరాస్తి విలువల సవరణ నుంచి మినహాయించింది. 2018లో మాత్రం నామమాత్రంగా కేవలం ఐదు శాతం మాత్రమే పెంచింది. ఉదాహరణకు తుళ్లూరు మండలంలోని ఉద్దండరాయునిపాలెంలో ఇళ్ల స్థలాలకు సంబంధించి చదరపు గజం ప్రభుత్వ విలువ 2014లో రూ.500 ఉండగా 2018లో ప్రభుత్వం 5 శాతం పెంచడం ద్వారా రూ.525 చేసింది. పెంచింది రూ.25 మాత్రమే కావడం గమనార్హం.

- రాజధాని ప్రాంతంలోని నిడమర్రు, నీరుకొండ, కురగల్లు, అనంతవరం, నెక్కల్లు, లింగాయపాలెం ప్రాంతాల్లో చదరపు గజం బహిరంగ మార్కెట్ విలువ రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకూ ఉంది. అయితే ఈ ప్రాంతాల్లో చదరపు గజం ప్రభుత్వ విలువ రూ.525 మాత్రమే ఉండటం గమనార్హం.
- తాడేపల్లి మండలం పెనుమాకలో గజం రూ.25 వేల నుంచి రూ.30 వేలు పలుకుతుండగా రిజిస్ట్రేషన్ ధర రూ.1050 మాత్రమే ఉంది.

వేణుగోపాలరావుకు సీఎం జగన్ సత్కారం

వేణుగోపాలరావును సన్మానించిన సీఎం

సాక్షి, అమరావతి: సెంటర్ ఫర్ సెఫాలజీ స్టడీస్ (సీపీఎస్) అధ్యక్షుడు డాక్టర్ కె.వేణుగోపాలరావును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. సోమవారం సీఎం వైఎస్ జగన్‌ను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన కలిశారు. ఈ సందర్భంగా బొకే అందించి.. శాలువాతో సత్కరించారు. డాక్టర్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు తాను సర్వే చేసి చెప్పిన ఫలితాలకు, కౌంటింగ్‌లో వచ్చిన ఫలితాలు దగ్గరగా ఉన్నాయన్నారు. తనను గుర్తుపెట్టుకుని మరీ పిలిపించి సత్కరించడం ఒక్క వైఎస్ కుటుంబానికే చెల్లిందని, ఇది తనకెంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో పాలన ఎలా ఉండాలి.. ఎలా అభివృద్ధి చేయాలి.. అనే అంశాలపై ఓ 10 పేజీల బ్లూప్రింట్ కూడా అందజేశానని వేణుగోపాలరావు చెప్పారు.

నేడు విశాఖకు సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖపట్నం వెళ్లనున్నారు. తాడేపల్లిలో ఉన్న నివాసం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి 9.20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి వెళ్తారు. 9.30 గంటలకు విమానంలో బయలుదేరి 10 గంటలకు విశాఖపట్నం చేరుకొని నేరుగా శారద పీఠానికి వెళ్తారు. తిరిగి 11.20 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 12.20కి గన్నవరం విమానాశ్రయానికి, 12.40 గంటలకు సీఎం తన నివాసానికి చేరుకుంటారు.

ఆశాల జీతం పెంపుపై ఏఐటీయూసీ హర్షం

సాక్షి, అమరావతి: ఆశా వర్కర్ల జీతం రూ.10 వేలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి ఆర్ రవీంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తన సుదీర్ఘ ప్రజాసంకల్ప యాత్రలో ఆశా వర్కర్ల బాధలు, ఆవేదనలు విని చలించిపోయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10 వేలకు వేతనం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారన్నారు. అంతకుముందు ఆశా వర్కర్లకు రూ.3 వేలు మాత్రమే గౌరవవేతనం ఇచ్చేవారన్నారు.

వాతావరణ మార్పులపై పరిశోధనలు పెరగాలి

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

తిరుపతి రూరల్/ తిరుమల: వాతావరణంలో వచ్చే మార్పులు, రోజు రోజుకు పెరిగిపోతున్న భూతాపంపై మరిన్ని పరిశోధనలు పెరగాలని భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వాతావరణం మార్పులపై కచ్చితమైన సమాచారం అందించే మార్గాలను అన్వేషించాలన్నారు. తిరుపతికి సమీపంలోని గాదంకి జాతీయ వాతావరణ పరిశోధన సంస్థ (ఎన్ఏఆర్ఎల్) ప్రారంభించి 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవాల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్ఏఆర్ఎల్‌లో జరుగుతున్న పరిశోధనలు, ఇస్రో, డీఆర్‌డీఏ వంటి సంస్థలకు కలుగుతున్న ప్రయోజనాలను ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ ఏకే పాత్రా వివరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ ఏకే పాత్రా, నిర్వహణాధికారి టీవీసీ శర్మ, చిత్తూరు కలెక్టర్ ప్రద్యుమ్న, శాస్త్రవేత్తలు, యువ పరిశోధకులు పాల్గొన్నారు. అలాగే ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. శ్రీ పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకున్న ఆయనకు టీటీడీ జేఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు.

బాబుతో పొత్తు వల్ల రెండు సార్లు దెబ్బ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

రైలుపేట (గుంటూరు): రాష్ట్రంలో చంద్రబాబుతో రెండుసార్లు పొత్తు పెట్టుకుని బీజేపీ తీవ్రంగా నష్టపోయిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో టీడీపీ, జనసేనకు చెందిన పలువురు మండల స్థాయి నేతలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ 1999లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గాలి వీస్తున్న రోజుల్లో, 2014లో నరేంద్ర మోదీ గాలి వీస్తున్న సమయంలో చంద్రబాబుతో పొత్తుపెట్టుకుని రెండుసార్లు బీజేపీ దెబ్బతిందని చెప్పారు. నాలుగున్నరేళ్లపాటు కేంద్రం నుంచి రూ. లక్షల కోట్లు నిధులు తీసుకుని, వాటిని ఇతర పనులకు కేటాయించి అవినీతికి పాల్పడిన చంద్రబాబు కేంద్రం రాష్ట్రానికి ఏమీ చేయలేదంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. దీన్ని ప్రజలు నమ్మకుండా వాస్తవాన్ని తెలుసుకున్నారు కాబట్టే నేడు అనేకమంది బీజేపీలో చేరేందుకు క్యూ కడుతున్నట్లు వెల్లడించారు. అలాగే హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే అవకాశం ఉన్నా ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు దొరికిపోయి ఇక్కడికి పారిపోయి వచ్చారని విమర్శించారు. ప్రత్యేక హోదా సాధ్యం కాదనే విషయం తెలిసినప్పటికీ అన్ని పార్టీలు ప్రజలను సెంటిమెంట్‌తో మభ్యపెట్టి మోసగించాయని చెప్పారు.

చిగురించిన 'ఆశ'లు

▶ మొదటి పేజీ తరువాయి

ఆశా వర్కర్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈమేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. వేతనాల పెంపుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 42 వేల మంది ఆశా కార్యకర్తలకు లబ్ధి చేకూరనుంది. టీడీపీ అధికారంలో ఉండగా ఆశా కార్యకర్తలు గౌరవ వేతనం కోసం పలు ధర్నాలు, ఆందోళనలు చేసినా సర్కారు కనికరించలేదు. ఎన్నికల ముందు నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఈ వేతనం చాలక చాలామంది ఆశా వర్కర్లు కూలి పనులకు వెళుతున్నారు. వారి బాధలన్నీ ప్రత్యక్షంగా చూసి చలించిన వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆశావర్కర్ల వేతనాలతోపాటు ఆరోగ్యశాఖపై సమీక్షలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు అంశాలను చర్చించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

వైద్యారోగ్య శాఖలో సమూల ప్రక్షాళన

వైద్య ఆరోగ్యశాఖను సమూలంగా ప్రక్షాళన చేసి దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులకు సూచించారు. విశాఖ మెడ్‌టెక్ జోన్ (మెడికల్ టెక్నాలజీ పార్కు)లో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మెడ్‌టెక్ జోన్‌లో కాంట్రాక్టు పొందిన లగడపాటి రాజగోపాల్‌కు చెందిన సంస్థకు చెల్లించిన రూ.53 కోట్లు ఇప్పటివరకు ఎందుకు రికవరీ చేయలేదని అధికారులను ప్రశ్నించారు. లగడపాటి సంస్థ కొన్ని ఇంజనీరింగ్ సర్వీసులు అందించినట్లు అధికారులు పేర్కొన్నారు.

నిపుణులతో కమిటీ ఏర్పాటు

ఆరోగ్యశాఖలో వివిధ పథకాల అమలు తీరుతోపాటు గత ఐదేళ్లలో జరిగిన అవినీతిని వెలికి తీసేందుకు నిపుణులతో కమిటీ నియమిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ కమిటీని సీనియర్ ఐఏఎస్ అధికారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా.పీవీ రమేష్ ముఖ్యమంత్రి కార్యాలయం తరపున పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తుంది.

వైఎస్సార్ విధానాలే ఆదర్శం

వైద్య ఆరోగ్య రంగంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విధానాలే ఆదర్శమని, వాటి ఆధారంగానే ముందుకెళ్లాలని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి సేవలను ప్రారంభించి వైఎస్సార్ దేశంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు తెచ్చారని చెప్పారు. పలు రాష్ట్రాలు ఈ పథకాలను అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. 108, 104 సర్వీసులను ప్రక్షాళన చేసి వాహనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని సూచించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్యసేవగా కొనసాగుతున్న పథకాన్ని ఇకపై 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ'గా మారుస్తున్నట్లు ప్రకటించారు. మండలానికి ఒక 104 అందుబాటులోకి తెచ్చి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రస్తుతం 500 పైచిలుకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు మాత్రమే 24 గంటల ఆస్పత్రులుగా ఉన్నాయని అధికారులు పేర్కొనగా.. మిగతావి కూడా నిరంతరాయంగా పనిచేసేలా అందుబాటులోకి తేవాలని, అదనపు నిధులు ఇస్తామని, అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని సీఎం సూచించారు.

వైద్య సీట్లు పెరగాలి..

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు పెరగకుండా అడ్డంకులు ఎందుకు తలెత్తుతున్నాయని సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. సౌకర్యాలు లేవని వైద్య సీట్లకు కోతలు వేస్తుంటే దానిపై గట్టిగా చర్యలు ఎందుకు తీసుకోలేక పోతున్నారన్నారు. నిబంధనల మేరకు అధికారులు సమీక్షించి వైద్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

లెక్కలు డాష్‌బోర్డుకే పరిమితం కారాదు

వైద్య ఆరోగ్యశాఖలో నివేదికలు, లెక్కలు వాస్తవాలకు దగ్గరగా ఉండాలని కేవలం కోర్‌డాష్ బోర్డుకే పరిమితం కావడం సరికాదని సీఎం పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్యకేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి రోజూ ఫొటోలు తీసి పంపాలని ఆదేశించారు. ఉద్యోగుల ఖాళీలు, ఆర్థిక అవసరాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని సూచించారు.

నకిలీ మందులను అరికట్టాలి..

నకిలీ, నాసిరకం మందులు మార్కెట్‌లోకి రాకుండా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రాష్ట్రం వాటా చెల్లించకపోవడంతో..

అనంతపురం, విజయవాడలో పీఎంఎస్ఎస్‌వై (ప్రధాని స్వాస్థ్య సురక్ష యోజన) కింద రూ.150 కోట్ల చొప్పున వ్యయంతో నిర్మించిన ఆస్పత్రులకు సంబంధించి రాష్ట్రం తన వాటాను చెల్లించకపోవడంతో భవనాలను అప్పగించడం లేదని అధికారులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తక్షణమే రూ. 60 కోట్లు ఇస్తున్నామని, వెంటనే ఆ రెండు సూపర్ స్పెషాలిటీ బ్లాకులను అందుబాటులోకి తేవాలని సూచించారు. జాతీయ ఆరోగ్యమిషన్ నిధులను కూడా త్వరలోనే విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆస్పత్రి అభివృద్ధి కమిటీలకు మళ్లీ ఎమ్మెల్యేలు

గత ప్రభుత్వం ఆస్పత్రి అభివృద్ధి కమిటీలకు బాధ్యులుగా ఉన్న ప్రజాప్రతినిధులను (ఎమ్మెల్యేలను) తొలగించి తమకు ఇష్టమైన వారిని తీసుకుందని సీఎం పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు బాధ్యులుగా ఉంటే మరింత బాధ్యతగా పనిచేస్తారన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే ఆస్పత్రి అభివృద్ధి కమిటీల అధ్యక్షులను తొలగించి ఆ స్థానంలో తిరిగి ఎమ్మెల్యేలను నియమించాలని ఆదేశించారు.

పాదయాత్రలో ఆశా వర్కర్ల సమస్యలు వింటున్న వైఎస్ జగన్ (ఫైల్)

సీఎం పర్యవేక్షణలో ఆరోగ్యశాఖ

కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఆరోగ్యశాఖ పనితీరును ఇక నుంచి తానే స్వయంగా పర్యవేక్షిస్తానని సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్షణమే మౌలిక వసతులు మెరుగు పరచాలని, దీనికి ఎంత వ్యయం అయినా భరిస్తామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో సర్కారీ ఆస్పత్రుల్లో ఎలుకలు కొరికి శిశువులు మృతి చెందడం, ఆపరేషన్ థియేటర్‌లో కరెంటు లేక సెల్‌ఫోన్ వెలుతురులో ఆపరేషన్ నిర్వహించడం లాంటి ఘటనలు చాలా బాధ కలిగించాయన్నారు. ఐదేళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేసి పలు సేవలను పీపీపీ కింద ప్రైవేట్‌కు అప్పగించారని పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవలన్నీ ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు. అవసరమైతే వైద్య పరికరాలు, మందులు, మౌలిక సౌకర్యాల టెండరింగ్ విధానాలను పునఃసమీక్షిస్తామని చెప్పారు. ఉన్నతాధికారులు తమ సొంతపనిగా భావిస్తే ఆరోగ్యశాఖలో మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు.

నేడు ఏసీజేతో సీఎం భేటీ

జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటుపై చర్చ

సాక్షి, అమరావతి: ప్రజలకిచ్చిన ఒక్కో మాటను నిలబెట్టుకుంటూ వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత పాలన కోసం నేడు మరో కీలకమైన అడుగు వేస్తున్నారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్‌ను కలవనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు ఏసీజే నివాసం వద్ద ఈ భేటీ జరుగుతుందని హైకోర్టు వర్గాలు తెలిపాయి. సీఎంగా ప్రమాణం చేసిన అనంతరం అశేష జనవాహినిని ఉద్దేశించి అవినీతి రహిత పాలన అందించే దిశగా కాంట్రాక్టుల కేటాయింపుల్లో పూర్తి పారదర్శకతను పాటిస్తానని వైఎస్ జగన్ ప్రకటించారు. దాని కోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసే విషయమై ఏసీజేను కలిసి కోరతానని తెలిపారు. దాని నేపథ్యంలోనే ఈ భేటీ జరుగుతుంది. సీఎం తన వెంట కొందరు న్యాయ నిపుణులను సైతం తీసుకెళ్లనున్నారు. వారందరి సమక్షంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు గురించి ఏసీజేతో పూర్తిస్థాయిలో చర్చించనున్నారు. ఈ కమిషన్ కోసం ఓ సిట్టింగ్ న్యాయమూర్తిని కేటాయించాలని కోరే అవకాశం ఉంది. న్యాయమూర్తిని కేటాయిస్తే, ఇకపై జరపబోయే టెండర్ల ప్రక్రియ మొత్తం ఈ న్యాయమూర్తి ఇచ్చే సూచనలు, సలహాలు, మార్గదర్శకాల ఆధారంగా జరిగే అవకాశం ఉంటుంది. ఈ జ్యుడీషియల్ కమిషన్‌తో ప్రజా ప్రయోజనాలను రక్షించవచ్చని నూతన సీఎం ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. ఈ కమిషన్ ఏర్పాటు ఉద్దేశం, దీని వల్ల ప్రజలకు, ప్రభుత్వానికి జరిగే మేలు తదితర అంశాలపై కూడా ఏసీజేతో చర్చించనున్నట్లు తెలిసింది. టెండర్ల కేటాయింపుల్లో ఇప్పటి వరకు అమలు చేస్తున్న విధానం, కమిషన్ ఏర్పాటు వల్ల జరగబోయేది ఏమిటనే అంశాలు కూడా చర్చకు వచ్చే ఆస్కారం ఉన్నట్లు తెలిసింది. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో కూడుకున్న టెండర్ల విధానం ప్రక్షాళన కోసం జరగబోయే ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. పరిపాలనా వ్యవస్థలోనే కీలక మార్పునకు తెరలేవనుంది. ఏం జరగనుందనే దానిపై అన్ని వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

ఎక్కడా తప్పు చేయలేదు

- నా మెజార్టీ తగ్గడానికి గల కారణాలను అన్వేషించండి
- కుప్పం నాయకులతో చంద్రబాబు

సాక్షి, అమరావతి : ఎక్కడా ఏ తప్పు చేయలేదని, ధైర్యంగా ముందుకు పోదామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ కార్యకర్తలకు చెప్పారు. వైఎస్సార్‌సీపీ చేస్తామని చెప్పినవన్నీ చేయనివ్వాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా ఒత్తిడి తేవాలని సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో సోమవారం కుప్పం నుంచి వచ్చిన టీడీపీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. చంద్రబాబు మాట్లాడుతూ తన పాలనలో ఒకటి రెండే లోపాలున్నాయని, దాన్ని భూతద్దంలో చూపి వ్యతిరేకతగా చెబుతున్నారని తెలిపారు. జరిగింది వదిలేసి భవిష్యత్తు వైపు నడవాలని, లోపాలను సవరించుకోవ

సాక్షి
మంగళవారం, జూన్, 4

భాషా పెత్తనం అనర్థదాయకం

భిన్న భాషలుండటం, భిన్న మతాలు, సంస్కృతులు వర్ధిల్లడం మన దేశ విశిష్టత. ఈ వైవిధ్యతను గర్వకారణంగా భావించేవారికీ... తమ భాషతో సమానంగా ఇతర భాషల్ని గౌరవించి, ప్రేమించే వారికీ కొదవలేదు. పరాయి భాషల పట్ల ఆసక్తి, అనురక్తి ఏర్పడి వాటిని నేర్చుకోవడానికి ప్రయత్నించేవారూ గణనీయంగా ఉంటారు. అయితే ఈ అమరికలో ఆధిపత్య భావన వచ్చి చేరినప్పుడే పొరపొచ్చాలు మొదలవుతాయి. ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చీఫ్ డాక్టర్ కె. కస్తూరిరంగన్ ఆధ్వర్యంలోని 9మంది సభ్యుల కమిటీ రూపొందించిన జాతీయ విద్యా విధానం ముసాయిదా దేశంలో మరోసారి హిందీ వ్యతిరేక ఆందోళనను రగిల్చింది. ఆ ముసాయిదా ఒకటి నుంచి అయిదో తరగతి వరకూ మాతృభాషలో విద్యాబోధన ఉండాలని, ఆ వ్యవధిలో పిల్లలకు మూడు భాషల్ని పరిచయం చేయాలని సూచించింది. ఆరో తరగతి నుంచి ఆ మూడు భాషల్లో ఏదో ఒకటి ఎంపిక చేసుకునేందుకు విద్యార్థికి అవకాశం ఉండాలని ముసాయిదా చెబుతోంది. దాని ప్రకారం హిందీ భాషా ప్రాంతాల్లోని పిల్లలు హిందీ, ఇంగ్లిష్‌తోపాటు మరో ఆధునిక భాషను నేర్చుకోవచ్చు. హిందీయేతర ప్రాంతాల్లో హిందీ, ఇంగ్లిష్‌తోపాటు స్థానిక భాష ఉంటుంది. సారాంశంలో హిందీయేతర రాష్ట్రాల విద్యార్థులు హిందీ నేర్చుకుతీరాలని నిర్దేశించింది. 484 పేజీల ఈ ముసాయిదాలో దాంతోపాటు అనేక కీలకమైన అంశాలున్నాయి. వాటన్నిటిపైనా కూలంకషమైన చర్చ కూడా జరగాల్సి ఉంది. కానీ ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ప్రజలు... మరీ ముఖ్యంగా తమిళనాడు, కేరళ, కర్ణాటకల్లో ఈ ముసాయిదాపై వ్యతిరేకత పెల్లుబికింది. పశ్చిమ బెంగాల్‌లో సైతం హిందీని రుద్దేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ ఉద్యమం ప్రారంభించారు. ఇదంతా గమనించాక కేంద్ర ప్రభుత్వం మేల్కొంది. కస్తూరి రంగన్ కమిటీ ఇచ్చింది ముసాయిదా నివేదికే తప్ప విధానం కాదని, ఆ కమిటీ చేసిన సిఫార్సుల్ని ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించకుండా అమలు చేయబోమని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్‌తోపాటు ఇతర మంత్రులంతా హామీ ఇచ్చారు. వాస్తవానికి ముసాయిదా రూపొందించే క్రమంలో కస్తూరి రంగన్ కమిటీ భిన్నరంగాలవారిని సంప్రదించింది. అవన్నీ పూర్తయ్యాక నిరుడు డిసెంబర్‌లో తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. హిందీ ఆధిపత్యం విషయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రజలకున్న అనుమానాలేమిటో, అభ్యంతరాలేమిటో గ్రహించడంలో కమిటీ విఫలమైంది. కనీసం కేంద్ర ప్రభుత్వమైనా ఈ అయిదు నెలల్లో ముసాయిదాను క్షుణ్ణంగా పరిశీలించి వివాదాస్పద అంశాలను గుర్తించాల్సింది. అది జరగకపోబట్టే నిరసనలు చెలరేగాయి. చివరకు ముసాయిదాలోని ఆ వివాదాస్పద క్లాజును సవరిస్తున్నట్టు సోమవారం కేంద్రం ప్రకటించింది. హిందీ తప్పనిసరన్న నిబంధన స్థానంలో ఆరు లేదా ఏడో తరగతి లోకి ప్రవేశించే విద్యార్థులకే భాషను ఎంపిక చేసుకునే అవకాశం ఇస్తూ కొత్త నిబంధన తెచ్చారు.

హిందీ భాషాధిపత్యంపై దక్షిణాది రాష్ట్రాల్లో అనుమానాలు ఈనాటివి కాదు. 1937నాటికే తమిళ భాషా ప్రాంతాల్లో హిందీ వ్యతిరేక ఉద్యమాలు జరిగాయి. ఆ సమయంలోనే విశిష్ట తెలుగు కథా రచయిత శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి హిందీ భాషా పెత్తనాన్ని ప్రశ్నించారు. స్వాతంత్రోద్యమంలో పనిచేస్తున్నవారు హిందీ విషయంలో మహాత్మా గాంధీనుంచి, కాంగ్రెస్ నుంచి తగిన హామీ పొందాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక హిందీ భాషను దక్షిణాదిపై బలవంతంగా రుద్దుతారన్న అనుమానాలు ఆ స్థాయిలో ఉండేవి. స్వతంత్ర భారతదేశం ఆవిర్భవించాక వచ్చిన ప్రభుత్వాలు ఆ అనుమానాలను నివృత్తి చేయకపోగా వాటిని పెంచుతున్నాయి. 2008లో నాటి యూపీఏ ప్రభుత్వం హిందీ వినిమయాన్ని పెంచడానికంటూ మెట్రిక్, ఆ పై స్థాయి అభ్యర్థులకు నిర్వహించే పోటీ పరీక్షల్లో హిందీ ప్రశ్నపత్రం తప్పనిసరిగా ఉండాలన్న ప్రతిపాదన పెట్టింది. అందరూ నిరసించడంతో వెనక్కి తగ్గింది. ఇంకా వెనక్కు వెళ్తే 1960 ప్రాంతాల్లో దక్షిణాది రాష్ట్రాల్లో, ప్రత్యేకించి తమిళనాడులో ఉద్యమాలు చెలరేగాయి. భాషను ఇష్టంగా నేర్చుకున్నప్పుడే అందులోని మెలకువలు పట్టుబడతాయి. ఏ భాష అయినా సహజ పద్ధతుల్లో వికసించాలి. చలనచిత్రాలు, చానెళ్లలో వచ్చే సీరియల్స్‌వంటివి ఆ పని కొంతవరకూ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వాలే భాష విషయంలో చాలా వెనకబడి ఉంటున్నాయి. ఇప్పటికీ ప్రభుత్వాలు జారీ చేసే ఉత్తర్వులు మాతృభాషల్లో ఉంటున్నా అవి ఓ పట్టాన అర్థంకాని స్థితి ఉంది. కేంద్రం జారీచేసే ఉత్తర్వుల్లో వాడే హిందీ జటిలంగా, కృత్రిమంగా ఉంటున్నదని హిందీ మాతృభాషగా ఉన్నవారు సైతం చెబుతుంటారు. భాషపట్ల అంత ప్రేముంటే జనం భాషకూ, అధికార లావాదేవీల్లో వాడే భాషకూ మధ్య ఉండే ఈ వైరుధ్యాన్ని ముందు సరిచేసుకోవాలి. ఏదేమైనా హిందీ భాష తప్పనిసరి చేయాలన్న ముసాయిదా లోని పాత నిబంధనను సవరించడం హర్షణీయం.

ఇప్పుడున్న 10+2+3 విద్యా వ్యవస్థ స్థానంలో 5+3+3+4 వ్యవస్థను తీసుకురావాలని కమిటీ సూచించింది. మొదటి అయిదేళ్లనూ 'పునాది దశ'గా పరిగణిస్తారు. ఇందులో మూడేళ్ల ప్రీ-ప్రైమరీ విద్య, ఒకటి, రెండు తరగతులు ఉంటాయి. ఆ తర్వాత 'సన్నాహక దశ'(3,4,5 తరగతులు), అనంతరం 'మధ్యస్థ దశ'(6,7,8 తరగతులు), చివరిగా 'సెకండరీ దశ'(9,10,11,12 తరగతులు) ఉంటాయి. అనంతరం నాలుగేళ్ల గ్రాడ్యుయేట్ ఆనర్స్ కోర్సులుంటాయి. రెండేళ్ల తర్వాత డిప్లొమా, మూడేళ్ల తర్వాత గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి విద్యార్థి నిష్క్రమించవచ్చు. కొత్త విధానంలో ఇంటర్మీడియెట్ విద్య కనుమరుగవుతుంది. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు కూడా కొత్త విద్యావ్యవస్థ పరిధిలోకొస్తాయి. విద్యాసంస్థల్లో ఇప్పుడున్న మధ్యాహ్నభోజనంతోపాటు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం ఉండాలన్న ప్రతిపాదన ఉంది. వీటన్నిటిపైనా కూలంకషంగా చర్చ జరిగి, సమకాలీన అవసరాలకు అనుగుణమైన, పటిష్టమైన విద్యా వ్యవస్థ అమల్లోకి రావాలని ఆశించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం, తిథి శు.పాడ్యమి ప.2.40 వరకు, తదుపరి విదియ నక్షత్రం మృగశిర రా.12.22 వరకు, తదుపరి ఆరుద్ర, వర్జ్యం ఉ.6.15 నుంచి 7.50 వరకు, దుర్ముహూర్తం ఉ.8.02 నుంచి 8.54 వరకు తదుపరి రా.10.50 నుంచి 11.33 వరకు అమృతఘడియలు... ప.3.42 నుంచి 5.14 వరకు.

సూర్యోదయం : 5.28
సూర్యాస్తమయం: 6.25
రాహుకాలం : ప. 3.00 నుంచి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుంచి 10.30 వరకు

'ఏపీ అవతరణ' తేదీ ఎప్పుడు?



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

"తెలుగుజాతి మనది -
నిండుగ వెలుగుజాతి మనది
తెలంగాణ మనది - రాయలసీమ మనది
సర్కారు మనది - నెల్లూరు మనది
అన్నీ కలిసిన తెలుగునాడు -
మనదే, మనదే మనదేరా"!

అలాంటి ప్రాచీనతా చరిత్ర గల తెలుగుజాతి పరస్పర పరిపాలనా సౌలభ్యం కోసం రెండు రాష్ట్రాలుగా (తెలంగాణ-ఆంధ్రప్రదేశ్) విడిపోయి అయిదేళ్ళు నిండిపోయాయి. కాగా విడిపోయిన సోదర తెలంగాణ రాష్ట్ర పాలకులు ఏటా జూన్ 2వ తేదీని తమ రాష్ట్రావతరణ దినోత్సవంగా ప్రకటించుకుని కడచిన అయిదేళ్లుగా వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. కానీ, ఆగమేఘాల మీద రహస్యంగా ఢిల్లీ వెళ్లి ఆంధ్రప్రదేశ్ విభజనకు అంగీకారం తెల్పుతూ, ముఖ్యమంత్రి పదవి కోసం తహతహలాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఎదుట తెల్లకాగితంపై సంతకం చేసి వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు. దురదృష్టవశాత్తూ అధికారంలో ఉన్న గత అయిదేళ్లుగా ఏ ఒక్కనాడైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణోత్సవం జరిపిన పాపాన పోలేదు. యావత్ భారతదేశంలో నాటి స్వరాజ్య సమరంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణకు నాందీ ప్రస్తావన చేసిన త్యాగధనులు ఆంధ్రులేనన్నది చారిత్రక సత్యం. ఆ సత్యానికి నూనె పోసి, వత్తులు వెలిగించి, నిలిపి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అస్వతంత్రులుగా గడుపుతూ, మద్రాసీయులుగా అష్టకష్టాలు సహిస్తూ వచ్చిన ఆంధ్రుల గౌరవ ప్రతిష్ఠలు కాపాడేందుకు స్వతంత్ర భారత్‌లో తొలి సారిగా ఆమరణ దీక్షకు దిగి, ఆత్మబలిదానం ద్వారా ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు. ఆయన త్యాగనిరతిని కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం, నెహ్రూ ప్రభుత్వం గుర్తించకపోగా, తమిళనాడు నుంచి ఆంధ్ర విడిపోవడానికి అంగీకరించక తాత్సారం వహించిన ఫలితమే శ్రీరాములు బలవన్మరణం!

ఆ అసమాన త్యాగఫలితంగా 1953 అక్టోబర్ 1న మద్రాస్ నగరం లేని ఆంధ్ర రాష్ట్రావతరణకు 20వ శతాబ్దపు గుంటనక్కగా నాటి రాజకీయాల్లో ప్రసిద్ధిపొందిన చక్రవర్తుల రాజగోపాలాచారి ఎత్తుగడలకు నెహ్రూ సై అనడంతో మార్గం ఏర్పడింది. అమరజీవికి సైదోడుగా యావదాంధ్రలోకం ఒక్క గొంతుతో నినదించినదాని ఫలితమే ఇది. పరాయి పాలకుల కుట్రల ఫలితంగా చెల్లాచెదురైపోయిన ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాల ఆంధ్రులను విశాలాంధ్రగా ఒక గొడుకు కిందికి చేర్చాలని ఆశించిన వాడు కూడా శ్రీరాములేనని మరవరాదు. యావత్ దక్షిణాంధ్రప్రజలకు శతాబ్దాలుగా తమ శ్రమజీవన సౌందర్యంతో తెలుగువారు దారిదీపాలై పెంచి మహానగరంగా రూపురేఖలు దిద్దిన మదరాసుతో కూడిన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని అమరజీవి కోరుకున్నారు. ఎందుకంటే బళ్లారి నుంచి ఉత్తరాంధ్ర సరిహద్దుల దాకా పక్కనున్న పొరుగు ఒడిశా ప్రాంతాల దాకా చెట్టుకొకరుగా, పుట్టకొకరుగా చెదిరిపోయిన ప్రాంతాలను, ప్రాంతీయ ఆంధ్రులను ఒక్కతాటిపైకి తేవడం ద్వారానే ఆంధ్రత్వానికి వ్యక్తిత్వమూ, పాలనా సౌలభ్యమూ సన్నిహితమవుతాయని అమరజీవి ఆశించారు. ఆయన అనుపమానమైన త్యాగ ఫలితంగా (1953 అక్టోబర్ 1) దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన సుదినం కాబట్టి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్టోబర్ ఒకటవ తేదీనే రాష్ట్రావతరణ దినోత్సవంగా జరపడం అన్నివిధాలుగా సబబుగా, శ్రేయస్కరంగా ఉంటుంది. పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానానికి నిండైన, మెండైనా నివాళిగా ఉంటుంది.

ఇది ఒక్క మద్రాసు నగరానికి సంబంధించిన తెలుగువారి ఆనాటి గోడు మాత్రమే కాదు, చారిత్రకంగా తమిళనాడుతో ఆంధ్రులకు, ఆంధ్ర పాలకులకు ఉన్న అనుబంధాన్ని సమీక్షించుకుంటే.. తమిళ భూభాగంలోని తంజావూరు, మదుర, చెంచి రాజ్యాల్లో తమిళుల ఆదరాభిమానాలు పొందుతూ తెలుగు పాలకులుగా ఖ్యాతికెక్కినవారు తెలుగు నాయకరాజులేనని మరవరాదు. వీరు తెలుగులో పరిపాలన నిర్వహించడమే కాకుండా ప్రధానమతాల (హిందూ, క్రైస్తవ, మహమ్మదీయ) మధ్య సమన్వయాన్ని సమతుల్యంతో కాపాడారు. వీరే గాకుండా మరాఠా రాజులు తంజావూరు ఏలికలైనప్పుడు కూడా తెలుగు కవి

రెండో మాట



త్వాన్ని ఆదరించి, తెలుగు సాహిత్య పోషణకు దోహదం చేశారు, ఆ రోజుల నుంచి పరాయి పాలకుల శకం ముగిసేదాకా తెలుగు ప్రముఖులలో దక్షిణాంధ్ర దారిదీపాలుగా (నా పాత్రికేయ సహచరులు, ఆకాశవాణి ప్రయోక్త నాగసూరి వేణుగోపాల్‌కు కృతజ్ఞతతో) ఉన్న మహనీయులు ఎందరో! అమరజీవి బలిదానానికి, ఆయన పోరాట చరిత్రకు సంబంధించిన ఈతరం వారికి తెలియని పలు అంశాలను తెలియజేస్తూ 'బలిదానం' పేరిట వెలువడిన రచన కూడా ఈ తరానికి దారిదీపమే.

ఈ సందర్భంగా మదరాసు నగరం పూర్తిగా తమిళులకే గానీ ఆంధ్రులకు ఏమాత్రం చెందదని ఆనాడు వాదించి ఆంధ్రనాయకుల వాదనను కొందరు పూర్వపక్షం చేస్తున్న రోజులలోనే సర్ శంకరన్ నాయర్ అనే తమిళ నాయకుడు మద్రాస్ శాసనమండలిలో (1936) తమిళులకు సంపూర్ణ స్వపరిపాలనా ప్రభుత్వం కావాలని కోరిన సందర్భంలోనే ఒక విస్పష్ట ప్రకటన చేశాడు. 'ఏర్పర్చబోయే తమిళ ప్రత్యేక రాష్ట్రం పాలనా పరిధి నుంచి మద్రాసు నగరాన్ని వేరు చేయాలి. ఎందుకంటే, మద్రాసు నగరం పూర్తిగా తమిళనాడులో లేదు గనుక, సగం తమిళభాషీయులదైతే, మిగతా సగం మద్రాసు తెలుగు ప్రాంతీయులదీ' అని నిండు పేరోలగంలో ప్రకటించారాయన. (ఆంధ్రోద్యమ నాయకులలో ఒకరైన గుమ్మడిదల వెంకటసుబ్బారావు రచించిన 'హిస్టరీ ఆఫ్ ఆంధ్రా మూవ్‌మెంట్' వాల్యూం-2, పేజీ 505)! ఈ చరిత్ర పూర్తిగా తెలిసి ఉన్న వాడు కాబట్టే అమరజీవి శ్రీరాములు ఆనాడు ఆ సగభాగంలో భారీ సంఖ్యలో ఉన్న దక్షిణాంధ్రులకు పూర్తి నిలయంగా ఉన్న మద్రాసు నగరంతో కూడిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు తపన పడ్డారు. ఆ మాట కొస్తే తమిళనాడు ఏలికలుగా ఉన్న తెలుగువారు ఒకరా, ఇద్దరా, ఎందరో! 1920-2016 మధ్య కాలంలో తమిళనాడుకు 12 మంది తెలుగు ముఖ్యమంత్రులే ఉన్నారు.

తమిళనాడులో ఉన్న 'తమిళాంధ్ర పార్టీ' విడుదల చేసిన సాధికార సమాచారం ప్రకారం 'క్రీస్తు శకం ఒకటో శతాబ్దికి పూర్వం నుండీ తమిళనాడులోని తెలుగువారు దాదాపు అక్కడి స్థానికులే. అక్కడ పుట్టి, అక్కడ పెరిగి, అక్కడి పొలాల్ని దున్ని, వ్యాపారాలు చేసి అక్కడి సంపదను పెంచినవారు, అక్కడి సంస్కృతిని, తమిళాన్ని వికసింపజేసి పలు రకాల కళల్ని అభివృద్ధి పరిచినవారే''. అంతేగాదు, మరోమాటలో చెప్పాలంటే, తమిళనాడులోని 30 జిల్లాల్లో తెలుగు లేని జిల్లా లేదు, అలాగే మొత్తం 165 తాలూకాల్లో తెలుగు పల్లెలు లేని తాలూకాయే లేదు. చివరికి 'సంగం' యుగం గురించి తమిళ సోదరులు ఎంత గొప్పగా చెప్పుకున్నా వారిలో సంగం యుగ కవుల్లో భాగమైన ఆళ్వారులు వంటి కవుల్లో అత్యధికులు తెలుగువారై ఉండి, తమిళ రచనలూ చేసి ప్రసిద్ధికెక్కినవారే. ఈ సమన్వయ ప్రతిభ గల వారు కాబట్టే జస్టిస్ ఆవుల సాంబశివరావు, జస్టిస్ వీఆర్ కృష్ణయ్యర్ భాషా ప్రయుక్త రాష్ట్రాల వల్ల దేశ సమైక్యతకు ఆటంకం కాలేదనీ, ప్రాంతీయ దురభిమానాలనూ నిస్సారమైన కేంద్రీకరణ (సెంట్రలైజేషన్) వాదాన్నీ కాక, ఆచరణ యోగ్యమైన ఫెడరల్ (సమైక్య) రాజ్యాంగ వ్యవస్థ దృఢమైన పునాదులు నిర్మించుకోవాలనీ, అఖండ భారతజాతి ఏకతా భావానికి అదే రక్షణ అనీ స్పష్టం చేయవలసి వచ్చింది.

1905 నాటి బెంగాల్ విభజనకు ముందే, 1904 నాటి గుంటూరు యువజన మహాసభ, ఆ తర్వాత బయ్యా నరసింహశాస్త్రి అధ్యక్షతన బాపట్ల మహాసభ మొదలు అమరజీవి శ్రీరాములు ప్రాణత్యాగం దాకా, ఆంధ్ర రాష్ట్రావతరణకు, స్వపరిపాలనకు ఆంధ్ర దేశమంతటా మహోద్యమాలు ఉవ్వెత్తున కొనసాగుతూనే వచ్చాయి. వాటి ఫలితమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవతరణ. ఈ మహోద్యమాలలో అంతర్భాగంగానే మదరాసులోని 'ఆంధ్ర పత్రిక' స్థాపకులు పండిత కాశీనాథుని నాగేశ్వర్రావు బస చేసిన 'శ్రీబాగ్' (నివాసం పేరు)లో ఆనాటి కోస్తా, రాయలసీమాంధ్ర నేతల మధ్య రాయలసీమ వెనుకబాటు తనానికి పరిష్కారం ప్రాతిపదికపైన ప్రత్యేక ఒడంబడిక కుదిరి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. ఈ ఒప్పందంలోని అంశాలు సంపూర్ణమైన పరిష్కారం కోసం ఈ రోజుకీ ఉభయ ప్రాంతాల నాయకుల మధ్య సంప్రతింపుల పర్వం నడుస్తూనే ఉంది. పెక్కుమంది రాష్ట్ర నాయకులు తమ వ్యక్తిగత ప్రాబల్యం కోసం పాకులాటకు ప్రాధాన్యమిచ్చి, ఒప్పందంలోని ప్రధానాంశాల అమలుపై కేంద్రీకరించి ఆయా ప్రాంతాల కరువు ప్రాంతాల సమస్యల పరిష్కారానికి సమన్వయపూర్వక వైఖరిని ప్రదర్శించక పోవడంవల్లనే ప్రజలు ఆందోళన చెందవలసి వస్తోంది. కనుకనే ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, సీమ ప్రాంత సమస్యలు ఉన్నాయి.

రాయలసీమ కరువు ప్రాంతానికి ఆర్థిక రాజధాని అవసరమని, దర్శి, కనిగిరి, పొదిలి, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు ప్రాంతాల మధ్య అతి తక్కువ సమయంలోనే ఆర్థిక-వాణిజ్య రాజధాని (ఫైనాన్షియల్ కాపిటల్) అభివృద్ధి కాగలదని పలువురు ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారు. తద్వారా ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే అవకాశమూ దొరుకుతుందన్నది వారి విశ్వాసం. ఇలా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోనూ రకరకాల సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారు. అన్ని ప్రాంతాలలోనూ పూర్తయిన ప్రాజెక్టులకన్నా, పూర్తి కాని లేదా పదే పదే శంకుస్థాపన దశలు దాటని ప్రాజెక్టుల సంఖ్య పెరిగిపోతోంది. అలాంటి పరిస్థితులలోనే ప్రాంతీయవాదాలూ, ఆందోళనలూ పెరుగుతుంటాయి. కనుకనే నదీ జల వివాదాలు, పంపిణీ విధానాలూ కొన్ని జల వివాద ట్రిబ్యునళ్ల వివాదాస్పద తీర్పులవల్ల కూడా ప్రాంతీయ తగాదాలు పెచ్చరిల్లుతున్నాయి. వీటన్నిటినీ ఏపీ నూతన మంత్రివర్గం, సీఎంగా జగన్ చైతన్యవంతమైన సారథ్యంలో సామరస్యంగా పరిష్కరించడం సాధ్యమనే విశ్వాసం ప్రజలకు ఉంది. ఈ పురోగమనంలో అంతర్భాగంగానే అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి కొనసాగింపుగా విశాలాంధ్ర విభజనానంతరం ఏర్పడిన ఏపీకి ఏటా అక్టోబర్ ఒకటవ తేదీని రాష్ట్రావతరణ దినోత్సవంగా జరుపు కోవడం సకల విధాలా శ్రేయస్కరమని ప్రతిపాదన. పైగా రాయలసీమకు ముఖ ద్వారమైన కడప కేంద్రంగా అనేక ప్రత్యేకాంధ్ర మహాసభలూ జరిగాయని మరవరాదు. ప్రతి పాలకుడూ 'కర్పూర వసంతరాయలు' కాకపోవచ్చు! కానీ పాలకుడు ప్రజాహితుడైతే మాత్రం కర్పూర ఘుమఘుమలు నలుదిక్కులా వ్యాపించి, సంక్షేమ కార్యాచరణతో నిత్యవసంతాన్నే ప్రజలకు పంచగలుగుతాడు.

abkprasad2006@yahoo.co.in

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

సంస్కారం

"వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారి సమీక్షల తీరు పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ విషయమైనా గంటల్లో తేల్చేస్తున్నారు. వారందరికీ లంచ్ ముఖ్యమంత్రి గారింట్లోనే. తన కోసం తయారు చేసిందే అందరికీ పెట్టాలని చెప్పడం, తమతో వ్యవహరించే తీరు ఆయన గొప్ప సంస్కారాన్ని చాటుతున్నాయని అధికారులు చెప్పుకుంటున్నారు"

- విజయసాయి రెడ్డి
వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

కలలు

"కలలు బావుంటాయి. కానీ, ఆ కలలను ఆచరణలో పెట్టకపోతే అర్థం ఉండదు. నా కలలన్నిటినీ వీరు నిజం చేశారు. నా కలలను ఆది, కరణ్ తమవిగా భావించారు. మీకు కలలు ఉండటం కంటే, వాటిని మీ కోసం నిజం చేసేవారు ఉండటం ముఖ్యమని మీకు తెలియజేయడానికే చెబుతున్నా"

- షారూక్ ఖాన్, హీరో

భాష

"మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. కన్నడ అనేది మా గుర్తింపు. అవకాశాన్ని బట్టి ఇతర భాషలు నేర్చుకుంటాం. కానీ, బలవంతంతో కాదు. కొత్త జాతీయ విద్యా విధానం ద్వారా హిందీయేతర రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దుతున్నారు. ఇది మా మనోభావాలకు వ్యతిరేకం"

- సిద్ధరామయ్య, కాంగ్రెస్ నేత

క్షమాగుణం

"భారతదేశపు ఓటర్లు ప్రధాని నరేంద్ర మోదీని ఘోరంగా క్షమించేశారు. ఆయన సరిహద్దు వివాదంలో పాకిస్తాన్‌తో ఓడిపోయారు, అత్యుత్సాహంతో చేసిన నోట్ల రద్దు కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. ఈ చర్యతో లక్షలాదిమంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారు. తాజా ఎన్నికల సందర్భంగా చిందులు తొక్కారు. అంతేకాదు, భారత ప్రజాస్వామ్యానికి మోదీ ముప్పు అని రాసిన వారి వ్యాఖ్యలు కూడా చదివా. కానీ, ప్రతిస్పందన మాత్రం అర్థం చేసుకోవడానికి కష్టంగా ఉంది. ఇతర దేశాల్లోని ప్రజలను అమెరికా రాజకీయాలు భ్రమల్లో ముంచెత్తుతున్నాయని అనిపిస్తోంది"

- నోవా స్మిత్, కాలమిస్ట్

కారు

"నాకు సొంత కారు లేదు. ముంబైలో సొంత కారుండాలనుకోవడం తెలివితక్కువతనం. ఒక మామిడి కారు కోసం కనీసం ఆరు లక్షల లీటర్ల నీళ్లు ఖర్చవుతాయి. దాని బదులు ఆ నీటిని వినియోగించి మనం ఆహారం పండించుకోవచ్చు కదా"

- శేఖర్ కపూర్, దర్శకుడు

తెలుగు సాహితీ 'తీర్థ'

ప్రముఖ కవి, కథకులు, అనువాదకులు, విమర్శకులు, సాహిత్య పరిశోధకులు, ప్రసంగకర్త రామతీర్థ కవి మన నుంచి దూరం కావడం పూరించడం కష్టసాధ్యమైన లోటు. బహుముఖ ప్రజ్ఞాపాటవాలు గల ఈ సాహితీ తీర్థంకరుడు సాహిత్యమే ఊపిరిగా జీవించిన అరుదైన ప్రతిభావంతుడు. ప్రతి విషయాన్ని ఆసక్తితో, ఉత్సుకతతో గ్రహించాలనే తపనతో కూడిన మానసిక స్థితితో, సచేతన స్ఫూర్తిగల నిత్య అధ్యయనశీలి ఆయన. పద్యం/కవితా/కథా రచనల్లో విఫలమై 'వచనమై పుట్టి' (పొయెట్ మాంకీ), శకలవాద (పోస్ట్ మాడర్నిస్టు) సామాజిక 'ప్రవచనాల'తో, వంచనాత్మక వచనరచనా శిల్పంతో పాఠకులను ప్రభావితం చేస్తున్న సాహితీవేత్తల డొల్లతనాన్ని బయటపెట్టేందుకు రామతీర్థ నిరంతరం కృషి చేసారు. కుల, మత, ప్రాంత, జాతి తదితర అస్తిత్వాల ఆకాంక్షలను, ఆవేదనలను అర్థం చేసుకుంటూనే, అస్తిత్వవాదం ముసుగులో సాహిత్య విలక్షతలు, వైవిధ్యతల రూపంలోని సృజనాత్మకతను కాలరాసేందుకు ప్రయత్నించిన సాహితీ పీఠాధిపతుల కుట్రలను బహిర్గతం చేసిన సాహితీ స్రష్ట అతను. తమ వ్యాపకాలను, వ్యక్తిగత విశ్వాసాలను, ఉద్వేగాలను, మహత్వ కాంక్షలను సంచలనంగా మార్చే, వ్యసనాలను స్వేచ్ఛకు ప్రతీకలుగా సరిపోల్చుతూ సాంస్కృతిక విశృంఖలతలను రెచ్చగొట్టే సాహితీ వేత్తలు, 'సాహితీ క్యాస్టింగ్ కౌచ్'ల కంటే భిన్నంగా సాహిత్యకృషిలో నిరంతరం ఆయన జ్వలిస్తుంటారు తన విమర్శలు వ్యక్తులపరంగా కాక విషయపరంగా కొనసాగేవి. కార్మికవర్గ పక్షపాత దృక్పథం లేకపోయినా ఆ పేరుతో వ్యక్తిగత ప్రయోజనాలే లక్ష్యంగా చేస్తున్న అనేకమంది అభ్యుదయ, విప్లవ రచయితలకంటే విలక్షణమైన వాడు. 'ఎన్ ఇంటెలిజెంట్ ఐడియలిస్ట్ ఈజ్ ఫార్ బెటర్ దాన్ ఏ స్టుపిడ్ మెటీరియలిస్ట్' అనే పాశ్చాత్య మేధావి మాటలు రామతీర్థ విషయంలో నిజమేననిపిస్తాయి. ఒక సాహిత్య వేత్త కృత్రిమ మేధ వంటి లోతైన వైజ్ఞానిక విషయాల పట్ల విస్తృతమైన అవగాహన కలిగి ఉండడం అత్యంత అరుదు. బహు బాషా సాహిత్యవేత్త, అనువాదకుడు, అధ్యయనశీలి అయిన రామతీర్థ సాగించిన కృషిలో అభ్యుదయ అంశను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నివాళి.



నివాళి

వెన్నెలకంటి రామారావు,
సీనియర్ పాత్రికేయులు
మొబైల్ : 9550367536

స్వయంకృత పరాభవం



విశ్లేషణ
వివైఆర్ కృష్ణారావు

2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఎన్నికలకు ముందు వచ్చిన సర్వేలు ఎన్నికల వెంటనే వచ్చిన ఎగ్జిట్ పోల్స్ చాలా వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు పేర్కొన్నప్పటికీ చాలామంది ఇంత అనూహ్యమైన విజయం వైఎస్సార్‌సీపీకి, తెలుగుదేశానికి పరాజయం ఊహించలేదు. హైదరాబాద్‌లో ఉన్న ఒక సంస్థ ఎన్నికలకు ముందు నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ ఎన్నికలలో

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ మంగళవారం
4-6-2019

అరె.. భలే ఉందే!

రుతుపవనాలు సంవత్సరానికి ఒకసారి కొత్తవానను తెస్తాయి. కాని తెర మీద మూడు నెలలకొకసారి కొత్త సౌందర్యపు వాన కురుస్తుంది. హీరోయిన్లు చమక్కుమని మెరుస్తారు. ఎవరీ అమ్మాయి అనిపిస్తారు. భలే ఉందే అని మెప్పు పొందుతారు. హీరోల తెర ఆయుష్షు పెద్దది. హీరోయిన్లది చిన్నది. అందుకే హీరోల బైక్ సీటు వెంట వెంటనే ఖాళీ అయ్యి కొత్త హీరోయిన్లకు చోటు ఇస్తుంటుంది. ఇప్పుడు మార్కెట్‌లో మెరుస్తున్న కొత్త తారల పరిచయం ఇది.

నిర్మాతలకు ఐశ్వర్య

ప్రస్తుతం తమిళంలో అరడజను సినిమాలతో ఫుల్ ఫామ్‌లో ఉన్నారు కథానాయిక ఐశ్వర్యా రాజేష్. ఐశ్వర్య మంచి నటి అని కోలీవుడ్ ఆల్రెడీ సర్టిఫికెట్ ఇచ్చేసింది. సేమ్ సర్టిఫికేట్ కోసం తెలుగు సీమకు అప్లికేషన్ పెట్టుకుని వరుస సినిమాలతో బిజీ అవుతున్నారు ఐశ్వర్యా రాజేష్. భీమినేని శ్రీనివాసరావు దర్శకత్వంలో తెరకెక్కిన 'కౌసల్య కృష్ణమూర్తి: క్రికెటర్' అనే సినిమాలో నటించారు ఐశ్వర్య. తమిళంలో ఐశ్వర్యానే ప్రధాన పాత్రలో నటించిన 'కణా' సినిమాకు ఇది తెలుగు రీమేక్. ఈ సినిమాను జూలై తొలివారంలో విడుదల చేయాలనుకుంటున్నారు. అన్నట్లు ఈ సినిమా కంటే ముందే క్రాంతిమాధవ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమాలో ఒక హీరోయిన్‌గా ఎంపికయ్యారు ఐశ్వర్య. 'మిస్ మ్యాచ్' అనే మరో తెలుగు సినిమాలోనూ నటిస్తున్నారు. ఇలా తెలుగులో కూడా ఆమె బిజీ అయిపోయారు. అన్నట్లు.. తమిళంలో 'కాక్క ముట్టై', 'కణా' తర్వాత ఐశ్వర్యకు ఫీమేల్ ఓరియంటెడ్ మూవీస్‌కి అవకాశం వస్తోంది. ఈవిడతో సినిమా తీస్తే నిర్మాతలకు ఐశ్వర్యమే అనే పేరు తెచ్చుకోగలిగారు.

మరో మలయా కుట్టి

రజనీకాంత్ 'పేట'లో త్రిష, సిమ్రాన్, మేఘా ఆకాష్ కాకుండా మాళవికా మోహనన్ కూడా నటించారు. అయితే పెద్ద స్టార్లు ఉండటం, పైగా తల్లి పాత్రలో నటించడంతో మాళవిక పేరు అంతగా చర్చకు రాలేదు. 2013లో 'పట్టమ్ పోలే' అనే మలయాళ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ తార ఆ తర్వాత మలయాళం, కన్నడ సినిమాలు కూడా చేశారు. 'బియాండ్ ది క్లౌడ్స్' అనే హిందీ చిత్రంతో బాలీవుడ్‌ను కూడా పలకరించిన మాళవిక ఇప్పుడు 'హీరో'తో స్ట్రయిట్‌గా టాలీవుడ్ గడప తొక్కబోతున్నారు. ఆనంద్ అన్నామలై దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ హీరో. బైక్ రేస్ నేపథ్యంలో ఈ చిత్రం సాగుతుంది. అన్నట్లు చెప్పడం మరిచితిమి... 'లస్ట్ స్టోరీస్' (2018), 'అంధా ధున్'(2018), 'మహర్షి' (2019) సినిమాలకు కెమెరామేన్‌గా వర్క్ చేసిన కేయు. మోహనన్ కుమార్తె మాళవిక మోహనన్. మలయాళ కుట్టీలు నిత్యామీనన్, నయనతార వంటివారు పేరు తెచ్చుకున్నట్లుగానే ఈ మలయాళీ కుట్టీ కూడా ఇక్కడ బోలెడంత పేరు తెచ్చుకుంటారనే అంచనాలు ఉన్నాయి.

శాండిల్ పరిమళం

రక్షిత, సంజన, అనుష్కా, ప్రణీత తాజాగా రష్మికా మండన్నా... ఈ కన్నడ భామలు అందరూ టాలీవుడ్ తెరపై సత్తా చాటారు. ఈ లిస్ట్‌లో తన పేరును కూడా రిజిష్టర్ చేయించుకోవాలనుకుంటున్నారు మరో శాండిల్ వుడ్ బ్యూటీ కృతీశెట్టి. 'ఉప్పెన' సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. చిరంజీవి మేనల్లుడు, హీరో సాయిధరమ్ తేజ్ తమ్ముడు వైష్ణవ్ తేజ్ ఇందులో హీరో. దర్శకుడు సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. 2009లో 'సరిగమ' అనే కన్నడ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పైకి వచ్చిన కృతీ శెట్టి 2017లో 'సెవిలి' అనే తమిళ సినిమాలో కనిపించారు. అలాగే నాని హీరోగా కె. విక్రమ్ కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గ్యాంగ్‌లీడర్' ద్వారా మరో కన్నడ బ్యూటీ ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇంతకుముందు 'ఓంధ కథ హెల్లా' అనే హారర్ బ్యాక్‌డ్రాప్ రూపొందిన కన్నడ సినిమాలో నటించారామె.

స్మాష్ గాళ్

అభిప్రాయాలను పంచుకునే వేదికైన సోషల్ మీడియా ప్రతిభ ఉన్నవారికి అవకాశాల వారధిగా కూడా మారింది. ఇలా కన్ను కొట్టి ఓవర్‌నైట్‌లో అలా స్టారై హీరోయిన్‌గా చాన్స్ దక్కించుకున్నారు ప్రియా ప్రకాశ్ వారియర్. అలాగే డబ్ స్మాష్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న మృణాళినీ రవి 'వాల్మీకి' సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో వరుణ్ తేజ్ హీరో. తమిళ హిట్ 'జిగర్తండా'కు ఇది తెలుగు రీమేక్ అని టాక్. డబ్ స్మాష్‌లో హిట్ కొట్టిన మృణాళిని వెండితెరపై కూడా హిట్ కొడతారా? లెటజ్.. వెయిట్ అండ్ సీ.

శివాని... శివాత్మిక...

అంజలి, ఈషా రెబ్బా, ప్రియాంకా జవాల్కర్.. ఇలా ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలు ఉన్నారు. ఇప్పుడు ఒకే కుటుంబంలోని ఇద్దరు తెలుగు అమ్మాయిలు హీరోయిన్లుగా తెలుగు తెరపైకి రాబోతున్నారు. వారు అక్కాచెల్లెళ్లు కూడా. ఈ పాటికే అర్థం అయ్యి ఉంటుంది. వారే రాజశేఖర్, జీవితల కుమార్తెలు శివానీ, శివాత్మిక అని. తెలుగులో రీమేక్ అవుతున్న హిందీ హిట్ '2 స్టేట్స్' ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్నారు శివాని. 'దొరసాని' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను హాయ్ చెబుతున్నారు శివాత్మిక. ఇదే సినిమా ద్వారా విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా పరిచయం కానున్నారు. ఈ తెలుగు హీరోయిన్స్ లిస్ట్‌లో ఇంకొందరు తమ పేరును ఆడియన్స్ గుర్తుపెట్టుకోవాలనే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇక ఇప్పటికే ఈ ఏడాది రిలీజైన నాగచైతన్య 'మజిలీ' సినిమాతో దివ్యాంశా కౌశిక్, 'చిత్రలహరి' సినిమాతో నివేథా పేతురాజ్, నాని 'జెర్సీ' సినిమాతో శ్రద్ధా శ్రీనాథ్ తెలుగు తెరకు పరిచయమై నటన పరీక్షలో ఆడియన్స్ చేత మంచి మార్కులు వేయించుకున్న విషయం తెలిసిందే. తెలుగు తెర ఈ ఏడాది ఇంకెంతమంది కొత్త హీరోయిన్లను పరిచయం చేస్తుందో చూద్దాం.

– ముసిమి శివాంజనేయులు

హాయ్... హాలీవుడ్

'వెలకమ్ టు టాలీవుడ్, తెలుగు చిత్రపరిశ్రమకు స్వాగతం, మీరు భలేగా ఉన్నారు'... ఇవి ఇంగ్లీష్ హీరోయిన్ డైసీ ఎడ్గర్ జోన్స్ 'ఆర్ఆర్ఆర్' సినిమాలో హీరోయిన్‌గా ఎంపికైనప్పుడు నెటిజన్లు చేసిన కామెంట్స్. కానీ కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఈ బ్యూటీ 'ఆర్ఆర్ఆర్' సినిమా నుంచి తప్పుకున్నారు. అలా ఓ హాలీవుడ్ బ్యూటీ తెలుగు తెరను మిస్ అయ్యింది. అయితే ఎడ్గర్ ప్లేస్‌లో మళ్ళీ హాలీవుడ్ బ్యూటీనే హీరోయిన్‌గా తీసుకోవాలని 'ఆర్ఆర్ఆర్' ప్రయత్నాలు చేస్తోందని వార్తలు వస్తున్నాయి. క్రాంతి మాధవ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమాలో ఒక హీరోయిన్‌గా నటిస్తున్నారు ఇంగ్లీష్ బ్యూటీ ఇసబెల్లా.

ముంబై ఫ్లయిట్ వచ్చింది... హీరోయిన్‌ను తెచ్చింది

తెలుగు వెండితెరపై బాలీవుడ్ హీరోయిన్లు చాలామంది మెరిశారు. కొందరైతే సౌత్‌లోనే సెటిలైపోయారు. అలా ఈ ఏడాది కూడా కొందరు బాలీవుడ్ భామలు తెలుగు ఇండస్ట్రీలో కథానాయికలుగా తమ ప్రస్థానాన్ని స్టార్ట్ చేయబోతున్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఫుల్ బిజీగా ఉన్న వన్నాఫ్ ది టాప్ హీరోయిన్స్ శ్రద్ధా కపూర్. ఈమె 'సాహో' సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. మరో బాలీవుడ్ బ్యూటీ ఎవెలిన్ శర్మకు ఇదే తొలి తెలుగు చిత్రం కావడం విశేషం. ఆలియా భట్ 'ఆర్ఆర్ఆర్' సినిమాతో టాలీవుడ్‌ను పలకరించబోతున్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. రామ్‌చరణ్ సరసన ఆలియా భట్ నటిస్తున్నారు. మరో హిందీ తార జరీనా ఖాన్ కూడా తెలుగు ఆడియన్స్‌కు తనను తాను పరిచయం చేసుకోబోతున్నారు. గోపీచంద్ హీరోగా తిరు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో జరీన్ ఖాన్ ఓ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో మెహరీన్ మెయిన్ హీరోయిన్. అలాగే 'ఎర్ఎక్స్ 100' ఫేమ్ కార్తికేయ హీరోగా నటిస్తున్న 'హిప్పి' సినిమా దిగంగనా సూర్యవన్షీకు హీరోయిన్‌గా టాలీవుడ్ తలుపులు తెరుచుకున్నాయి.

సుహృద్భావం

40 ఏళ్లుగా రంజాన్ ఉపవాసాలు ఉంటున్నా

దోహ ప్రవాసి
కనమర్లపూడి కోటేశ్వరరావు

రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఆచరించడం విశేషం ఏమీ కాదు. కాని నలభై ఏళ్ల క్రితం ఉద్యోగ నిమిత్తం 'దోహ'కు వెళ్లిన కోటేశ్వరరావు ఆ దేశం ఆచారాలను గౌరవించడంలో భాగంగా ఒక సుహృద్భావం కోసం రోజాను ఆచరించడం అలవాటు చేసుకున్నారు. ఆయన అనుభవాలు...

● దోహా నగరం

● ఉపవాస దీక్ష ముగిస్తున్న కోటేశ్వరరావు

'మాది నెల్లూరు ప్రాంతం. నలభై ఏళ్ల క్రితం ఖతార్ రాజధాని దోహాకు వెళ్లాను. అక్కడ వ్యాపారవేత్త అయ్యాను. ఇక్కడ కూడా వ్యాపారవేత్తగా, సినిమా ఫైనాన్షియర్‌గా ఉంటున్నాను. రెండేళ్ల క్రితం వరకు సంవత్సరంలో తొమ్మిది నెలలు అక్కడా మూడు నెలలు ఇక్కడా ఉండేవాణ్ణి. ఇప్పుడు వయసు రీత్యా ఎక్కువగా హైదరాబాద్‌లోనే ఉంటున్నాను' అన్నారాయన.

పదింతల జీతం

'నేను సి.ఏ చేసి 1980లో బెంగళూరులో ఉద్యోగం చేసేవాణ్ణి. అప్పుడు నా జీతం 1500. ఎవరో చమురు దేశాలకు వెళితే ఎక్కువ జీతం వస్తుందని చెప్పారు. ఎంత వస్తుందని ఆరా తీస్తే 20 వేలు అని తేలింది. అంటే అక్కడ రెండేళ్లు చేస్తే ఇక్కడ పదేళ్లు చేసినదానికి సమానం. అయితే సి.ఏ ఉద్యోగాలకు ముంబై నుంచి ఎక్కువ పోటీ ఉండేది. నేను ధైర్యం చేసి అప్లై చేశాను. ఒకే ఒక్క కంపెనీ పిలిచి ఉద్యోగం ఇచ్చింది. 1980లోనే దోహాకు వెళ్లాను. నా తొలి జీతం 20 వేలు'

మూసేసిన హోటళ్లు

'నేను వెళ్లిన సంవత్సరం యథావిధిగా రంజాన్ వచ్చింది. అప్పటికి నా భార్యకు వీసా రాకపోవడం వల్ల బేచిలర్‌గా ఉన్నాను. రంజాన్ మాసం రావడంతోటే అక్కడి హోటళ్లన్నీ మూతపడ్డాయి. సూర్యాస్తమయం అంటే ఇఫ్తార్ సమయం తర్వాతనే అవి తెరుచుకునేవి. హోటల్ భోజనం చేస్తున్న నాకు ఏం చేయాలో అర్థం కాలేదు. ఎవరినో అడిగితే 'రంజాన్ నెలలో ఇంతే' అన్నారు. ఆ ఉపవాసం పద్ధతి తెలుసుకుని అలా ఉండటం చాలా కష్టమనీ ముస్లింలు ఎలా ఉంటున్నారో అని అనుకున్నాను. ఒకరోజు సాయంత్రం ఆకలితో హోటల్‌కు వెళ్లాను. ఆ హోటల్‌లో అన్ని ఆహార పదార్థాలు ముందు పెట్టుకుని చాలామంది ముస్లింలు కూచుని ఉన్నారు. వాళ్లెందుకు తినకుండా వెయిట్ చేస్తున్నారని అడిగాను. ఇఫ్తార్ సమయాన్ని సూచిస్తూ సైరన్ మోగుతుందని అప్పుడు తింటారని చెప్పారు. నేను ఆ సమయం తర్వాత హోటల్‌లో అమ్మే పదార్థాల కోసం కూచుని ఉన్నాను. ఇంతలో ఒక ఎనభై ఏళ్ల ముసలాయన అక్కడకు కుంటుకుంటూ వచ్చాడు. నిండు వృద్ధుడు. కాని ఆయన కూడా ఉపవాసం ఉన్నాడు. ఇఫ్తార్ కోసం వచ్చాడు. అప్పుడు నాకు అనిపించింది... అరే ఇంత వృద్ధుడు ఉపవాసం ఉంటుంటే నేను ఎందుకు ఉండకూడదు అనుకున్నాను'

భూమిని గౌరవించడానికి

'దోహ నా సొంతభూమి కాదు. భుక్తినిచ్చిన భూమి. నాకు అన్నం పెట్టి ఆదరిస్తోంది. ఈ భూమి ఆచారాలను గౌరవించడం బాగుంటుందనిపించింది. పైగా సంవత్సరంలో ఒక ముప్పై రోజుల పాటు ఉపవాసాలు ఉండటం ఆరోగ్యానికి మంచిదని విన్నాను. అక్కడి మిత్రులను అడిగితే 'రంజాన్ పవిత్రమాసం. ఉపవాసాలు ఉండి మీ మతదైవం లేదా మీ ఇష్టదైవం ఆరాధనలో మీరుండొచ్చు' అన్నారు. అలా నేను కూడా ఉపవాసాలు ఉండటం మొదలుపెట్టాను. మొదటి రెండు రోజులు కొంచెం కష్టంగా అనిపించింది. కాని ఆ తర్వాత ఉపవాసం ఉంటున్నందుకు చాలా సంతోషంగా సంతృప్తిగా ఉంటుంది. మనసు దుర్వ్యసనాల, దురాలోచనల జోలికెళ్లదు. శాంతంగా, ప్రేమగా ఉండబుద్ధేస్తుంది'

మంచినీరు, టీ, ఖర్జూరం...

'ముస్లిం మిత్రులు ఉదయాన్నే సహర్ చేసి ఉపవాసం ఉంటారు. నేను ఇంట్లో వాళ్లను ఇబ్బంది పెట్టడం ఎందుకని టీ, మంచినీరు మాత్రమే తీసుకొని ఉపవాస దీక్ష ప్రారంభిస్తాను. సాయంత్రం ఇఫ్తార్‌ను ఖర్జూర పండ్లతో ముగిస్తాను. అలా ముప్పై రోజులు ఉండటం అలవాటైపోయింది. నేను దోహాలో ఉన్నా, ఇండియాలో ఉన్నా, అమెరికాలో ఉన్నా ఆ ముప్పై రోజులు మాత్రం ఉపవాసం తప్పక చేస్తాను. ఆ సమయంలో నా ఇష్టదైవాన్ని ధ్యానిస్తాను. ఇది నా ప్రవాస భూమికి నేను చూపించే కృతజ్ఞత. ఇండియాలో ఉన్నప్పుడు ఒక్కోసారి నా మిత్రులకు ఇది అర్థం కాదు. నేను ఉపవాస దీక్షలో ఉన్నట్టు వాళ్లకు తెలియదు కదా. చెప్పినా ఆశ్చర్యపోవచ్చు. అందుకే రంజాన్ మాసంలో ఎవరైనా భోజనానికి పిలిచినా ఏదైనా తాగమని ఆఫర్ చేసినా సున్నితంగా తిరస్కరిస్తాను. దీక్ష తప్పకుండా చూసుకుంటాను' అన్నాడాయన.

మనుషులందరూ మంచివాళ్లే

'దోహాలో నా మతాన్ని నేను ఆచరించడంలో ఏ ఇబ్బందీ పడలేదు. ఎవరి మతరీతులకూ ఎవరూ భంగం వాటిల్లజేయరు. అది ముస్లిం దేశమే అయినా ఈ మధ్యే అక్కడ ఒక చర్చ్‌కు అనుమతి ఇచ్చారని విన్నాను. ఆ దేశాలలో దేవాలయాలు, గురుద్వారాలు ఉన్నాయి. ఖతార్ సిరి సంపదల దేశం. మన దేశస్తులు ఎందరో ఉన్నారు. తెలుగువాళ్లు కూడా. సర్వ మతస్తులు సామరస్యంగా ఉన్నప్పుడు సిరి దానికదే వృద్ధి చెందుతుంది. ఎండలు భయంకరంగా కాచే ఎడారి నేలలోనే తియ్యటి ఖర్జూరాలు గుత్తులు గుత్తులుగా పండటం దైవలీల. ఆ దైవాన్ని మనసులో పెట్టుకుని సాటి మనిషి బాగు కోసం పాటు పడటమే మనం చేయాల్సిన పని. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు' అని ముగించాడాయన.

- సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

చెట్టు నీడ

ఆ పాలు వద్దనుకున్నా!

''అమ్మా ఈ రోజు మన మేక పాలివ్వలేదా? రోజులాగే ఈ రోజు పాలగ్లాసు ఇవ్వలేదేం టమ్మా?''

''నాయనా ఈ రోజు మన మేక పక్కింటి వాళ్ల చేలో పడి మేసింది. అందుకే ఈ రోజు ఆ పాలు నీకు తాగించడం కంటే నిన్ను పస్తులుంచడమే మంచిది. అక్రమంగా మన కడుపు నింపుకోవడం పాపం నాయనా''

తన కొడుకు పోషణలో ఆ తల్లి అన్నిన్ని జాగ్రత్తలు తీసుకుంది కాబట్టే ఆ అబ్బాయి పెద్దయ్యాక మనదేశ పేరుప్రఖ్యాతుల్ని ప్రపంచానికి చాటి చెప్పేంత విశ్వకవి అయ్యాడు. 'సారే జహాసే అచ్ఛా హిందుస్తా హమారా' అని ఈ రోజు మనం పాడుకుంటున్నామంటే ఆయన కలం మహత్యమే. ఈపాటికే మీకు అర్థమయ్యే ఉంటుంది ఆయనెవరో. విశ్వకవి అల్లామా ఇక్బాల్ (రహ్మాలై) మాతృమూర్తి ఇంత పవిత్ర భావాలతో పెంచి పెద్దచేసింది కాబట్టే ఆయన అంత గొప్పకవిగా ప్రపంచ ప్రసిద్ధి చెందారు. 'సారే జహాసే అచ్ఛా' గేయం లేని పాఠ్యపుస్తకమంటూ ఈ దేశంలో లేదంటే అతిశయోక్తి కాదేమో.

అక్రమ ఆర్జనను, అవినీతి సొమ్మును గురించి అక్రమంగా సంపాదించిన సంపదకంటే చావే మేలు అన్న అర్థం వచ్చేలా ఆయన కవితలు కూడా రాశారు.

– ముహమ్మద్ ముజాహిద్

సాక్షి ఫ్యామిలీ సినిమా
విజయవాడ ॥ మంగళవారం
4-6-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?

కరోనోయ్...దాచేయ్...

పల్లవి :
నువ్వంటే నాకిష్టం నీ నవ్వంటే నాకిష్టం
నువ్వంటే నాకిష్టం నా నువ్వయితే నాకిష్టం
నాలో ఆలాపన ఆగేనా ఆపినా
ఎదలో లయ వినవా ప్రియా
॥నువ్వంటే॥

చరణం : 1
చేరువా దూరమూ లేవులే
ఇష్టమైన ప్రేమలో
ఆశలే కంటిలో బాసలై ఇష్టమాయే చూపులే
కోపతాపాల తీపి శాపాల
ముద్దు మురిపాల కథ ఇష్టమే
ఎంత అదృష్టమో మన
ఇష్టమే ఇష్టమూ
॥నువ్వంటే॥

చరణం : 2
ఎగసే ఆ గువ్వల కన్నా
మెరిసే ఆ మబ్బుల కన్నా
కలిసే మనసేలే నాకిష్టం
పలికే ఈ తెలుగుల కన్నా
చిలికే ఆ తేనెల కన్నా
చిలకా గోరింకకు నువ్విష్టం
ఇష్టసఖి నువ్వై అష్టపది
పాడే అందాల పాటల్లో నీ పల్లవిష్టం
నువ్వంటే ఎంతిష్టం...
నీ ప్రేమంటే అంతిష్టం...
నేనంటే నాకిష్టం...
నాకన్నా నువ్విష్టం...

చిత్రం : నువ్వు లేక నేను లేను (2002)
రచన : వేటూరి
సంగీతం, గానం : ఆర్.పి.పట్నాయక్

కాసుకో సుడోకు

	7		2	5				6
				9			4	5
9		5		4	7		1	
		6	4				5	8
		8	9		5	1		
2	5				8	9		
	4		7	8		5		3
3	2			1				
5				3	2		7	

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3x3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

6	9	1	5	3	2	7	8	4
7	5	2	8	4	6	3	1	9
8	4	3	9	7	1	2	5	6
5	8	9	4	6	3	1	2	7
2	6	4	1	5	7	9	3	8
3	1	7	2	8	9	4	6	5
9	3	8	6	2	4	5	7	1
4	7	6	3	1	5	8	9	2
1	2	5	7	9	8	6	4	3


● నాగచైతన్య, వెంకటేశ్

శాంపిల్ వచ్చేస్తోంది

మామా అల్లుడు చిల్ అవుతున్నారు. మరి ఉన్నది కాశ్మీర్‌లో కదా. అక్కడ చల్లగా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే ఇద్దరూ వెళ్లి దాదాపు 15 రోజులైంది. మరో 15 రోజుల దాకా అక్కడే చిల్లింగ్. హాలిడే ట్రిప్ అయితే ఇన్ని రోజులు ఉండరు కదా? పని మీదే వెళ్లారు మామా అల్లుళ్లు వెంకటేశ్, నాగచైతన్య. ఈ ఇద్దరూ మామా అల్లుళ్లుగా నటిస్తున్న చిత్రం 'వెంకీమామ'. కె.ఎస్ రవీంద్ర (బాబీ) దర్శకత్వంలో సురేష్ ప్రొడక్షన్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వెంకీ సరసన పాయల్ రాజ్‌పుత్, చైతూ సరసన రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. ఆ మధ్య గోదావరి గట్టున ఉన్న ఓ పల్లెటూరిలో కీలక సన్నివేశాలు చిత్రీరించారు. ఆ తర్వాత దాదాపు నెల రోజులు కాశ్మీర్‌లో షెడ్యూల్ ప్లాన్ చేశారు. ఈ నెల 13న కాశ్మీర్ షెడ్యూల్ ముగించుకుని టీమ్ హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ 6న డా. డి. రామానాయుడు జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను రిలీజ్ చేయాలనుకుంటున్నారని తెలిసింది. సినిమాలో మామా అల్లుళ్ల సందడి ఎలా ఉండబోతోంది ఊహించుకునేలా ఈ టీజర్ ఉంటుందట.

అలా మా పెళ్లయింది

● అమితాబ్, జయా బచ్చన్

''**ఇం**కొన్ని గంటల్లో విమానం బయలుదేరుతుందనగా హడావిడిగా మా పెళ్లి జరిగింది. పెళ్లయిన వెంటనే మేం లండన్ వెళ్లాం'' అన్నారు అమితాబ్ బచ్చన్. సోమవారం అమితాబ్, జయా బచ్చన్‌ల 46 వివాహ వార్షికోత్సవం. ఈ సందర్భంగా తమ పెళ్లి నాటి విశేషాలను అమితాబ్ గుర్తు చేసుకున్నారు. 1973 జూన్ 3న వీరి పెళ్లి జరిగింది. అమితాబ్, జయ నటించిన 'జంజీర్' విడుదలై అప్పటికి దాదాపు 20 రోజులు. ఆ విషయం గురించి అమితాబ్ చెబుతూ– ''జంజీర్' విజయం సాధిస్తే లండన్ వెళ్లాలని కొంతమంది స్నేహితులం అనుకున్నాం. ఆ సినిమా ఘనవిజయం సాధించడంతో అందరం లండన్ ప్రయాణం అయ్యాం. మా నాన్న హరివన్స్ రాయ్ బచ్చన్ దగ్గర లండన్ ట్రిప్ గురించి చెబితే 'జయ కూడా మీతో వస్తోందా?' అని అడిగారు. అవునన్నాను. 'ఒకవేళ మీ ఇద్దరూ కలిసి ట్రిప్ వెళ్లాలనుకుంటే అప్పుడు పెళ్లి చేసుకుని వెళ్లండి' అన్నారు. అంతే.. అప్పటికప్పుడు మా పెళ్లి నిశ్చయమైంది. మర్నాడు రాత్రి మా లండన్ ఫ్లయిట్. పెళ్లి అనుకోగానే పురోహితులకు చెప్పారు. మా రెండు కుటుంబాలు, కొందరు సన్నిహితుల మధ్య మేం పెళ్లి చేసుకున్నాం. ఆ తర్వాత లండన్ ఫ్లయిట్ ఎక్కాం. నేను లండన్ వెళ్లడం అదే మొదటిసారి. జయకి కూడా ఫస్ట్ టైమే'' అన్నారు. పెళ్లి వేదికకు అమితాబ్ వెళ్లే ముందే సన్నగా చినుకులు పడ్డాయట. ఆ విషయం గురించి కూడా అమితాబ్ చెబుతూ – ''పెళ్లికి భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించాను. ముంబైలోని మలబార్ హిల్ దగ్గర మా పెళ్లి కోసం మంగళ్ అనే ఇంటిని అద్దెకు తీసుకున్నాం. మా ఇంటి నుంచి అక్కడికెళ్లడానికి నేను కారు ఎక్కాను. డ్రైవింగ్ సీట్‌లో కూర్చున్నాను. నా డ్రైవర్ నగేశ్ నేను డ్రైవ్ చేస్తానన్నాడు. పెళ్లికి గుర్రానికి బదులుగా ఆ కారు అనుకున్నాను. కరెక్ట్‌గా బయలుదేరే సమయానికి చినుకులు మొదలయ్యాయి. మా పక్కింటివాళ్లు 'ఇంతకన్నా మంచి శకునం ఉండదు. వెళ్లండి' అన్నారు. వెళ్లాను. కొన్ని గంటల్లో మా పెళ్లి పూర్తయింది. 'మిస్టర్ అండ్ మిసెస్' అని ప్రకటించారు'' అన్నారు.

ప్రజాస్వామ్యం అంగట్లో అమ్మే సరుకు కాదు

- ఆర్. నారాయణమూర్తి

ఆర్. నారాయణమూర్తి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మార్కెట్‌లో ప్రజాస్వామ్యం'. స్నేహచిత్ర పిక్చర్స్ పతాకంపై ఆర్. నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందించారు. ఈ చిత్రాన్ని పలువురు ప్రముఖుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు. చిత్రం చూసిన తర్వాత దర్శకుడు పూరి జగన్నాథ్ మాట్లాడుతూ– ''నా చిన్నతనం నుండి ఆర్. నారాయణమూర్తిగారి సినిమాలు చూస్తున్నాను. ఇప్పటికీ అదే పంథాలో తనదైన స్టైల్‌లో చక్కటి సందేశంతో ప్రతి సినిమాని తెరకెక్కిస్తున్నారు'' అన్నారు. ''డబ్బు కోసం ఆలోచించి మూర్తిగారు ఏ రోజూ సినిమాలు తీయలేదు' అన్నారు వీవీ వినాయక్. ''ప్రజాస్వామ్య వ్యవస్థను నోటు ఎన్ని విధాలుగా ప్రభావితం చేస్తుందో సందేశాత్మకంగా చక్కగా వివరించారు నారాయణమూర్తి'' అన్నారు పరుచూరి గోపాలకృష్ణ. ''ఎర్రసైన్యం'తో పాటు అనేక సిల్వర్ జూబ్లీ సినిమాలను నారాయణమూర్తి చేశారని, ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాటం చేస్తుంటారు''' అన్నారు దర్శకులు బి.గోపాల్. ''చిన్న సందేశాలతో సినిమాలు చేయటానికే నేను భయపడి పోతాను. అలాంటిది ఇన్నేళ్లుగా ఓ కమిట్‌మెంట్‌తో ఎక్కడా రాజీ పడకుండా సినిమాలు తీస్తున్నారు ఆయన. తాను చెప్పాలనుకున్న విషయాన్ని ధైర్యంగా ఈ సినిమాలో చూపించారు'' అన్నారు శేఖర్ కమ్ముల. ఆర్. నారాయణ మూర్తి మాట్లాడుతూ– ''వారసత్వ రాజకీయాలు, పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నాయి. పది శాతం పాలిస్తూ, తొంభై శాతం పరిపాలించబడితే ప్రజాస్వామ్యం కాదు. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం జ్యోతిబాపూలే, అంబేద్కర్ చూపించిన బాటలో పయనించాలని ఈ సినిమాలో చూపించాను. ప్రజాస్వామ్యం అంటే అంగట్లో అమ్మే సరుకు కాకుండా, దానిని కాపాడుకోవాలి అని చాటి చెప్పే చిత్రమిది'' అన్నారు. గద్దర్, ధవళ సత్యం, ఎల్బీ శ్రీరాం, గటిక విజయ్ కుమార్, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

● పూరి, బి. గోపాల్, వి.వి.వినాయక్, అనిల్, ఆర్.నారాయణమూర్తి, గోపాలకృష్ణ, కాశీ విశ్వనాథ్, శేఖర్, గద్దర్

వెరీ వెరీ సారీ

- విశ్వక్ సేన్

''**ఐ**దు కోట్లు ఖర్చు పెట్టుకుని నేను ఓ కమర్షియల్ సినిమా చేసుకోవచ్చు. కానీ, చాలా మంది ఫిల్మ్ మేకర్స్‌కు నా సినిమా ఒక మంచి లాంచింగ్ ప్యాడ్‌లా ఉండాలని 80 మంది కొత్తవాళ్లను పెట్టి, రెండేళ్లు కష్టపడి 'ఫలక్‌నుమా దాస్' సినిమా తీశాం. మా సినిమాపై నెగటివిటీని ప్రచారం చేయడానికి ఓ గ్రూప్ తయారైంది'' అన్నారు విశ్వక్ సేన్. ఆయన హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ఫలక్‌నుమా దాస్'. డి.సురేశ్‌బాబు సమర్పణలో కరాటే రాజు నిర్మించిన ఈ సినిమా గత శుక్రవారం విడుదలైంది. తన సోషల్ మీడియా అకౌంట్‌లో విశ్వక్ సేన్ పోస్ట్ చేసిన వీడియోపై, విజయవాడ ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన అంశాలపై దుమారం రేగింది. దీనిపై విశ్వక్ సేన్ హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ–

● విశ్వక్ సేన్, కరాటే రాజు

''నేను ఏ రివ్యూ రైటర్‌ని కానీ మీడియాను కానీ ఏ హీరోనీ కూడా ఏమీ అనలేదు. కానీ కొందరు పని గట్టుకుని మా సినిమాపై నెగటివ్ పబ్లిసిటీ చేస్తున్నారు. ఎంతో ఖర్చు పెట్టి వేసిన పోస్టర్స్‌ను కొందరు చించేయడం బాధ అనిపించింది నేను డబ్బులు ఎక్కువై సినిమా చేయలేదు. అందరి డబ్బూ తిరిగి ఇవ్వాలనే బాధ్యత నాకుంది. ఎవరినో ఏదో అనేసి పబ్లిసిటీ తెచ్చుకుందామనే చీప్ మెంటాలిటీ నాకు లేదు. నా సినిమాకు పదికోట్లు నష్టం వస్తుందని తెలిసినప్పుడు కంట్రోల్ తప్పి, ఒక మాట అన్నాను. దానికి వెరీ వెరీ సారీ! విజయవాడలో నేను మాట్లాడిన ఫుల్ వీడియో చూపకుండా, కట్ చేసి చూపిస్తున్నారు. అసలు నేను ప్రేక్షకులను ఎందుకు తిడతాను? ఆదివారం సెకండ్ షో కాకుండా 4.80 కోట్ల రూపాయల గ్రాస్‌ను మా సినిమా కలెక్ట్ చేసింది. ఈ వీక్‌లో విడుదలైన సినిమాలన్నింటిలో మాదే హయ్యస్ట్ గ్రాసర్. నేను ఎవరినీ హర్ట్ చేయలేదు.. ఎవరికీ సవాల్ విసరలేదు. ఎవరి ఫ్యాన్స్‌నూ ఏమీ అనలేదు. నాకు అన్నం పెట్టేదే సినిమా. అలాంటిది రివ్యూ రైటర్స్‌ను నేను ఎందుకు విమర్శిస్తాను. నిజంగా నేను వాళ్లని అన్నట్లు నిరూపిస్తే ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోతాను. రేటింగ్స్‌ని పక్కన పెడితే మా సినిమాను ప్రేక్షకులు బతికిస్తున్నారు'' అన్నారు.

అతను పడటం లేదు

● దిశా పాట్నీ

అబ్బాయిలు పడగొట్టాలి, అమ్మాయిలు పడిపోవాలి. అది ఆనవాయితి అని ఓ సినీ కవి చెప్పాడు. కానీ దీనికి విరుద్ధంగా నేనెంత పడగొట్టినా టైగర్ నాకింకా పడటం లేదంటున్నారు దిశా పటానీ. బాలీవుడ్‌లో యాక్టర్స్ టైగర్ ష్రాఫ్, దిశా పటానీ మధ్య ఏదో ఉందని వార్తలు వస్తూనే ఉన్నాయి. ఆ విషయంపై ఇద్దరూ మౌనవ్రతం వహించారు. ఇటీవల కొంచెం మాట్లాడుతున్నారు. టైగర్‌తో ఉన్న అనుబంధం గురించి దిశా పటానీ ఓ సందర్భంలో మాట్లాడుతూ – ''నీ కోసం, జిమ్నాస్టిక్స్ నేర్చుకున్నాను, బ్యాక్ ఫ్లిప్ చేశాను అని చెప్పినప్పటికి తను ఇంప్రెస్ కావడం లేదు. ఇంకేం చేయాలి? తను చాలా స్లో. మేం కేవలం ఫ్రెండ్స్‌లా కాకుండా మా రిలేషన్‌షిప్ పెరగాలని కోరుకుంటున్నాను. నా శక్తి మేరకు ఇంప్రెస్ చేస్తున్నాను, తను మాత్రం పడటం లేదు'' అని పేర్కొన్నారు. సినిమాల విషయానికి వస్తే దిశా కీలక పాత్రలో నటించిన సల్మాన్ ఖాన్ 'భారత్' జూన్ 5న రిలీజ్.

అవన్నీ కథలో భాగమే

● లైజాల్ షో

'భలే భలే మగాడివోయ్', 'నేను లోకల్', 'మహానుభావుడు', 'శైలజారెడ్డి అల్లుడు'తో సినిమాటోగ్రాఫర్‌గా నిజార్ షఫీ మంచి పేరు తెచ్చుకున్నారు. 'సెవెన్' చిత్రం ద్వారా ఆయన దర్శకుడిగా మారారు. హవీష్ హీరోగా రమేష్ వర్మ ప్రొడక్షన్‌లో రమేష్ వర్మ నిర్మించారు. రెజీనా, నందితా శ్వేత, అనీషా ఆంబ్రోస్, త్రిధా చౌదరి, అదితీ ఆర్య, పూజితా పొన్నాడ హీరోయిన్లు. ఈ 5న చిత్రం విడుదల కానున్న సందర్భంగా నిజార్ షఫీ మాట్లాడుతూ – ''ఎంజీఆర్ గవర్నమెంట్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లో డిప్లొమా ఇన్ సినిమాటోగ్రఫీ చేశా. కోర్స్ పూర్తయిన తర్వాత శక్తి శరవణన్‌గారి దగ్గర 'సరోజ', తెలుగులో 'గ్యాంబ్లర్'గా విడుదలైన అజిత్ సినిమాలకు అసిస్టెంట్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశా. రజనీకాంత్ గారి 'రోబో'కి సినిమాటోగ్రాఫర్ రత్నవేలు గారి దగ్గర అసిస్టెంట్‌గా చేశా. ఒక రోజు హవీష్ ఫోన్ చేసి, 'మంచి లైన్ విన్నాను. డైరెక్షన్ చేస్తారా?' అని అడిగారు. నాకు స్టోరీ లైన్ నచ్చింది. రమేష్ వర్మగారితో కలిసి డెవలప్ చేశాం. మంచి స్టోరీ లైన్, ఎందుకు ఈ సినిమా మిస్ చేసుకోవాలని దర్శకుడిగా ఓకే చెప్పేశా. ఇదొక రొమాంటిక్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్. సినిమాలో లిప్ కిస్సుల ఐడియా నాదే. కథలో భాగంగా ఉంటాయి. నటుడిగా ముద్దు సన్నివేశాలు చేయడానికి హవీష్ కొంచెం ఆలోచించి ఉండొచ్చు. కానీ, దర్శకుడిగా సెట్‌లో నాకు కావలసిన సన్నివేశాలు చేయించుకున్నాను. ప్రస్తుతం సినిమాటోగ్రాఫర్‌గా కొన్ని సినిమాలు కమిట్ అయ్యాను. దర్శకుడిగా రెండు స్టోరీ లైన్స్ అనుకున్నాను'' అన్నారు.

● సమంత

బాలీవుడ్‌కి బేబీ

బేబీ బాలీవుడ్‌కి వెళ్లనుంది. ఇక్కడ సమంత ఫొటో ఉంది కాబట్టి ఆమె హిందీ తెరకు పరిచయం కాబోతున్నారని అనుకుంటున్నారా? అదేం కాదు.. సమంత నటించిన తాజా చిత్రం 'ఓ బేబీ' హిందీలో రీమేక్ కానుంది. కొరియన్ మూవీ 'మిస్ గ్రానీ' ఆధారంగా బి. నందినీరెడ్డి దర్శకత్వం ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సురేష్ ప్రొడక్షన్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, గురు ఫిల్మ్స్, క్రాస్ పిక్చర్స్ సంస్థలు నిర్మించాయి, సమంత, నాగశౌర్య, లక్ష్మీ, రావు రమేశ్, రాజేంద్ర ప్రసాద్ కీలకపాత్రలు చేసిన ఈ చిత్రం ఈ 5న విడుదల కానుంది. 'ఓ బేబీ'ని హిందీలో నిర్మించాలనుకుంటున్నట్లు సోమవారం ప్రకటించారు. అక్కడి ఓ ప్రముఖ హీరోయిన్‌తో ఈ చిత్రాన్ని నిర్మించడానికి నిర్మాత డి. సురేష్‌బాబు బాలీవుడ్‌కి చెందిన ఓ నిర్మాణ సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నారు.

● అడివి శేష్

శేష్ ఎవరు?

అడివి శేష్, పీవీపీ కాంబినేషన్‌లో వచ్చిన 'క్షణం' సినిమా ఎంత పెద్ద హిట్టో తెలిసిందే. ఇప్పుడు ఈ కాంబినేషన్‌లో మరో చిత్రం రూపొందుతోంది. ఆ చిత్రానికి 'ఎవరు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. వెంకట్ రామ్‌జీ దర్శకత్వంలో పెరల్ వి.పొట్లూరి, పరమ్ వి. పొట్లూరి, కెవిన్ అన్నె నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో శేష్‌కి జోడీగా రెజీనా నటిస్తుండగా, నవీన్ చంద్ర ఓ కీలక పాత్ర చేస్తున్నారు. ''థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతోన్న చిత్రమిది. ఆగస్ట్ 23న సినిమాని రిలీజ్ చేయాలనుకుంటున్నాం'' అన్నారు నిర్మాతలు. ఈ చిత్రానికి కెమెరా: వంశీ పచ్చిపులుసు, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

● సల్మాన్ ఖాన్

ముద్దంటే చేదే!

'ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు అసౌకర్యంగా ఉంటుంది'' అంటున్నారు సల్మాన్ ఖాన్. ఆయన హీరోగా, కత్రినాకైఫ్, దిశా పటానీ హీరోయిన్లుగా రూపొందిన 'భారత్' ఈ నెల 5న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా సినిమా ప్రమోషన్‌లో పాల్గొన్న సల్మాన్‌ను 'మీరు ముద్దు సీన్లలో ఎందుకు నటించరు?' అని అడిగిన మీడియాతో– ''ఇప్పుడు ట్రెండ్ మారింది. లిప్ లాక్, రొమాంటిక్ సన్నివేశాలను సాధారణంగా తీసుకుంటున్నారు. అయినప్పటికీ అలాంటి సన్నివేశాలు నాకు అసౌకర్యంగా అనిపిస్తాయి. మనం ఫ్యామిలీతో సినిమా చూస్తున్నప్పుడు ముద్దు సీన్ వస్తే కాస్త ఇబ్బందిగా ఉంటుంది. నా సినిమా అంటే మొత్తం కలిసి చూసేలా ఉండాలి. రొమాంటిక్ సీన్లలో చేయమని కొందరు దర్శకులు అడిగితే కుదరదని చెప్పేశా. 'మైనే ప్యార్ కియా' (1989) సినిమాలో వచ్చిన రొమాంటిక్ సన్నివేశాలు నేను నేరుగా చేసినవి కావు. ఆ టైమ్‌లోనే అలాంటి సీన్లు చేయలేదు.. ఇప్పుడెందుకు ఒప్పుకుంటా?'' అన్నారు.

సాక్షి సాగుబడి
విజయవాడ
మంగళవారం 4-6-2019

వినియోగదారులకు విత్తనం ఆహారం.
శాస్త్రవేత్తలకు విత్తనమొక జన్యు వనరు.
వ్యాపారులకు అదొక లాభార్జన సాధనం.
అన్నదాతలకు విత్తనమే సర్వస్వం.
అదే జీవం, జీవితం!

రోహిణి కార్తె - జూన్ 7 వరకు, మృగశిర కార్తె - జూన్ 8 నుంచి

బోర్ రీచార్జ్‌తో నీటి భద్రత



నీటిచుక్క కరువైన కష్టకాలంలో జీవనాధారమైన పంటలు, తోటలు, పశువులు, చిన్న జీవాలు విలవిల్లాడుతుంటే రైతు మనసు ఎంతగా తల్లడిల్లుతుందో చెప్పలేం. అటువంటప్పుడు బోర్లు కూడా ఎండిపోతే ఆ బాధ వర్ణనాతీతం. అయితే, బోర్లు ఎండిపోకుండా చూసుకునే ఒక ఉపాయం ఉంది. బోరు బావి చుట్టూ ఇంకుడుగుంత నిర్మించుకుని.. వాన నీటిని ముందు చూపుతో భూమి లోపలకు ఇంకింపజేసుకుంటే.. ఎండాకాలంలోనూ నీటికి కొదవ ఉండదు. అలా పచ్చగా అలరారుతున్న రైతన్నల విజయ గాథలు ఈ వారం ప్రత్యేకం..

బోరు చుట్టూ ఇంకుడు గుంత నిర్మించేదెలా?

బోరు బావి చుట్టూ వాన నీటి ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి సంబంధించి ఈ రంగంలో అనుభవజ్ఞులైన భూగర్భ జల నిపుణులు, వాటర్ అండ్ లైవ్‌లీహుడ్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. వి. రామమోహన్ అందించిన సాంకేతిక సమాచారం ఇది.

- బోరు బావి చుట్టూ 10 అడుగుల వెడల్పు, 10 అడుగుల పొడవు, 10 అడుగుల లోతున (10×10×10 అడుగులు) గుంత తవ్వాలి.
- ప్లాస్టిక్ కేసింగ్ పైపు నాణ్యతను సరిచూసుకోవాలి. అది పాడైతే కొత్త పీవీసీ పైపు వేసుకోవాలి. దాని అడుగు భాగాన ఐరన్ క్లాంప్‌ను అమర్చి కేసింగ్ పట్టు సడలిపోకుండా జాగ్రత్తపడాలి.
- కేసింగ్ పైపునకు 1.2 మీటర్ల ఎత్తున అన్ని వైపులా.. నిలువుగా 3-4 అంగుళాల పొడవున.. ఎగుడుదిగుడుగా గాట్లు (స్లాట్స్)గా కత్తిరించాలి.
- గుంతను నాలుగు దొంతర్లలో వివిధ సైజుల రాళ్లతో నింపి, పైపొరగా ఇసుక వేయాలి. అడుగు ఎత్తు నుంచి ఆరు అడుగుల ఎత్తు వరకు 30-40 సెంటీ మీటర్ల వ్యాసార్థం కలిగిన రాళ్లను వేయాలి. వాటి పైన ఒక అడుగు మందాన 15-20 సెంటీ మీటర్ల సైజు రాళ్లను పేర్చాలి.
- ఆపైన ఒకటిన్నర అడుగు మందాన 7,5 సెంటీ మీటర్ల సైజు చిన్న రాళ్లను పేర్చాలి.
- ఆ పైన హెచ్.డి.పి.ఇ. 1 ఎం.ఎం. బెజ్జాలున్న నెట్‌ను పరిచి, దానిపై 1 అడుగు మందాన ముతక ఇసుకను పోయాలి.
- చెత్తా చెదారాన్ని భూమి పైనే వడకట్టి స్వచ్ఛమైన వర్షపు నీటి వరదను బోరులోకి అతి తక్కువ సమయంలో ఇంకింపజేయడానికి ఇది ఉపయోగపడుతుంది.
- బోరు చుట్టూ ఇటుకలు, సిమెంట్‌తో అడుగు భూమి లోపలకు, అడుగు పైకి ఉండాలా పిట్ట గోడను నిర్మించాలి.
- ప్రతి ఏడాదీ పైన 2 నుంచి 3 అంగుళాల మేరకు ఉన్న ఇసుకను తొలగించి, కొత్త ఇసుక నింపాలి. వర్షపు నీరు త్వరగా ఇంకడానికి కొత్త ఇసుక దోహద పడుతుంది.
- ఈ గుంత వైపు ఎగువ నుంచి వర్షపు నీరు వచ్చేలా చిన్న మట్టి కాలువను ఏర్పాడు చేసుకోవడం ముఖ్యం. దీని నిర్మాణానికి రూ. 25 వేల నుంచి 35 వేలు ఖర్చవుతుంది.
- ఎండిపోయిన వ్యవసాయ బావుల్లోకి నీటిని మళ్లించడానికికైతే రూ. 5 వేలు ఖర్చు చేస్తే చాలు. పాడుపడిన నేల బావుల్లోకి నీటిని ఇంకింపజేస్తే అక్కడి నుంచి 200 మీటర్ల పరిధిలో భూగర్భ జలాలు బాగా పెరుగుతాయి.



బోర్లన్నీ వాన నీటి రీచార్జ్‌కు పనికొస్తాయా?

రైతుల పొలాల్లో ఉండే.. ప్రస్తుతం తక్కువ నీరు పోస్తున్న బోర్లు లేదా గతంలో నీరుండి ఇప్పుడు ఎండిపోయిన బోర్లు లేదా బోరు వేసినప్పుడే ఫెయిలై నీరు రాని బోర్లను సయితం వాన నీటిని ఇంకింపజేయడానికి ఉపయోగించుకోవచ్చు. అయితే, రీచార్జ్ పిట్‌ను నిర్మించబోయే ముందు ఒక పరీక్ష ద్వారా ఆ బోరు ఉపయోగపడుతుందా లేదా అన్నది తెలుసుకోవచ్చు అని వాటర్ అండ్ లైవ్‌లీహుడ్స్ ఫౌండేషన్ నిపుణుడు ఆర్. వి. రామమోహన్ అంటున్నారు. 5 వేల లీటర్ల నీటిని ట్యాంకర్‌తో తెచ్చి ఏ బోరును పరీక్షించదలిచామో ఆ బోరు లోపలికి పోయాలి. నీరు సజావుగా లోపలికి వెళ్తే సరే. నీరు లోపలికి వెళ్లకుండా బయటకు వచ్చేశాయంటే ఆ బోరు చుట్టూ వాన నీటి రీచార్జ్ పిట్‌ను నిర్మించినా ప్రయోజనం ఉండదని గ్రహించాలి. 30% బోర్‌వెల్స్ ఈ పరీక్షలో ఫెయిలవుతూ ఉంటాయి. ఈ పరీక్షలో నెగ్గిన బోరు చుట్టూ 10 అడుగుల లోతు, 10 అడుగుల వెడల్పు, 10 అడుగుల పొడవున రాళ్లు, కంకర, ఇసుకతో వాన నీటి ఇంకుడు గుంతను నిర్మించుకుంటే రైతుకు సాగు నీటి భద్రత కలుగుతుంది.

వాడుకలో లేని బోర్లకు రీచార్జ్ గుంతలు మేలు!

ఎంతో కొంత నీరు వస్తున్న బోర్ల చుట్టూ తవ్వి వాన నీటి ఇంకుడు గుంత నిర్మించడం కన్నా.. నీరు పడని లేదా నీరు ఎండిపోయి నిరుపయోగంగా ఉన్న బోర్ల చుట్టూ వాన నీటి ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ఉత్తమం. వాడుకలో లేనివి ఎన్ని బోర్లున్నా వాటి చుట్టూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవచ్చు. సాధారణంగా వాడుకలో లేని బోర్లకే మూత లేకపోవడం సమస్య ఉంటుంది. వాటిల్లోనే ప్రమాదవశాత్తూ పిల్లలు పడే ప్రమాదం ఉంటుంది. ఇంకుడు గుంతలు నిర్మించి, మూత పెట్టేస్తే ఆ బాధ కూడా ఉండదు.

5 ఎకరాల్లో మామిడి తోటకు, 14 పాడి ఆవులకు నీటి కొరత లేదు!

నాకు 11 ఎకరాల భూమి ఉంది. నాలుగు బోర్లున్నాయి. అయినా ఎండాకాలంలో ఏప్రిల్, మే నెలల్లో పశువులకు కాదుగదా కనీసం తాగడానికి కూడా నీళ్లు ఉండేవి కాదు. అటువంటి పరిస్థితుల్లో 2016 మేలో అప్పట్లో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థకు చెందిన రామోహన్ సాంకేతిక తోడ్పాటుతో ఒక బోరు చుట్టూ వాన నీటిని ఇంకించే గుంతను నిర్మించుకున్నాను. ఈ బోరు 480 అడుగుల లోతు ఉంటుంది. అప్పటి నుంచీ మిగతా 3 బోర్లు ఎండిపోయినా ఇది ఎండిపోవడం లేదు. కరువు పరిస్థితులున్నా ఇప్పుడు కూడా 14 దేశీ ఆవులకు, ఎకరంలో పశువుల మేతకు, 5 ఎకరాల్లో మామిడి తోటకు నీటి కొరత లేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 1.25 ఇంచుల నీరు పోస్తోంది. రోజుకు 50 లీటర్ల సేంద్రియ దేశీ ఆవు పాలు హైదరాబాద్ నగరంలో డోర్ డెలివరీ చేస్తూ మంచి ఆదాయం గడిస్తున్నాను. దీనంతటికీ బోరు రీచార్జ్ ద్వారా లభించిన నీటి భద్రతే మూల కారణం. ఇది తెలుసుకున్న తోటి రైతులు ముగ్గురు తమ బోర్లకు దగ్గర్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు తవ్వించుకున్నారు. బోర్ రీచార్జ్ గుంతల నిర్మాణంలో రైతులకు తోడ్పాటునందిస్తా.

– చల్లా పవన్‌రెడ్డి
(98484 70909), చెల్లంపల్లె, కడ్తాల్ మండలం, రంగారెడ్డి జిల్లా

'బోర్ రీచార్జ్ చెయ్యకపోతే ఆవులు అమ్ముకోవాల్సి వచ్చేది'

నాకు 8 ఎకరాల భూమి ఉంది. రెండు బోర్లు, రెండు బావులు ఉన్నాయి. 4 ఎకరాల్లో మామిడి తోట ఉంది. మిగతా పొలంలో వరి, మొక్కజొన్న సాగు చేస్తుంటా. 5 పాడి ఆవులున్నాయి. ఎండాకాలం బోర్లు, బావులు ఎండిపోయి పశువులకు కూడా నీళ్లు చాలని పరిస్థితుల్లో 2017 మేలో ఒక బోరు చుట్టూ వాన నీటిని భూమిలోపలికి ఇంకింపజేసే గుంత కట్టుకున్నాం. సహాయ స్వచ్ఛంద సంస్థ ద్వారా నాబార్డు నిధులతో ఏజీఎం రవిబాబు శ్రద్ధ తీసుకొని గొల్లకుంట, కట్కూరు పంచాయతీల్లో 25 మంది రైతులకు బోర్ల రీచార్జ్ పిట్‌లు నిర్మించారు. అప్పటి నుంచీ ఎండాకాలంలో కూడా మాకు నీటి కొరత లేదు. ఇప్పుడు మా బోరు గంటసేపు 2 ఇంచ్‌లు, తర్వాత ఆగి ఆగి పోస్తున్నది. 15 కుంటల్లో పచ్చి మేత సాగు చేస్తున్నాను. రోజుకు 20-25 లీటర్ల ఆవు పాలు అమ్ముతున్నా. రీచార్జ్ గుంత కట్టడానికి ముందు 4 వేల లీటర్ల ట్యాంకరు తెచ్చి మా బోరులోకి పోసి చూశారు. పది నిమిషాల్లోనే నీరు కిందికి దిగిపోయింది. సక్సెస్ అవుతుందని నిర్ధారించుకున్న తర్వాత గుంత తీసి రాళ్లు, కంకర, ఇసుక వేసి పక్కా కట్టాం. ఒర్రె పారేటప్పుడు మా బోరు రీచార్జ్ అవుతూ ఉంటుంది. కాబట్టి ఎండాకాలంలోనూ నీటికి ఇబ్బంది లేదు. ఇప్పుడు చాలా బోర్లు ఎండిపోయాయి. మేం రీచార్జ్ చేసుకొని ఉండకపోతే నీళ్లు లేక అవులను అమ్ముకోవాల్సి వచ్చేది. బోర్ రీచార్జ్ చేసుకుంటే రైతులకు చాలా ఉపయోగం.

– కాసబోయిన శ్రీనివాస్
(98493 11331), గొల్లకుంట, అక్కన్నపేట మండలం, సిద్ధిపేట జిల్లా

ఏడాదికోసారి మట్టిని తొలగించాలి!

బోరు రీచార్జ్ ఇంకుడు గుంతపైన మెష్‌ను (బొమ్మలో చూపిన విధంగా), దానిపై ఇసుకను తప్పనిసరిగా పరచాలి. లేదంటే రాళ్ల మధ్య ఖాళీల్లో ఇసుక చేరిపోయి, నీరు భూమిలోకి ఇంకడం మందగిస్తుంది. ఏడాదికి ఒకసారి మెష్‌పైన పేరుకున్న మట్టిని తొలగించుకుంటూ, మెష్ చిరిగిపోతే మార్చుకుంటే.. చాలా ఏళ్లపాటు బోరు రీచార్జ్ గుంత ద్వారా వాన నీటిని సమర్థవంతంగా భూగర్భంలోకి ఇంకింపజేసుకొని నీటి కొరతను అధిగమించవచ్చు. నాలుగు లేదా ఐదేళ్లకొకసారి ఇసుకను, మెష్‌ను తొలగించి.. శుభ్రం చేసిన మెష్‌ను పరచి.. దానిపై కొత్త ఇసుకను అడుగు మందాన నింపాలి.

50% వాన నీటిని ఇంకింపజేసుకోవచ్చు

కరువు పరిస్థితుల్లో కూడా రైతులకు సాగు నీటి భద్రత కావాలంటే బోరు బావులను వర్షపు నీటితో రీచార్జ్ చేసుకోవడం అవసరమని అందరూ గ్రహించాలి. బోరు చుట్టూ రీచార్జ్ గుంతలు తవ్వించుకుంటే భూగర్భ జలమట్టం పెరుగుతుంది, బోరు త్వరగా ఎండిపోకుండా ఉంటుంది. వరదగా పారే వర్షపు నీటిలో 40-50% వరకు వర్షం పడిన ఒకటి, రెండు గంటల్లోనే బోరున్న చోటే బోరు రీచార్జ్ గుంతల ద్వారా భూమి లోపలికి ఇంకింప జేసుకోవచ్చు. వాటర్ షెడ్ పథకాల ద్వారా వర్షపు నీటిలో మహా అయితే 15% నీరు మాత్రమే భూమిలోకి ఇంకి చగలుగుతాం. బోరు రీచార్జ్ గుంతను రైతులే సొంత ఖర్చుతో నిర్మించుకుంటే రూ. 25 వేల నుంచి 35 వేల వరకు ఖర్చవుతుంది.

బోరు రీచార్జ్ గుంత నిర్మాణానికి అవసరమయ్యే కూలీలను ఉపాధి హామీ పథకం ద్వారా సమకూర్చే అవకాశాన్ని ఏళ్ల క్రితమే ప్రభుత్వం కల్పించింది. రాళ్లు, ఇసుక, మెష్ వంటి ఖర్చులు రైతులు భరిస్తే సగం ధరకే బోరు రీచార్జ్ గుంతను ఉపాధి పథకంలో నిర్మించుకోవచ్చు. ఉపాధి హామీ పథకంలో క్షేత్ర స్థాయి సిబ్బందికి ఈ పథకంపై అవగాహన కల్పించడానికి కృషి జరిగితే రైతులకు మేలు జరుగుతుంది.

– ఆర్. వి. రామమోహన్
(wlfoundation@outlook.com)
భూగర్భ జల నిపుణులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వాటర్ అండ్ లైవ్‌లీహుడ్స్ ఫౌండేషన్, సికింద్రాబాద్

వేసవిలో కూడా పుష్కలంగా నీరు

- బోరు రీచార్జ్‌తో రెండు పంటలకు నీరు

కట్ల రమేష్

వేసవి కాలంలో బోర్లన్నీ ఎండిపోతే రైతు పొలంలో బోరు మాత్రం ఆగకుండా 24 గంటలు నీరు అందిస్తున్నది. వాన నీటిని బోరుకు రీచార్జ్ చేయడమే దీనికి కారణం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన కట్ల రమేష్ అనే రైతు రెండేళ్ల క్రితం తన పొలంలో బోరు వేశాడు. వర్షం నీరు పొలం దాటి పోకుండా బోర్వెల్ దగ్గరే భూమిలోకి ఇంకేలా గుంతను నిర్మించుకున్నాడు. అప్పటి ఎంపీడీఓ పవన్‌కుమార్ ప్రోత్సాహంతో రమేష్ చేసిన ఈ పని వల్ల ఎంతో వేసవిలోనూ సాగు నీటికి ఇబ్బంది లేదు. గత రెండు సంవత్సరాలుగా నీటికి ఇబ్బంది లేకపోవడంతో రెండు పంటలు పండిస్తున్నట్లు కట్ల రమేష్ (995 90 06181) తెలిపారు.

– లక్ష్మణ్,
సాక్షి, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా

బోర్ వెల్ రీచార్జ్ సులభమైన పద్ధతి

రామలింగారెడ్డి

రామలింగారెడ్డి(94900 29375)అనే రైతు కోటంక గ్రామంలో 9 ఎకరాల్లో పండ్ల తోటలు, కాయగూర పంటలు సాగు చేస్తున్నారు. 1990లో తమ పొలంలో తొలి బోరు వేశారు. బోరులో నీరు పడడంతో ఆశతో పండ్ల తోటలు సాగు చేశారు. రెండేళ్ల తరువాత ఆ బోరు ఎండిపోయింది. మళ్లీ ఒక బోరు వేశారు. వర్షాభావం వల్ల ఆ బోరు కూడా నీరు తగ్గిపోయింది. గత్యంతరం లేక పంటను కాపాడుకోవడానికి రూ. లక్షలు అప్పులు చేసి మరో రెండు బోర్లు వేశారు. వాటిలో అర కొరగా నీరు పడడంతో ఆ నీటితోనే తమకు ఉన్న 3 ఎకరాల్లో 500 చీనీ చెట్లు, ఇతర పొలంలో వేరుశనగ, కూరగాయల పంట సాగు చేస్తున్నారు. గ్రామంలో పంటలు పండిస్తూ సత్పాలితాలు సాధిస్తున్న సమయంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భజలాలు అడుగంటి పోయి బోర్లలో నీరు ఉన్న పళంగా తగ్గిపోయాయి. ఈ సమయంలో గ్రామంలో రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ఎండిపోయిన బోర్లు, బావులకు రీఛార్జ్ చేస్తామని రైతులతో చెప్పారు. 2014-15లో ఎండిపోయిన రెండు బోర్లకు రీచార్జ్ గుంతను కట్టించారు. వర్షాలకు బోర్లలో నీటి మట్టం పెరిగింది. సంతోషంతో మళ్లీ పండ్ల తోటలతో పాటు వేరుశనగ, కాయగూరలు, ఆముదం, టమోటా, జొన్న పంటలు సాగు చేశారు. వేరుశనగ 4 ఎకరాల్లో సాగు చేయగా 80 బస్తాలయ్యాయి. కరువు సమయంలో కూడా ఆముదం పంటకు రూ. లక్ష ఆదాయం వచ్చింది. టమోటా దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టపోయారు. పంటలతోపాటు పశువుల మేత కూడా పండించుకొని పాడి పశువులను పోషించుకుంటూ ఆదాయం గడిస్తున్నారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత అధికమవడం వల్ల బోర్లలో కొంత వరకు నీరు తగ్గడంతో చీనీ తోట మాత్రమే సాగులో ఉంది. పంట ఆశాజనకంగా ఉంది. కరువులోనూ నీటికి బాధ లేకుండా చూసుకోవడానికి బోరు రీచార్జ్ పద్ధతి చాలా సులువైన మార్గం అని రామలింగారెడ్డి అనుభవంతో సంతోషంగా చెబుతున్నారు.

– ఆంజనేయులు,
సాక్షి, గార్లదిన్నె, అనంతపురం జిల్లా

వేసవిలోనూ బోరు ఎండదు

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో ఎక్కలూరి తాతిరెడ్డి చాలా ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. 13 ఎకరాల్లో 1500 చీనీ(బత్తాయి) చెట్లు నాటారు. సాగు నీటి కోసం వేసిన తొలి బోరులో ఒక ఇంచు (అంగుళం) నీరు పడ్డాయి. కొన్నాళ్లకు బోరు ఎండిపోతే మరో బోరు వేశారు. అందులో కొద్ది నీరు వచ్చింది. కొన్నాళ్లలోనే అది కూడా వట్టిపోయింది. ఇలా.. రూ. లక్షలు ఖర్చుపెట్టి 1995 నుంచి తన పొలంలో దాదాపు 10 బోర్లు వేశారు. అయినా ఫలితం లేదు. బోరులో అర కొరగా వచ్చే నీటితోనే చీనీ తోట తడి ఇచ్చేవారు. ఆ తరుణంలో రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక, సాంకేతిక సాయంతో ఎండిపోయిన బోరు వద్ద 2016లో వాన నీటి రీచార్జ్ గుంతను నిర్మించారు. చీనీ తోటలో నుంచి పారే వర్షపు నీరు ఈ బోరు దగ్గర భూమిలోకి ఇంకుతుండేది. ఆ తర్వాత ఆ బోరు పక్కనే జేసీబీతో ఫారమ్ పాండ్ (గుంత) తవ్వారు. అప్పుడు వర్షాలు పడటంతో నెలన్నర రోజుల్లోనే వాన నీరు భూమిలోకి పుష్కలంగా ఇంకి.. బోరులో నీటి మట్టం పెరిగింది. దీంతో కరువు పరిస్థితులున్నప్పటికీ, వేసవిలోనూ గత మూడేళ్లుగా బోర్లలో నీరు ఎండిపోలేదు. ఏనాడూ తోట నీరు లేక ఎండిపోలేదు. చీనీ కాయల దిగుబడి తగ్గలేదు. బోరుకు రీచార్జ్ గుంతతోపాటు ఫారమ్ పాండ్ తవ్విన తర్వాత ప్రతి యేటా ముఖ్యంగా కరువులో కూడా తాతిరెడ్డి నిశ్చింతగా చీనీ పంటను సాగు చేసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఎండలు మండిన ఈ వేసవిలోనూ 13 ఎకరాల్లో చీనీ పంట నీటి కొరత లేకుండా పచ్చగా అలరారుతూ ఉండడం విశేషం.

కరువు వల్ల మా వూళ్లో చీనీ తోటలు ఎండిపోతున్నాయి. ట్యాంకర్లతో నీరు తెచ్చి కొందరు రైతులు తోటలు నిలబెట్టుకుంటున్నారు. ఆరు నెలల క్రితం వర్షం పడింది. నేను వాననీటితో బోరు రీచార్జ్ చేసుకున్నందు వల్ల భూమిలోకి నీరు ఇంకింది. ఇప్పుడు కూడా 2 బోర్లలో రెండించుల నీరుంది. రోజుకు 400-500 చీనీ చెట్లకు నీరు పెట్టుకుంటున్నాను. పదునయ్యే వాన పడినా సరే బోరు రీచార్జ్ అవుతుంది. పొలంలో అన్ని బోర్లకూ రీచార్జ్ చేయలేం. డౌన్‌లో ఉండే బోర్లకే వీలవుతుంది. ముందు ట్యాంకరుతో నీరు తెచ్చి బోరులో పోసి, నీరంతా లోపలికి పోతున్నదీ లేనిదీ చూసుకోవాలి. తర్వాత మిషన్‌తో నీటిమట్టం ఎంత పెరిగిందో చూడాలి. అంతా బాగున్నదనుకున్న తర్వాతే ఆ బోరు దగ్గర రీచార్జ్ గుంత నిర్మించుకోవాలి. నా పొలంలో వాలులో ఉన్న ఒక బోరులో మోటారు ఇరుక్కుపోయి నిరుపయోగంగా ఉంది. దానికి రీచార్జ్ గుంత కట్టించాను. దగ్గర్లోని 2 బోర్లలో నీటి మట్టం బాగా పెరిగింది. ఆ నీళ్లే ఇప్పుడు ఆదుకుంటున్నాయి. దూరంగా ఉన్న పొలానికి కూడా పైపులైన్ ద్వారా నీళ్లు ఇస్తున్నాను.

– ఎక్కలూరి తాతిరెడ్డి
(94405 14215), కోటంకి, గార్లదిన్నె మండలం, అనంతపురం జిల్లా

బోర్ రీచార్జ్ పిట్ నిర్మాణానికి రూ. 35 వేల వరకు ఖర్చు

బోర్ రీచార్జ్ పిట్ నిర్మించుకోవడం వల్ల బోర్లు ఎండాకాలంలోనూ ఎండిపోకుండా ఉంటాయి. కరువు పరిస్థితుల్లో కూడా పశువులకు సరిపడా నీటి నైనా బోర్లు పోస్తూనే ఉంటాయి. ఇప్పటి వరకు 200 బోర్లకు రీచార్జ్ పిట్లు కట్టించిన అనుభవం నాకుంది. బోరు రీచార్జ్ పిట్ నిర్మించడానికి 5 ట్రాక్టర్ ట్రిప్పుల రాళ్లు, 2 ట్రిప్పుల కంకర, 2 ట్రిప్పుల ఇసుక అవసరమవుతుంది. సగటున రూ. 25 వేల నుంచి 35 వేల వరకు ఖర్చు వస్తుంది. కొన్ని భూముల్లో గుంత తవ్వేటప్పుడే అవసరమైన రాళ్లలో సగం దొరుకుతాయి. కొందరు రైతులు కూలీలను పెట్టకుండా తామే పని చేసుకుంటారు. అలాంటప్పుడు ఖర్చు తగ్గుతుంది.

– కామిడి సురేందర్‌రెడ్డి
(99517 93862), వనపర్తి, లింగాల ఘనపూర్ మండలం, జనగామ జిల్లా

'వాన లేకపోయినా బోరు ఎండలేదు'

మాకు 4.27 ఎకరాల భూమి ఉంది. రెండు బోర్లున్నాయి. ఎండాకాలంలో బోర్లు ఎండిపోయి చాలా ఇబ్బంది అవుతుండేది. నీటి సమస్యను అధిగమించడానికి ఏమి మార్గాలున్నాయా అని యూట్యూబ్‌లో వెదుకుతూ ఉంటే సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ వారి బోర్ రీచార్జ్ వీడియో కనిపించింది. వాళ్లు సూచించిన రీతిలో ఒక బోర్‌కు 2016 ఏప్రిల్‌లో రీచార్జ్ పిట్ నిర్మించుకున్నాను. రూ. 35 వేల ఖర్చు అయ్యింది. అప్పటి నుంచి మా బోరు ఎండిపోలేదు. ఎకరంలో థాయ్ జామ, ఎకరంలో కో4 పచ్చి గడ్డి సాగు చేస్తున్నాను. 6 పాడి ఆవులున్నాయి. రోజుకు 45-50 లీటర్ల పాలు అమ్ముతున్నాను. గత ఏడాది మా దగ్గర ఒక్క పెద్ద వర్షమూ పడ లేదు. తాగడానికి కూడా నీళ్లు లేక పశువులను అమ్ముకున్న రైతులు మా వూళ్లో ఉన్నారు. ఇప్పుడు మా బోరు ఒకటింపావు అంగుళం నీరు పోస్తున్నది. పశువులకు, మా పంటలకూ నీటి కొరత లేదు. నీటి భద్రతకు బోరు రీచార్జ్ చాలా ఉపయోగపడింది.

– నరేందర్ గోవిందు
(99639 34541), అప్పారెడ్డిపల్లి, మాడుగుల మండలం, రంగారెడ్డి జిల్లా

నాగర్‌కర్నూల్ ఆహార ఆరోగ్య రైతు సదస్సు వాయిదా

నాగర్‌కర్నూల్‌లోని సాయి గార్డెన్స్‌లో 4-6-2019(మంగళవారం) జరగాల్సిన ఆహార ఆరోగ్య రైతు సదస్సు వాయిదాపడింది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు నిర్వాహకులు ప్రొఫెసర్ రాంకిషన్, గ్రామభారతి, తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

వేస్ట్ డీకంపోజర్, సీవీఆర్ సాగు పద్ధతిపై 11న శిక్షణ

సేంద్రియ వ్యవసాయంలో వేస్ట్ డీకంపోజర్ వాడే పద్ధతులు, సీవీఆర్ సాగు పద్ధతిపై వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఈ నెల 11 (మంగళవారం)న రైతులకు శిక్షణ ఇస్తారు. ప్రవేశ రుసుము రూ. 200. రిజిస్ట్రేషన్ వివరాలకు.. పడాల గౌతమ్ - 98497 12341

సాక్షి భవిత

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

మంగళవారం
4-6-2019

- 'డాక్టర్' స్వప్న సాకారానికి మార్గాలు అన్వేషిస్తున్న విద్యార్థులు
- ఎంబిబిఎస్, బిడీఎస్‌కు ఉత్తమ ప్రత్యామ్నాయం 'ఆయుష్'
- ప్రజల్లోనూ ఆయుష్ వైద్య విధానాలపై పెరుగుతున్న ఆసక్తి
- 'డాక్టర్' హోదాతోపాటు ఉపాధి అవకాశాలు అందుకోవచ్చు

ప్రత్యామ్నాయ వైద్యం..

ఆయుష్ వైపు విద్యార్థుల చూపు!

ఆయుర్వేదం, యోగా అండ్ నేచురోపతి, యునాని, సిద్ధ యోగ, హోమియోపతి.. సంక్షిప్తంగా ఆయుష్ కోర్సులుగా సుపరిచితం. ప్రస్తుతం జాతీయస్థాయిలో ఈ వైద్య విధానాల పట్ల రోగుల్లో ఆదరణ పెరుగుతోంది. మధుమేహం, బీపీ వంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు.. ఒకవైపు అల్లోపతి మందులు వాడుతూనే.. ప్రకృతి వైద్య విధానాలవైపు మొగ్గు చూపుతున్నారు. దాంతో ఆయుర్వేదం, హోమియోపతి, నేచురోపతి తదితర చికిత్సలకు డిమాండ్ పెరుగుతోంది. బైపీసీ విద్యార్థులు ఎంబీబీఎస్, బీడీఎస్ అవకాశం చేజారినా.. ఆల్టర్నేటివ్ మెడిసిన్‌గా ఆదరణ పొందుతున్న 'ఆయుష్' కోర్సులవైపు దృష్టిసారిస్తే చక్కటి భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆయుష్ కోర్సుల వివరాలు చూద్దాం...

రాష్ట్రాల్లో.. ఏపీలో ఒకటి, తెలంగాణలో ఒకటి చొప్పున రెండు కళాశాలల్లో మాత్రమే అందుబాటులో ఉంది. బీయూఎంఎస్ పూర్తిచేసిన విద్యార్థులకు పీజీ స్థాయిలో గైనకాలజీ, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్, జనరల్ మెడిసిన్, ఫార్మకాలజీలకు సరితూగే విధంగా ఎండీ, ఎంఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో బీయూఎంఎస్ కళాశాలలు

- డా. అబ్దుల్ హక్ యునానీ కాలేజ్.
- గవర్నమెంట్ నిజామియా టిబ్బీ కాలేజ్.

బీఎన్‌వైఎస్

ఇటీవల కాలంలో ప్రజల్లో ప్రకృతి వైద్యం పట్ల ఆసక్తి, అవగాహన పెరుగుతోంది. దీనికి అనుగుణంగా సంబంధిత వైద్య విధానాలపై దృష్టిసారిస్తున్నారు. ఇలాంటి వారికి నేచురోపతి కేరాఫ్‌గా నిలుస్తోంది. ఈ నైపుణ్యాలను అందించే కోర్సు.. బ్యాచిలర్ ఆఫ్ నేచురోపతిక్ మెడికల్ సైన్సెస్.. బీఎన్‌వైఎస్. ఇది బైపీసీ విద్యార్థులకు వైద్య రంగంలో మరో ప్రత్యేక ప్రత్యామ్నాయ కోర్సుగా నిలుస్తోంది. ఈ కోర్సును పూర్తిచేసిన వారికి యోగా, సిద్ధ యోగా వంటి విధానాల ద్వారా రోగులకు చికిత్స చేయగలిగే నైపుణ్యాలు లభిస్తాయి. బీఎన్‌వైఎస్ కోర్సు తెలంగాణలో ఒక కళాశాలలో, ఏపీలో ఒక కళాశాలలో అందుబాటులో ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో బీఎన్‌వైఎస్ కళాశాలలు

- శ్రీ పతంజలి మహర్షి నేచురోపతి అండ్ యోగా మెడికల్ కాలేజ్, గుంతకల్, అనంతపూర్.
- గాంధీ నేచురోపతిక్ మెడికల్ కాలేజ్, హైదరాబాద్.

బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ

పర్సనల్ హెల్త్‌కేర్‌పై శ్రద్ధ పెరుగుతున్న తరుణంలో ఆదరణ పొందుతున్న వైద్య విధానం.. ఫిజియో థెరపీ. దాంతో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సు వైద్య రంగ ఔత్సాహిక విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ కోర్సు పూర్తిచేస్తే ఫిజియోథెరపిస్ట్‌లుగా ఉపాధి అవకాశాలు పొందొచ్చు. ఆర్థోపెడిక్ సర్జరీలు చేయించుకున్న వారందరికీ ఫిజియోథెరపీ అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. దాంతో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సు చేసిన వారికి ఉపాధి పరంగా ఢోకా లేదనేది నిస్సందేహం. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో 32 కళాశాలల్లో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సు అందుబాటులో ఉంది. తెలంగాణలో 20 కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది.

బీఎస్సీ- న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్స్

వాస్తవానికి వైద్యరంగంతో సంబంధం లేకపోయినా బైపీసీ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే కోర్సు.. బీఎస్సీ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్స్. ఆధునిక ప్రపంచంలో వ్యక్తుల జీవన శైలి, ఆహార అలవాట్లలో మార్పులు వస్తున్నాయి. అదే సమయంలో ఆరోగ్యంపైనా అవగాహన పెరుగుతోంది. పర్సనల్ హెల్త్‌కేర్ పరంగా ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఏ మోతాదులో తీసుకోవాలి? అనే అంశాలపై దృష్టిసారిస్తున్నారు. ఈ నైపుణ్యాలను అందించే కోర్సు.. బీఎస్సీ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్స్. ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ప్యాకేజ్డ్ ఫుడ్ ఇండస్ట్రీస్, రీసెర్చ్ ల్యాబ్స్‌లో అవకాశాలు లభిస్తాయి. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో, హోటల్స్‌లో డైటీషియన్స్‌గా ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. నెలకు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు అందుకునే అవకాశం ఉంది.

సీట్ల భర్తీ ఇలా..

ఆయుష్ కోర్సుల సీట్లను కూడా 'నీట్'-యాజీర్యాంకు ఆధారంగానే భర్తీ చేస్తారు. ముందుగా ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత ఆయుష్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఆ మేరకు తెలంగాణలో కేఎన్‌ఆర్‌యూహెచ్ఎస్, ఏపీలో ఎన్‌టీఆర్‌యూహెచ్ఎస్‌లు ప్రవేశాల ప్రక్రియను చేపడతాయి. ఈ ప్రక్రియ జూలై/ఆగస్ట్‌లో జరుగుతుంది. మొత్తం సీట్లలో వివరాలకు వెబ్‌సైట్స్: ntruhs.ap.in, knruhs. telangana.gov.in

ఆయుష్ కోర్సులు.. ముఖ్యాంశాలు

- నీట్ స్కోర్ ఆధారంగా ప్రత్యేక నోటిఫికేషన్, కౌన్సెలింగ్ ద్వారా ఆయుష్ కోర్సుల్లో సీట్ల భర్తీ.
- బైపీసీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
- ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సీట్లు కాంపిటెంట్ అథారిటీ కోటా పేరుతో భర్తీ.
- ప్రైవేటు కళాశాలల్లో 50 శాతం సీట్లు మాత్రమే కౌన్సెలింగ్ పరిధిలోకి వస్తాయి.
- మిగతా 50 శాతం మేనేజ్‌మెంట్ కోటా పేరుతో కళాశాలలు భర్తీచేసుకునే అవకాశం.
- బీయూఎంఎస్ కోర్సుకు ప్రత్యేక నోటిఫికేషన్.

గమనిక: 2018-19 సంవత్సరం నోటిఫికేషన్‌లో పేర్కొన్న కళాశాలల వివరాలను తెలియజేయడం జరిగింది.

బీహెచ్ఎంఎస్

- బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ(బీహెచ్ఎంఎస్). ఇది ఇటీవల కాలంలో కార్పొరేట్ రూపు సంతరించుకుంటున్న వైద్య విధానం. ఈ కోర్సులోనూ ఎంబీబీఎస్ మాదిరిగానే సిలబస్, బోధన, ప్రాక్టికల్స్ ఉంటాయి. ఉదాహరణకు ఎంబీబీఎస్‌లో ప్రధానంగా పేర్కొనే అనాటమీ, ఫిజియాలజీ వంటి అంశాలు బీహెచ్ఎంఎస్‌లోనూ బోధిస్తారు. ఈ కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రస్తుతం కెరీర్ అవకాశాలకు కొదవ లేదని చెప్పొచ్చు. రోగుల దృక్పథంలో మార్పు రావడం.. హోమియోపతి వైద్యంపై ఆసక్తి పెరగడమే ఇందుకు కారణం. పలు కార్పొరేట్ ఆస్పత్రులు ప్రత్యేకంగా హోమియోపతి వైద్యాన్ని అందుబాటులోకి తెస్తున్నాయి. ఫలితంగా బీహెచ్ఎంఎస్ పూర్తిచేస్తే ఈ సంస్థల్లో నెలకు రూ.40 వేల వేతనంతో కొలువు సొంతం చేసుకునే వీలుంది. తెలుగు రాష్ట్రాల్లో చూస్తే ఏపీలో నాలుగు, తెలంగాణలో అయిదు కళాశాలల్లో బీహెచ్ఎంఎస్ కోర్సు అందుబాటులో ఉంది.
- **ఉన్నత విద్య:** బీహెచ్ఎంఎస్ ఉత్తీర్ణులు పీజీ స్థాయిలో పలు స్పెషలైజేషన్స్‌లో చేరే అవకాశముంది. మెటీరియామెడికా, హోమియోపతిక్ ఫిలాసఫీ వంటి స్పెషలైజేషన్లకు డిమాండ్ నెలకొంది. వీటిని పూర్తిచేస్తే భవిష్యత్తులో కెరీర్ పరంగా ఎలాంటి ఢోకా ఉండదని చెప్పొచ్చు.

తెలంగాణలో బీహెచ్ఎంఎస్ కళాశాలలు

- జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల -హైదరాబాద్.
- ఎంఎన్ఆర్ హోమియో వైద్య కళాశాల -సంగారెడ్డి.
- హంస హోమియో వైద్య కళాశాల -కీసర, సిద్దిపేట.
- డీఈవీఎస్ హోమియో మెడికల్ కాలేజ్ -రంగారెడ్డి జిల్లా.
- జేఐఎంఎస్ హోమియో వైద్య కళాశాల -శంషాబాద్.

ఏపీలో బీహెచ్ఎంఎస్ కళాశాలలు

- డాక్టర్ గురురాజ్ ప్రభుత్వ హోమియో కళాశాల -గుడివాడ.
- డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల-రాజమండ్రి.
- ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల-కడప.
- మహరాజ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ మెడికల్ సైన్సెస్, నెల్లిమర్ల, విజయనగరం.
- శ్రీ ఆది శివ సద్గురు అలీ సాహెబ్ శివార్యుల ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్, గుంతకల్, అనంతపురం.

బీపీఎంఎస్

- వైద్య రంగంలోనే స్థిరపడాలనే బలమైన కోరిక ఉన్నవారికి మరో చక్కటి ప్రత్యామ్నాయం.. బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ(బీఏఎంఎస్). కోర్సు వ్యవధి అయిదున్నరేళ్లు. ఈ కోర్సులో ఎంబీబీఎస్‌లో మాదిరిగానే అనాటమీ, ఫిజియాలజీ, పెడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ తదితర సబ్జెక్టులు చదవాల్సి ఉంటుంది. వీటిలో నైపుణ్యం ద్వారా సహజ సిద్ధ విధానాలతో రోగులకు వైద్యం చేయగలిగే నైపుణ్యం లభిస్తుంది.
- ఉన్నతవిద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎండీ స్థాయిలో ఆయుర్వేద, ఎంఎస్-ఆయుర్వేద కోర్సులు చదవొచ్చు. ఎంబీబీఎస్‌లోని జనరల్ మెడిసిన్‌కు సరితూగే విధంగా ఉండే కాయ చికిత్స; జనరల్ సర్జరీకి సరితూగే శల్యతంత్ర పీజీ స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి.
- తెలుగు రాష్ట్రాల్లో ఏపీలో ఏడు కళాశాలల్లో, తెలంగాణలో రెండు కళాశాలల్లో బీఏఎంఎస్ కోర్సు అందుబాటులో ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో బీపీఎంఎస్ కోర్సు అందిస్తున్న కళాశాలలు

- డాక్టర్ బి.ఆర్.కె.ఆర్.ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల-హైదరాబాద్.
- అనంత లక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల -వరంగల్.
- డాక్టర్ ఎన్.ఆర్.ఎస్. పభుత్వ ఆయుర్వేద కళాశాల-విజయవాడ.
- ఎస్‌వీ ఆయుర్వేదిక్ కళాశాల-తిరుపతి.
- శ్రీ ఆది శివ సద్గురు అలీ సాహెబ్ శివార్యుల ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్ (ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్), గుంతకల్.

యునానీ (బీయూఎంఎస్)

ఇటీవల కాలంలో ఆదరణ పెరుగుతున్న మరో వైద్య విధానం.. బీయూఎంఎస్(బ్యాచిలర్ ఆఫ్ యునానీ మెడికల్ సైన్స్). వాస్తవానికి పూర్తిస్థాయి ప్రకృతి వైద్యంగా గుర్తింపు పొందిన విధానం.. యునానీ వైద్యం. ప్రస్తుతం ఈ కోర్సు తెలుగు

ఎడ్యుకేషన్, ఎఫ్ఎంసీజీ..

స్కిల్ ఉంటే.. పిలుపు ఖాయం!

జాబ్ మార్కెట్ కొత్త పుంతలు తొక్కుతోంది. అందుకు ఆయా రంగాల్లో కనిపిస్తున్న రిక్రూట్‌మెంట్ ట్రెండ్స్ ప్రబల నిదర్శనం. ముఖ్యంగా దేశంలోని విద్యారంగం డిజిటలైజేషన్ ప్రభావంతో కొత్త రూపు సంతరించుకుంటోంది. విభిన్న ఉపాధి అవకాశాలకు వేదికగా మారుతోంది. అదేవిధంగా ఎఫ్ఎంసీజీ(ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్) రంగం సైతం పదో తరగతి నుంచి ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థుల వరకూ... ప్రతి ఒక్కరికీ కొలువుల కామధేనువుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎడ్యుకేషన్, ఎఫ్ఎంసీజీ రంగాల్లో తాజా రిక్రూట్‌మెంట్స్ ట్రెండ్స్ గురించి తెలుసుకుందాం...

డిజిటలైజేషన్‌తో ఎడ్యుకేషన్ రంగంలో సరికొత్త కొలువులు

వృద్ధి పథంలో ఎఫ్ఎంసీజీ, అదే స్థాయిలో ఉద్యోగాలు

విద్యా రంగం.. ఉపాధికి ఊతం

అటు నియామకాలు, ఇటు బోధన విధానాల పరంగా సరికొత్త ఒరవడి కనిపిస్తున్న మరో రంగం.. విద్యారంగం. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో యూనివర్సిటీలు, వేల సంఖ్యలో కళాశాలలు ఉన్న మన దేశ విద్యారంగం డిజిటలైజేషన్ వైపు అడుగులేస్తోంది. ప్రస్తుతం దేశంలో విద్యారంగం సంప్రదాయ తరగతి బోధన నుంచి ఆన్‌లైన్ టీచింగ్-లెర్నింగ్ వైపు దూసుకెళ్తోంది. ఫలితంగా ఈ రంగం యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనలోనూ ముందంజలో నిలుస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ గణాంకాల ప్రకారం భారత విద్యా రంగంలో 1.75 బిలియన్ డాలర్ల విదేశీ నిధులు రావడమే ఈ రంగం ఆధునికత దిశగా అడుగులు వేస్తోందనడానికి నిదర్శనం అంటున్నారు నిపుణులు.

ఆన్‌లైన్/డిజిటల్ లెర్నింగ్

టెక్నాలజీ ప్రవేశంతో ప్రస్తుతం విద్యా రంగంలో ఆధునిక ట్రెండ్స్ పలకరిస్తున్నాయి. ఇందులో ఆన్‌లైన్, డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను ప్రధానంగా పేర్కొనొచ్చు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే టీచింగ్-లెర్నింగ్ సదుపాయం కల్పించేలా మూక్స్ (మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్) వెబ్‌సైట్స్ తెరపైకి వచ్చాయి. వీటిద్వారా విద్యార్థులకు వర్చువల్ క్లాస్ రూమ్స్, ల్యాబ్స్ సౌకర్యం అందుబాటులోకి వస్తోంది. వీటివైపు విద్యార్థులు సైతం ఆకర్షితులవుతున్నారు.

ముఖ్యంగా పోటీ పరీక్షలు, ప్రవేశ పరీక్షలు, ఉన్నత విద్య కోర్సుల విద్యార్థులకు ఇవి ఉపయుక్తంగా మారుతున్నాయి.

దాంతో డిజిటల్ లెర్నింగ్ విభాగం విస్తరిస్తోంది.

కొత్త కొలువులు

ప్రస్తుతం విద్యా రంగంలో డిజిటలైజేషన్ ప్రభావంతో వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిలో ప్రధానంగా టీచింగ్ జాబ్స్, కంటెంట్ డవలపర్స్ ప్రొఫైల్స్ అధికంగా ఉంటున్నాయి. మరోవైపు విద్యా రంగంలో, డిజిటల్ యుగం నేపథ్యంలో కొలువులు-హోదాల తీరు కూడా మారుతోంది. కొత్తగా అకడమిక్ మేనేజర్, అకడమిక్ రీసెర్చ్ రైటర్, ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ ట్రైనింగ్ మేనేజర్, అనలిస్ట్, కంటెంట్ రైటర్, కంటెంట్ డెవలపర్, డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రొడక్ట్ మేనేజర్ వంటి కొత్త జాబ్ ప్రొఫైల్స్ లభిస్తున్నాయి. వీటిని అందిపుచ్చుకునేందుకు గ్రాడ్యుయేషన్‌తోపాటు బీఈడీ, డీఈడీ వంటి టీచర్ ట్రైనింగ్ కోర్సుల ఉత్తీర్ణత కలిసొస్తుంది. సంబంధిత సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ వంటి కోర్సులు పూర్తిచేయడం ద్వారా సబ్జెక్టుపై మరింత పట్టు వస్తుంది. అదే విధంగా డిజిటలైజేషన్ కారణంగా విద్యారంగంలో పలు ఉద్యోగాలకు కంప్యూటర్ నైపుణ్యాలు కూడా అవసరమే.

వేతనాలు ఆకర్షణీయం

విద్యా రంగంలో ఆయా జాబ్ ప్రొఫైల్స్, పనితీరుకు అనుగుణంగా వేతనాలు లభిస్తున్నాయి. అటు టీచింగ్ పరంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో జీతాలు ఆకర్షణీయంగా ఉంటున్నాయి. మరోవైపు విద్యా రంగంలో డిజిటల్ జాబ్స్ పరంగా కంటెంట్ డెవలపర్, కంటెంట్ డిజైనర్ వంటి హోదాల్లో స్కిల్‌కు అనుగుణంగా ఒక్కో సబ్జెక్ట్‌కు రూ.50వేల వరకూ సంపాదించే అవకాశముంది. టెక్నికల్ ప్రొఫైల్స్‌లో ప్రొడక్ట్ డెవలపర్, ప్రోగ్రామర్ వంటి ఉద్యోగాలకు నైపుణ్యం ఉంటే నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు ఆర్జించే వీలుంది.

ఎఫ్ఎంసీజీ.. కొలువుల కామధేనువు

ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్.. సంక్షిప్తంగా ఎఫ్ఎంసీజీ. ఇప్పుడు ఎఫ్ఎంసీజీ రంగం వినూత్న ట్రెండ్స్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది. వినియోగదారుల్లో పెరుగుతున్న కొనుగోలు శక్తి, మారుతున్న జీవన శైలి, అందుకు తగ్గట్టుగా నూతన ఉత్పత్తుల వైపు దృష్టిసారిస్తున్న పరిస్థితుల్లో రానున్న పదేళ్లలో ఈ రంగం రెట్టింపు స్థాయి వృద్ధి నమోదు చేసుకోనుందని పలు సర్వేల అంచనా. ఇందుకు నిదర్శనంగా ఎఫ్ఎంసీజీలో కొత్త, కొత్త సంస్థలు నిత్యం ఏర్పాటవుతున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

వందల సంఖ్యలో ప్రొడక్ట్స్

ఫుడ్ ప్రాసెసింగ్, సింగిల్ బ్రాండ్ రిటైల్, మల్టి బ్రాండ్ రిటైల్‌లోకి విదేశీ పెట్టుబడులకు కేంద్రం అనుమతులు ఇవ్వడంతో ఎఫ్ఎంసీజీ రంగంలో కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయి. ఆ క్రమంలో నేటి పోటీ ప్రపంచంలో వినియోగదారులను ఆకర్షించేందుకు ఎఫ్ఎంసీజీ రంగంలోని సంస్థలు నిరంతరం కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెస్తున్నాయి. ముఖ్యంగా ప్రాసెస్డ్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఐటమ్స్, కూరగాయలు, పాలు, పాల ఉత్పత్తులు, డ్రింక్స్, బెవరేజెస్, తృణధాన్యాలు, మెడిసిన్స్, కాస్మోటిక్స్, పర్సనల్ కేర్ వంటి విభాగాల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో వీటికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేసే సంస్థలు వందల సంఖ్యలో పుట్టుకొస్తున్నాయి. ఫలితంగా ఎఫ్ఎంసీజీ రంగం యువతకు కొలువుల పరంగా కామధేనువుగా నిలుస్తోంది.

ఊతం.. ఆన్‌లైన్ షాపింగ్

ఇటీవల కాలంలో ఏ వస్తువు కొనాలన్నా వినియోగదారులు ఆన్‌లైన్ షాపింగ్, ఈ-కామర్స్ పోర్టల్స్ వైపు దృష్టిసారిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ధోరణి ఇప్పుడు ఎఫ్ఎంసీజీ రంగంలో మరిన్ని కొలువులకు దోహదం చేస్తోంది. ఆన్‌లైన్ సేల్స్ పెంచుకునేందుకు ఎఫ్ఎంసీజీ రంగంలోని సంస్థలు పలు ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఫలితంగా ఆన్‌లైన్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్; ఎస్ఈఓ, ఎస్ఈఎం; డేటాఅనలిస్ట్స్; డెలివరీ అసోసియేట్స్; ప్యాకర్స్; లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్; ఫోన్ బ్యాంకింగ్ ఎగ్జిక్యూటివ్స్; కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్స్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయి.

కొలువులు ఇలా..

కొలువులు, హోదాల పరంగా చూస్తే.. సేల్స్ పర్సన్స్ నుంచి ఆర్ అండ్ డీ నిపుణుల వరకు అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. సేల్స్ అండ్ మార్కెటింగ్ పర్సన్స్; సప్లయ్ చైన్ మేనేజర్స్; ఫైనాన్స్ మేనేజర్స్, ప్రొడక్ట్/బ్రాండ్ మేనేజర్, హెచ్ఆర్ మేనేజర్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయి. కోర్ ప్రొడక్ట్‌కు సంబంధించి టెక్నికల్ నైపుణ్యాలు అర్హతగా ప్రొడక్షన్ ఇంజనీర్స్, ప్యాకేజింగ్ ఇంజనీర్స్, ప్రొడక్ట్ డెవలపర్స్ వంటివి లభిస్తున్నాయి.

పది నుంచి ప్రొఫెషనల్ వరకు

ప్రస్తుతం దేశంలోని ఎఫ్ఎంసీజీ రంగం పదో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంకాం వంటి ఉన్నత కోర్సులు అభ్యసించిన వారి వరకు.. ప్రతి ఒక్కరికి వారి అర్హతలకు తగిన కొలువులకు కేరాఫ్‌గా నిలుస్తోంది. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ప్యాకర్స్, ఫోన్ బ్యాంకింగ్ ఎగ్జిక్యూటివ్స్, సీఆర్ఎం వంటి ఉద్యోగాలను పదో తరగతి మొదలు సంప్రదాయ బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులు సైతం సొంతం చేసుకోవచ్చు. కోర్ సెక్టార్‌లోని లాజిస్టిక్స్, డేటా అనలిస్ట్స్ వంటి విభాగాల్లోని కొలువుల్లో సంబంధిత కోర్సులు అభ్యసించిన వారికి సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. వేతనాల పరంగా ఎంట్రీ లెవల్ హోదాలో రూ.పదివేల వరకు వేతనం అందిస్తున్నాయి. కోర్ విభాగాల్లో నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం అందుకోవచ్చు.

ప్రత్యేక అర్హతలు

పదో తరగతి అర్హతతో సైతం కొలువులు అందిస్తున్న ఎఫ్ఎంసీజీ రంగంలో కొన్ని విభాగాల్లో విధులు నిర్వర్తించడానికి సంబంధింత అంశాలతో కూడిన అకడమిక్ కోర్సులు అభ్యసించాల్సి ఉంటుంది. అకౌంటింగ్, సేల్స్, మేనేజ్‌మెంట్ తదితర నిర్వహణపరమైన విధుల కోసం బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో ఆయా సబ్జెక్ట్‌లను చదివిన అభ్యర్థులు సరితూగుతారు.

కోర్ సెక్టార్‌లో కొలువులు

బీటెక్, ఎంటెక్ వంటి టెక్నికల్ సర్టిఫికెట్స్ చేతిలో ఉంటే.. ఎఫ్ఎంసీజీ ఉత్పత్తి సంస్థల్లో కోర్ ఏరియాస్‌గా పేర్కొనే ప్రొడక్ట్ డిజైన్-డెవలప్‌మెంట్, ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్ మేనేజ్‌మెంట్ తదితర సాంకేతిక విభాగాల్లో కొలువులు సొంతం చేసుకోవచ్చు. ఈ కొలువుల కోసం ఇటీవల కాలం లో పలు ప్రముఖ సంస్థలు, ఈ-కామర్స్ సంస్థలు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహిస్తూ సదరు ఉద్యోగాలకు నియామకాలు చేపడుతున్నాయి.

వేతనాలు ఇలా..

వేతనాల పరంగా సంస్థ స్థాయి, అర్హత, జాబ్ ప్రొఫైల్ ఆధారంగా.. నెలకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం లభిస్తోంది. కింది స్థాయిలో సేల్స్ పర్సన్స్‌కు నెలకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు వేతనం అందుతోంది. ఫ్లోర్ మేనేజర్, బ్రాండ్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్‌లకు నెలకు రూ.18 వేల నుంచి రూ.25వేల వరకు వేతనం ఖాయం. ఉత్పత్తి సంస్థల్లో సాంకేతిక, ఉత్పత్తి ఆధారిత విభాగాల్లో పనిచేసే వారికి కనిష్టంగా నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వేతనం లభిస్తోంది.

ఉద్యోగ సమాచారం

సెయిల్‌లో 60 ఖాళీలు

న్యూఢిల్లీలోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 60 మేనేజ్‌మెంట్ ట్రెనీ (అడ్మినిస్ట్రేషన్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా విభాగంలో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఎంబీఏ/పీజీడీఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 2019, జూన్ 14 నాటికి 28 ఏళ్లకు మించకూడదు. ఓబీసీ(ఎన్‌సీఎల్)లకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు; పీడబ్ల్యూడీలకు పదేళ్లు గరిష్ట వయోపరిమితిలో సడలింపు.
- **ఎంపిక:** ఆన్‌లైన్ ఎగ్జామ్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.
- **పరీక్షతేదీ:** జులై 21, 2019.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో.
- **దరఖాస్తుకు చివరితేదీ:** జూన్ 18, 2019.
- **వెబ్‌సైట్:** www.sail.co.in

స్త్రీ నిధి-హైదరాబాద్‌లో 144 ఖాళీలు

హైదరాబాద్లోని గ్రామీణాభివృద్ధి (రూరల్ డెవలప్‌మెంట్) విభాగానికి చెందిన స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న 144 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డు నుంచి కనీసం 55 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
- **వయసు:** 2019, మార్చి 31 నాటికి 25-30 ఏళ్ల మధ్య ఉండాలి. బీసీలకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీలకు అయిదేళ్ల గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్/రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో.
- **దరఖాస్తు ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీలకు రూ.100; మిగిలిన వారికి రూ.350.
- **దరఖాస్తుకు చివరితేదీ:** జూన్ 15, 2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.streenidhi.telangana.gov.in

సాక్షి ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో...
- ఎస్‌జీఐ పీఓ, క్లరికల్ పరీక్షల మెటీరియల్

విద్య, ఉద్యోగ సమ

348 ఇన్నింగ్స్‌లో ఒక సెంచరీ లేకుండా ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా పాకిస్తాన్ నిలిచింది.

1 సొంతగడ్డపై 2016 తర్వాత ఛేజింగ్ చేస్తూ ఇంగ్లండ్ జట్టు ఓ మ్యాచ్‌లో ఓడి పోవడం ఇదే తొలిసారి.

4 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధికంగా నాలుగు క్యాచ్‌లు తీసుకున్న నాలుగో ఫీల్డర్‌గా వోక్స్ గుర్తింపు పొందాడు. గతంలో కైఫ్ (భారత్-2003లో లంకపై), సౌమ్య సర్కార్ (బంగ్లాదేశ్-2015లో స్కాట్లాండ్‌పై), ఉమర్ అక్మల్ (పాకిస్తాన్-2015లో ఐర్లాండ్‌పై) ఈ ఘనత సాధించారు.

1 ప్రపంచకప్‌లోని ఓ మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ఇద్దరు ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ సెంచరీలు చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా ఇద్దరు బ్యాట్స్‌మెన్ సెంచరీలు చేసినా ప్రపంచకప్ మ్యాచ్‌లో ఓ జట్టు ఓడిపోవడం కూడా ఇదే ప్రథమం.

పాక్... పడి లేచింది!

ఇంగ్లండ్‌పై 14 పరుగుల తేడాతో అద్భుత విజయం ● రూట్, బట్లర్ సెంచరీలు వృథా ● హఫీజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన

పాకిస్తాన్ ఎప్పటిలాగే ఏం చేయగలదో అదే చేసి చూపించింది. సరిగ్గా మూడు రోజుల క్రితం 100 పరుగులు చేయడానికి ఆపసోపాలు పడిన మైదానంలోనే అంతకు మూడు రెట్ల పరుగులు సాధించింది. ప్రపంచ కప్‌లో అమేయ శక్తిగా కనిపిస్తున్న ఇంగ్లండ్ జట్టును మట్టికరిపించి గత మ్యాచ్‌లో పడిన చోటనే మళ్లీ విజయాన్ని వెతుక్కుంది. తొలి ఓటమి తర్వాత అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆ జట్టు అసమానమైన ఆటతో ఇంగ్లండ్‌ను పడగొట్టింది. ముందుగా బ్యాటింగ్‌లో 348 పరుగులు చేసినా... పరుగుల వరద పారే ట్రెంట్‌బ్రిడ్జ్ మైదానంలో అది ఛేదించదగిన లక్ష్యమే కాబట్టి భారీ స్కోరుతో గెలుపు ఖాయమైపోలేదు. ఒక దశలో రూట్, బట్లర్ సొగసైన సెంచరీలు ఇంగ్లండ్‌ను విజయానికి చేరువగా తెచ్చినా... ఇతర బ్యాట్స్‌మెన్ వైఫల్యం ఆతిథ్య జట్టును దెబ్బ తీసింది. చివర్లో ఒత్తిడిని అధిగమించి కట్టుదిట్టమైన పేస్ బౌలింగ్‌తో ప్రత్యర్థి ఆట కట్టించిన పాక్ వరల్డ్ కప్‌లో తాము కూడా ఉన్నామనే విషయాన్ని గుర్తు చేసింది.

రియాజ్‌కు సహచరుల అభినందన

నాటింగ్‌హామ్: వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో ఘన విజయంతో బోణీ చేసి ఊపు మీదున్న ఆతిథ్య ఇంగ్లండ్ జట్టుకు షాక్ తగిలింది. మొదటి మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన పాకిస్తాన్ అనూహ్యంగా కోలుకోవడంతో మోర్గాన్ సేన ఓటమి రుచి చూసింది. సోమవారం ఇక్కడ జరిగిన లీగ్ మ్యాచ్‌లో పాక్ 14 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 348 పరుగుల భారీ స్కోరు సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' హఫీజ్ (62 బంతుల్లో 84; 8 ఫోర్లు, 2 సిక్సర్లు), బాబర్ ఆజమ్ (66 బంతుల్లో 63; 4 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ అహ్మద్ (44 బంతుల్లో 55; 5 ఫోర్లు) అర్ధ సెంచరీలతో జట్టు భారీ స్కోరులో కీలక పాత్ర పోషించారు. ఇంగ్లండ్ బౌలర్లలో మొయిన్ అలీ, క్రిస్ వోక్స్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఇంగ్లండ్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 334 పరుగులు చేసి ఓడింది. జో రూట్ (104 బంతుల్లో 107; 10 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (76 బంతుల్లో 103; 9 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీలు సాధించినా తమ జట్టును గెలిపించడంలో విఫలమయ్యారు. పాక్ బౌలర్లలో వహాబ్ రియాజ్‌కు 3 వికెట్లు... షాదాబ్ ఖాన్, ఆమిర్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. ఇంగ్లండ్ కెప్టెన్ మోర్గాన్ వికెట్‌ను హఫీజ్ తీశాడు.

రాణించిన ఓపెనర్లు...

వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్ ఈ మ్యాచ్‌లో తమ బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకుంది. టాప్-5లో ముగ్గురు అర్ధ సెంచరీలు చేయగా, మరో ఇద్దరు కూడా కీలక పరుగులు సాధించారు. ఓపెనర్లు ఇమామ్ ఉల్ హఖ్ (58 బంతుల్లో 44; 3 ఫోర్లు, 1 సిక్స్), ఫఖర్ జమాన్ (40 బంతుల్లో 36; 6 ఫోర్లు) తమ జట్టుకు కావాల్సిన శుభారంభాన్ని అందించారు. వోక్స్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో రెండు ఫోర్లతో ఫఖర్ జోరు మొదలు పెట్టగా, వోక్స్ మరో ఓవర్లో ఫోర్, సిక్స్‌తో ఇమామ్ దానిని కొనసాగించాడు. గత మ్యాచ్‌లో విండీస్ షార్ట్ పిచ్ బంతులతో పాకిస్తాన్‌ను దెబ్బ తీసిన తరహాలోనే ఇంగ్లండ్ పేసర్లు కూడా తీవ్రంగా ప్రయత్నించినా సఫలం కాలేకపోయారు. 10 ఓవర్లు ముగిసేసరికి పాక్ స్కోరు 69 పరుగులకు చేరింది. చివరకు 82 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యం తర్వాత ఫఖర్‌ను ఔట్ చేసి అలీ ఇంగ్లండ్‌కు తొలి వికెట్ అందించాడు. కొద్ది సేపటికే వోక్స్ అద్భుత క్యాచ్‌తో ఇమామ్ కూడా వెనుదిరిగాడు. ఈ దశలో సీనియర్ ఆటగాడు హఫీజ్... బాబర్, సర్ఫరాజ్‌లతో నమోదు చేసిన రెండు అర్ధ సెంచరీ భాగస్వామ్యాలు పాక్ భారీ స్కోరుకు కారణమయ్యాయి. ***14 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద హఫీజ్ ఇచ్చిన అతి సునాయాస క్యాచ్‌ను మిడాఫ్‌లో జేసన్ రాయ్ వదిలి పెట్టడం పాక్‌కు కలిసొచ్చింది.*** రషీద్ ఓవర్లో 2 ఫోర్లు, సిక్సర్‌తో బాబర్ చెలరేగడంతో 14 పరుగులు వచ్చాయి. ఈ క్రమంలో 50 బంతుల్లో అతని అర్ధ సెంచరీ పూర్తయింది. అనంతరం వోక్స్ మరో చక్కటి క్యాచ్‌కు బాబర్ పెవిలియన్ చేరగా, మరోవైపు 39 బంతుల్లోనే హఫీజ్ హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. మరో ఎండ్‌లో సర్ఫరాజ్ కూడా కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. అయితే ముందుగా హఫీజ్‌ను ఔట్ చేసిన వుడ్.. ఆ తర్వాత ఆసిఫ్ అలీ (14)ని కూడా వెనక్కి పంపాడు. తర్వాతి ఓవర్లో రెండు వికెట్లు తీసిన వోక్స్... చివరి ఓవర్లో కూడా మరో వికెట్ పడగొట్టాడు.

రూట్ బట్లర్

130 పరుగుల భాగస్వామ్యం...

ఛేజింగ్‌లో ఇంగ్లండ్‌కు ఆశించిన ఆరంభం లభించలేదు. జేసన్ రాయ్ (8)ను ఎల్బీగా ఔట్ చేసి షాదాబ్ ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. రాయ్ రివ్యూ చేసినా లాభం లేకపోయింది. ఆ వెంటనే 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రూట్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో బాబర్ వదిలేసి ఇంగ్లండ్‌కు మేలు చేశాడు! రియాజ్ బౌలింగ్‌లో మూడు ఫోర్లు కొట్టి దూకుడు ప్రదర్శించిన బెయిర్‌స్టో (31 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) చివరకు అతని బౌలింగ్‌లోనే వెనుదిరిగాడు. కెప్టెన్ మోర్గాన్ (9), బెన్ స్టోక్స్ (13) కూడా విఫలం కావడంతో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. అయితే ఐదో వికెట్‌కు రూట్, బట్లర్ సెంచరీ భాగస్వామ్యం ఆ జట్టును లక్ష్యం దిశగా తీసుకుపోయింది. వీరిద్దరు చక్కటి సమన్వయంతో బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధించారు. షాదాబ్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో బట్లర్ 34 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కొద్ది సేపటికి రియాజ్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రూట్ 97 బంతుల్లో కెరీర్‌లో 15వ సెంచరీ అందుకున్నాడు. ఈ ప్రపంచ కప్‌లో నమోదైన తొలి శతకం ఇదే కావడం విశేషం. అయితే సెంచరీ కాగానే రూట్‌ను షాదాబ్ ఔట్ చేయగా... కొద్ది సేపటికి 75 బంతుల్లోనే శతకం అందుకున్న బట్లర్ కూడా తర్వాతి బంతికే వెనుదిరిగాడు. ఈ దశలో విజయానికి 33 బంతుల్లో 61 పరుగులు చేయాల్సిన స్థితిలో నిలిచిన ఇంగ్లండ్ చివరకు చేతులెత్తేసింది.

స్కోరు వివరాలు

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఇమామ్ (సి) వోక్స్ (బి) అలీ 44; ఫఖర్ జమాన్ (స్టంప్డ్) బట్లర్ (బి) అలీ 36; ఆజమ్ (సి) వోక్స్ (బి) అలీ 63; హఫీజ్ (సి) వోక్స్ (బి) వుడ్ 84; సర్ఫరాజ్ (సి అండ్ బి) వోక్స్ 55; ఆసిఫ్ అలీ (సి) బెయిర్‌స్టో (బి) వుడ్ 14; మాలిక్ (సి) మోర్గాన్ (బి) వోక్స్ 8; రియాజ్ (సి) రూట్ (బి) వోక్స్ 4; హసన్ అలీ (నాటౌట్) 10; షాదాబ్ ఖాన్ (నాటౌట్) 10; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (50 ఓవర్లలో 8 వికెట్లకు) 348.**

వికెట్ల పతనం: 1-82, 2-111, 3-199, 4-279, 5-311, 6-319, 7-325, 8-337. **బౌలింగ్:** వోక్స్ 8-1-71-3, ఆర్చర్ 10-0-79-0, అలీ 10-0- 50-3, వుడ్ 10-0-53-2, స్టోక్స్ 7-0- 43-0, రషీద్ 5-0-43-0.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: రాయ్ (ఎల్బీ) (బి) షాదాబ్ 8; బెయిర్‌స్టో (సి) సర్ఫరాజ్ (బి) రియాజ్ 32; రూట్ (సి) హఫీజ్ (బి) షాదాబ్ 107; మోర్గాన్ (బి) హఫీజ్ 9; స్టోక్స్ (సి) సర్ఫరాజ్ (బి) మాలిక్ 13; బట్లర్ (సి) రియాజ్ (బి) ఆమిర్ 103; అలీ (సి) జమాన్ (బి) రియాజ్ 19; వోక్స్ (సి) సర్ఫరాజ్ (బి) రియాజ్ 21; ఆర్చర్ (సి) రియాజ్ (బి) ఆమిర్ 1; రషీద్ (నాటౌట్) 3; వుడ్ (నాటౌట్) 10; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 334.**

వికెట్ల పతనం: 1-12, 2-60, 3-86, 4-118, 5-248, 6-288, 7-320, 8-320, 9-322.

బౌలింగ్: షాదాబ్ 10-0-63-2, ఆమిర్ 10-0-67-2, రియాజ్ 10-0-82-3, హసన్ అలీ 10-0-66-0, హఫీజ్ 7-0-43-1, మాలిక్ 3-0-10-1.


హఫీజ్

జట్టులో లేని ఆటగాళ్లను పంపిస్తారా?

భారత జట్టు మీడియా సమావేశాన్ని బహిష్కరించిన విలేకరులు

సౌతాంప్టన్: భారత జట్టు మేనేజ్‌మెంట్ తీరుపై అసహనం వ్యక్తం చేసిన విలేకర్లు మీడియా సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. ప్రపంచకప్‌లో రేపు భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ నేపథ్యంలో సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయగా... దీనికి నెట్ ప్రాక్టీస్ కోసం ఇంగ్లండ్ వెళ్లిన బౌలర్లు దీపక్ చహర్, అవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్‌లు వచ్చారు. అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు... టీమిండియా కెప్టెన్ కోహ్లి కాకపోయినా, హెడ్‌కోచ్ రవిశాస్త్రినో లేదంటే కనీసం సీనియర్ క్రికెటర్ ఎవరైనా వస్తారని ఆశించారు. తీరా జట్టులో చోటేలేని ఆటగాళ్లు మీడియా హాల్‌లో కనబడటంతో అసంతృప్తి వ్యక్తం చేసిన విలేకరులు... సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. దీనిపై టీమిండియా మీడియా మేనేజర్‌ను సంప్రదించగా... భారత్ ప్రపంచకప్ ఆట ఇంకా మొదలుకాకపోవడం వల్లే నెట్ బౌలర్లను పంపించాల్సి వచ్చిందని బదులిచ్చాడు. గత ప్రపంచకప్‌లోనూ భారత జట్టుతో మీడియాకు ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యాయి. అప్పటి కెప్టెన్ ధోని మీడియా సమావేశాలకు అంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు.

బుమ్రాకు డోప్ టెస్టు: భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు సోమవారం డోప్ టెస్టు నిర్వహించారు. ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) గుర్తింపు ఉన్న ఏజెన్సీ బుమ్రా నుంచి మూత్ర నమూనాలను సేకరించింది. ఇది ప్రపంచకప్ టోర్నీ కావడంతో పలానా జట్టుకు అని కాకుండా ర్యాండమ్‌గా ఎవరికైనా డోపింగ్ పరీక్షలు నిర్వహించే అవకాశముంటుంది.

ప్రాక్టీస్ సెషన్‌లో ఖలీల్, అవేశ్, దీపక్ చహర్, షమీలతో కెప్టెన్ కోహ్లి

ఎవరిదో పైచేయి!

- నేడు శ్రీలంక, అఫ్గానిస్తాన్ మ్యాచ్
- తొలి విజయంపై రెండు జట్ల దృష్టి
- మ.3 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

కరుణరత్నే

గుల్బదిన్

కార్డిఫ్: ప్రపంచకప్‌లో శ్రీలంక మాజీ చాంపియన్. రెండు సార్లు రన్నరప్ కూడా! అయితే ఇది గతం. ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నం. మరోవైపు క్రికెట్‌లో అఫ్గానిస్తాన్ కూనే! కానీ ఎదుగుతున్న తీరు, ఆడుతున్న ఆట చక్కగా ఉంది. ఇరు జట్ల మధ్య నేడు మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో లంకపై అఫ్గాన్ పైచేయి సాధించినా ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఈ రెండు జట్ల తొలి మ్యాచ్ ప్రదర్శన చూస్తే ఎవరైనా ఈ పోరులో శ్రీలంకకు కష్టాలు తప్పవనే అంటారు. పేలవమైన బ్యాటింగ్, బౌలింగ్‌తో శ్రీలంక 10 వికెట్ల తేడాతో కివీస్ చేతిలో పరాభవం చవిచూసింది. కెప్టెన్ కరుణరత్నే మినహా ఇంకెవరూ నిలబడే సాహసమే చేయలేదు. 11 మందిలో ఏకంగా ఎనిమిది మంది సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇక బౌలింగ్‌లో లంక ఆశలన్నీ సీనియర్ పేసర్ మలింగపైనే. కానీ అతను కూడా ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో జట్టు పరిస్థితి ఘోరంగా మారింది. గత మ్యాచ్‌లో డకౌటైన మాథ్యూస్ ఆల్‌రౌండర్‌గా విజయవంతమైతేనే జట్టు పరిస్థితిలో మార్పు రావొచ్చు. మరోవైపు గుల్బదిన్ నైబ్ సారథ్యంలోని అఫ్గానిస్తాన్ కూడా తొలి మ్యాచ్‌లో ఓడింది... కానీ ప్రపంచకప్‌లో అదివ్వతీయమైన రికార్డు ఉన్న ఆసీస్‌ను సమర్థంగా ఎదుర్కొంది. ఓపెనర్లు షహజాద్, హజ్రతుల్లా డకౌట్ కావడం, ఆల్‌రౌండర్ నబీ విఫలమవడంతో తడబడింది. లేదంటే మరింత మెరుగైన స్కోరు చేసేది. ఈ మ్యాచ్‌లో వీళ్లంతా కష్టపడితే మాత్రం అఫ్గాన్ బోణీ అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఇప్పుడున్న పరిస్థితుల్లో లంక కంటే అఫ్గానే మెరుగైన ఆల్‌రౌండ్ జట్టుగా సమతూకంతో ఉంది. ముఖాముఖిగా ఇప్పటి వరకు శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడ్డాయి. రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక నెగ్గగా... మరో మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ గెలిచింది.

భారత్ 'ఎ' ఘనవిజయం

హుబ్లీ: శ్రీలంక 'ఎ' జట్టుతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో భారత్ 'ఎ' జట్టు 152 పరుగుల ఆధిక్యంతో ఘనవిజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 430 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 'ఎ' రెండో ఇన్నింగ్స్‌లో 277 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోరు 210/7తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక 'ఎ' మరో 67 పరుగులు జోడించి మిగతా మూడు వికెట్లు కోల్పోయింది. భారత్ 'ఎ' బౌలర్లలో లెగ్ స్పిన్నర్ రాహుల్ చహర్ 112 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. శివమ్ దూబేకు రెండు వికెట్లు లభించగా... సందీప్ వారియర్, ఆదిత్య సర్వతే, జయంత్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు. భారత్ 'ఎ' తరఫున తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ సెంచరీ సాధించిన ఆంధ్ర రంజీ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పురస్కారం లభించింది. భారత్ 'ఎ' తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేయగా... శ్రీలంక 'ఎ' 212 పరుగులకు ఆలౌటైంది. భారత్ 'ఎ' రెండో ఇన్నింగ్స్‌లో 372 పరుగులు సాధించి శ్రీలంక 'ఎ'కు 430 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ రెండు జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్ ఈనెల 6న తొలి మ్యాచ్‌తో మొదలవుతుంది.

జొకోవిచ్ కొత్త చరిత్ర

- వరుసగా పదోసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిక
- ఈ ఘనత సాధించిన తొలి ప్లేయర్

పారిస్: ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో అరుదైన ఘనత సాధించాడు. ఓపెన్ శకంలో వరుసగా పదేళ్లు ఈ టోర్నీలో కనీసం క్వార్టర్ ఫైనల్‌కు చేరిన తొలి ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో జొకోవిచ్ 6-3, 6-2, 6-2తో జాన్ లెనార్డ్ స్ట్రాఫ్ (జర్మనీ)పై అలవోకగా గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు. 2005 నుంచి క్రమం తప్పకుండా ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతున్న జొకోవిచ్ 2010 నుంచి ఇప్పటివరకు నాలుగుసార్లు క్వార్టర్ ఫైనల్‌కు, రెండుసార్లు సెమీఫైనల్‌కు, నాలుగుసార్లు ఫైనల్‌కు చేరుకున్నాడు. బుధవారం జరిగే క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)తో జొకోవిచ్ ఆడతాడు. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో జ్వెరెవ్ 3-6, 6-2, 6-2, 7-6 (7/5)తో తొమ్మిదో సీడ్ ఫాగ్‌నిని (ఇటలీ)పై... ఏడో సీడ్ నిషికోరి (జపాన్) 6-2, 6-7 (8/10), 6-2, 6-7 (8/10), 7-5తో బెనోయిట్ పెయిర్ (ఫ్రాన్స్)పై, నాలుగో సీడ్ డొమినిక్ థీమ్ (ఆస్ట్రియా) 6-4, 6-4, 6-2తో మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్)పై గెలుపొంది క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. పెయిర్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్ణాయక ఐదో సెట్‌లో నిషికోరి 1-4, 3-5తో వెనుకబడినప్పటికీ పుంజుకొని నెగ్గడం విశేషం. క్వార్టర్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్‌తో నిషికోరి తలపడతాడు.

క్వార్టర్స్‌లో హలెప్, కీస్

మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సిమోనా హలెప్ (రొమేనియా), ఎనిమిదో సీడ్ యాష్లే బార్టీ (ఆస్ట్రేలియా), 14వ సీడ్ మాడిసన్ కీస్ (అమెరికా), అన్‌సీడెడ్ అనిసిమోవా (అమెరికా) క్వార్టర్ ఫైనల్లోకి చేరారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో హలెప్ 6-1, 6-0తో స్వియాటెక్ (పోలాండ్)పై, యాష్లే బార్టీ 6-3, 3-6, 6-0తో సోఫియా కెనిన్ (అమెరికా)పై, కీస్ 6-2, 6-4తో సినియకోవా (చెక్ రిపబ్లిక్)పై, 17 ఏళ్ల అనిసిమోవా 6-3, 6-0తో క్వాలిఫయర్ అలియోనా బొల్సోవా (స్పెయిన్)పై విజయం సాధించారు. మూడో రౌండ్‌లో టాప్ సీడ్ నయోమి ఒసాకా (జపాన్)పై నెగ్గిన సినియకోవా, అమెరికా దిగ్గజం సెరెనాను ఓడించిన సోఫియా కెనిన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో మాత్రం తడబడ్డారు.

వైజాగ్‌లో టెస్టు, వన్డే హైదరాబాద్‌లో టి20

టీమిండియా 'హోమ్' సీజన్ షెడ్యూల్ ప్రకటన

న్యూఢిల్లీ: ప్రపంచకప్ అనంతరం భారత్‌లో జరిగే ద్వైపాక్షిక సిరీస్‌ల షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సోమవారం ప్రకటించింది. 2019-20 సీజన్‌కుగానూ స్వదేశంలో జరుగనున్న 5 టెస్టులు, 9 వన్డేలు, 12 టి20ల్లో భారత్ వేర్వేరు జట్లతో తలపడనుంది. సెప్టెంబర్ 15న దక్షిణాఫ్రికాతో మొదలయ్యే 'ఫ్రీడమ్ కప్' ట్రోఫీతో 'భారత హోమ్ సీజన్' ప్రారంభమవుతుంది. ఫ్రీడమ్ కప్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో మూడు టి20లు, మూడు టెస్టులు జరుగుతాయి. అక్టోబర్ 2 నుంచి 6 వరకు జరిగే తొలి టెస్టుకు వైజాగ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అనంతరం నవంబర్‌లో భారత్‌లో పర్యటించనున్న బంగ్లాదేశ్ 3 టి20లు, రెండు టెస్టులు ఆడుతుంది. తర్వాత డిసెంబర్ 6 నుంచి 22 వరకు వెస్టిండీస్ పర్యటిస్తుంది. ఇందులో భాగంగా జరుగనున్న 3 టి20ల్లో చివరి మ్యాచ్‌కు హైదరాబాద్... 3 వన్డేల్లో రెండో మ్యాచ్‌కు వైజాగ్ వేదికలుగా ఉన్నాయి. డిసెంబర్ 6న ముంబైలో తొలి టి20, 8న తిరువనంతపురంలో రెండో టి20, 11న హైదరాబాద్‌లో మూడో టి20 జరుగుతాయి. డిసెంబర్ 15న చెన్నైలో తొలి వన్డే, 18న వైజాగ్‌లో రెండో వన్డే, 22న కటక్‌లో మూడో వన్డే జరుగుతాయి. తర్వాత జింబాబ్వేతో 3 మ్యాచ్‌ల టి20 సిరీస్ (జనవరి 5-10)... ఆస్ట్రేలియా (జనవరి 14-19), దక్షిణాఫ్రికా (మార్చి 12-18)లతో వరుసగా 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లు జరుగుతాయి. మార్చి 18న దక్షిణాఫ్రికాతో జరిగే చివరి మ్యాచ్‌తో భారత హోమ్ సీజన్ ముగుస్తుంది.

ఇక సంచలనం అనకండి: మొర్తజా

లండన్: ఇకపై తమ జట్టు పెద్ద జట్లను ఓడిస్తే అది సంచలనం కానే కాదని బంగ్లాదేశ్ కెప్టెన్ మొర్తజా అన్నాడు. ప్రపంచకప్‌లో తమ తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఓడించిన బంగ్లాదేశ్ శుభారంభం చేసింది. 'క్రికెట్‌లో బంగ్లా సాధించిన ప్రగతి ఇది. ఇంకా దీన్ని మీరు ఆశ్చర్యంగానో, సంచలనంగానో చూడొద్దు. మేం సర్వశక్తులు ఒడ్డితే ఏదైనా సాధిస్తామని మాకు తెలుసు. కానీ కొందరు బంగ్లా బాగును కోరుకోవట్లేదు. అయితే మేం మాత్రం ఆటపైనే దృష్టిసారిస్తాం. ఎవరేమనుకుంటే మాకేంటి' అని మొర్తజా అన్నాడు. 2007 వన్డే ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ ఆట ఎదుగుతూ వచ్చిందని ఆల్‌రౌండర్ షకీబ్ తెలిపాడు. ఆ మెగా ఈవెంట్‌లో బంగ్లాదేశ్... భారత్, దక్షిణాఫ్రికాలను కంగుతినిపించింది.

శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం జడ్జి

ఆలయం వెలుపల జస్టిస్ ఇందిరా బెనర్జీ

తిరుమల: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ సోమవారం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆమెను ఆశీర్వదించారు. టీటీడీ అధికారులు తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటంతో సత్కరించారు.

కేకే లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

పలు రైళ్ల గమ్యం కుదింపు

తాటిచెట్లపాలెం (విశాఖ): కొత్తవలస-కిరండూల్ లైన్లో చత్రిపుత్-మల్లిగుడ సెక్షన్ పరిధిలో సోమవారం ఉదయం 11.45 గంటల సమయంలో గూడ్స్ రైలు ముందు భాగం పట్టాలు తప్పింది. రైల్వే అధికారులు, సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి మధ్యాహ్నం 2.45 గంటలకు పూర్తిచేశారు. రాత్రి 9 గంటల తరువాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించవచ్చని అధికారిక సమాచారం. ఈ కారణంగా సోమవారం విశాఖ నుండి బయల్దేరిన విశాఖ- కిరండూల్ (58501) పాసింజర్‌ను కోరాపుట్ వరకే నడిపారు. అక్కడ నుండి కిరండూల్-విశాఖ (58502) పాసింజర్‌గా విశాఖకు నడిపారు. అలాగే కిరండూల్‌లో బయల్దేరిన కిరండూల్ -విశాఖ (58502) పాసింజర్‌ను జైపూర్ వరకే నడిపి, అక్కడ నుండి విశాఖ-కిరండూల్ (58501) పాసింజర్‌గా కిరండూల్‌కు నడిపారు.

అవినీతిరహిత పాలన సాధనలో.. సీఎం జగన్‌కు సహకరించాలి

మాజీ మంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: అవినీతిరహిత పాలన ద్వారా నీతివంతమైన సమాజ నిర్మాణంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించాలని మాజీ మంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు అభిలషించారు. శ్రీకాకుళంలోని తన నివాసంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు ప్రజలిచ్చిన తీర్పు మేరకు ఏవిధంగా ప్రభుత్వాన్ని నడపాలనే విషయమై ఒక స్పష్టమైన వైఖరితో ఉన్నారన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం సీబీఐని ఈ రాష్ట్రంలో దర్యాప్తునకు అనుమతించకుండా ఆదేశాలిస్తే, ఆ ఉత్తర్వులను జగన్‌మోహన్‌రెడ్డి రద్దు చేయడమే దీనికి నిదర్శనమని అన్నారు. నీతిమంతమైన పాలన అందించాలన్న తన లక్ష్యానికి ఈ నిర్ణయం అద్దం పడుతోందన్నారు. ఇలాంటి సందర్భంలో పార్టీలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సీఎంకు సహకరించాలని అభిప్రాయపడ్డారు.

'గ్రామ సచివాలయ ఉద్యోగాల నియామకాల్లో సమతుల్యం పాటించాలి'

సాక్షి, అమరావతి: గ్రామ సచివాలయ ఉద్యోగాల నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి సాకే శైలజానాథ్.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ కోసం ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీరును నియమించడం హర్షణీయమని.. అయితే జన్మభూమి కమిటీల్లా విఫల వ్యవస్థ కాకూడదన్నారు. అర్హత ప్రాతిపదికన నియామకాలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో ఏపీకి కేటాయించిన భవనాలను తెలంగాణ ప్రభుత్వానికి గవర్నర్ అప్పగించడంపై అభ్యంతరం లేదనీ.. విభజన సమయంలో 58-42 నిష్పత్తిలో ఆస్తుల పంపకం జరగాలని నిర్ణయించారని, ఆ మేరకు ఆస్తుల విభజన చేయాలన్నారు.

వివాదాన్ని సత్వరమే పరిష్కరించండి

ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ కార్యదర్శి కేపీ రావు

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ వివాదాన్ని పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ కార్యదర్శి కేపీ రావు డిమాండ్ చేశారు. ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ధర్మాన కృష్ణదాస్ ఎన్నిక చెల్లదన్నారు. స్పోర్ట్స్ కోడ్ ప్రకారం కృష్ణదాస్ అనర్హుడని చెప్పారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపు రాదని, నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు జరిగాయని ఆరోపించారు. 2015లో ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేశారని, ఆ రిజిస్ట్రేషన్ ప్రకారం చైర్మన్‌గా ఎంపీ విజయసాయిరెడ్డి ఎన్నిక చెల్లదన్నారు. సోమవారం విజయవాడలో విలేకరులతో కేపీ రావు మాట్లాడుతూ, వివాద పరిష్కార చర్చల కోసం ప్రభుత్వం నుంచి తనను ఆహ్వానించాలని, ఇందుకోసం వారం పాటు ఫోన్‌కాల్ కోసం తాను ఎదురు చూస్తానని, కాల్ రాకపోతే తాను కోర్టులోనే తేల్చుకుంటానన్నారు.

టీచర్ల పనితీరు బాగుంటేనే పదోన్నతులు, వేతనాలు

జాతీయ నూతన విద్యావిధానంలో కేంద్రం ప్రతిపాదన

యూనివర్సిటీల పరిధిలోకి టీచర్ ఎడ్యుకేషన్

సాక్షి, అమరావతి:

విద్యారంగంలో సీనియార్టీ ప్రాతిపదికగా పదోన్నతులు, వేతనాల పెంపుకు ఇకపై కాలం చెల్లినట్లే. పని తీరు బాగాలేకపోయినా... కొంతమంది టీచర్లు సీనియార్టీ పేరుతో పదోన్నతులు పొందుతున్నారు. పనితీరు సరిగా లేని ఇలాంటి అధికారుల నేతృత్వంలో ఆయా విభాగాల పరిస్థితి కూడా దిగజారుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఇకపై సీనియార్టీ ఆధారంగా కాకుండా పనితీరు, సామర్థ్యాలను అనుసరించే ప్రమోషన్లు, జీతాల పెంపు, స్పెషల్ ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని భావిస్తోంది. జాతీయ నూతన విద్యావిధానం-2019లో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు చేసింది.

ఉపాధ్యాయులకు నైపుణ్యాల పెంపు

ప్రస్తుత విధానం వల్ల ప్రతిపాదిత లక్ష్యాలు నెరవేరడం లేదని, ఇకపై వృత్తిపరమైన ప్రోత్సాహకాలు సర్వీసు సీనియార్టీని బట్టి కాకుండా, కేవలం పనితీరు ప్రకారమే ఉంటాయని ప్రతిపాదనల్లో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. టీచర్ల పనితీరుని అంచనా వేయడానికి జాతీయ విద్యాపరిశోధన, శిక్షణాట మండలి (ఎన్‌సీఈఆర్టీ), జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ)ల ఆధ్వర్యంలో 'నేషనల్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ ఫర్ టీచర్స్' (ఎన్‌పీఎస్‌టీ)ను ప్రకటించనున్నాయి. 2022 నాటికల్లా రాష్ట్రాల విద్యాపరిశోధన, శిక్షణా మండళ్లు కూడా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయ వృత్తి సామర్థ్య ప్రమాణాలను (స్టేట్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ ఫర్ టీచర్స్-ఎస్‌సీఎస్‌టీ) రూపొందించుకుంటాయి.

పనితీరే కీలకం

ఈ ప్రమాణాలను అనుసరించి ప్రొబేషనరీ తరువాత టీచర్ల ట్రాక్ రికార్డును మదింపు చేస్తారు. దాని ఆధారంగా వృత్తిపరమైన సామర్థ్యాల పెంపు అంచనాలు, ఆపై వేతనాల పెంపు, పదోన్నతులు ఇతర ప్రోత్సాహకాలు అమల్లోకి వస్తాయి.ఎన్‌పీఎస్‌టీ, ఎస్‌పీఎస్‌టీలను ప్రీసర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలకు కూడా అనువర్తింప చేయనున్నారు. టీచర్ల పనితీరును తొలుత ఆయా స్కూళ్ల హెడ్మాస్టర్లు, ఆపై బీఈఓలు, ఆతరువాత డీఈఓలు సమీక్షించి వాటి ఆధారంగా తదుపరి కార్యాచరణ రూపొందిస్తారు.



ఉపాధ్యాయ విద్యలోనూ మార్పులు

ప్రస్తుతం ప్రత్యేకంగా ఉన్న ఉపాధ్యాయ విద్యను బహుళ విభాగ కాలేజీల్లో, యూనివర్సిటీల్లో భాగం చేయనున్నారు. ఏ ఉపాధ్యాయ విద్యా కోర్సు అయినా కనీస కాలపరిమితి నాలుగేళ్లు ఉండనుంది. టీచింగ్ ప్రొఫెషన్లోకి ప్రతిభావంతులైన విద్యార్థులు వచ్చేలా మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్పులను అందించనున్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలోని విద్యార్థులకు, ముఖ్యంగా విద్యార్థినులకు వీటిని అమలు చేయనున్నారు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లో టీచర్ల కొరత తగ్గే అవకాశముంది. ఎన్‌టీపీ స్కోరు ఆధారంగా నిపుణులైన టీచర్లను నియమిస్తారు. ప్రస్తుతం టెట్‌లోని ప్రశ్నలు ఉపాధ్యాయులకు కావలసిన అన్ని పార్శ్వాలను స్పృశించేలా రూపొందించాల్సి ఉంటుందని నివేదికలో పేర్కొంది. పారాటీచర్ల నియామకాల విధానాన్ని క్రమేణా తొలగించాలని అభిప్రాయపడింది. టీచర్ల బదిలీల విధానంలోనూ మార్పులు సూచించింది. టీచర్, విద్యార్థి మధ్య సౌహార్దపూరిత వాతావరణం ఏర్పడేందుకు వీలుగా నిర్ణీత కాలపరిమితి వరకు బదిలీలు చేయరాదని పేర్కొంది.

లోపాలు గుర్తించినా...

దేశంలోని 17వేల ఉపాధ్యాయ విద్యాసంస్థల్లో 92 శాతం సంస్థల్లో సరైన ప్రమాణాలు లేవని సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ జేఎస్ వర్మ కమిషన్ తేల్చి చెప్పింది. భవనాలు, ఇతర కనీస మౌలిక ఏర్పాట్లు కూడా లేకుండానే ఈ సంస్థలు నడుస్తున్నాయని, చివరకు డబ్బులతో డిగ్రీలు వచ్చే పరిస్థితి నెలకొందని కమిషన్ స్పష్టం చేసింది. ఈ కమిషన్ 2012లోనే నివేదిక ఇచ్చినా ఉపాధ్యాయ విద్యా వ్యవస్థలోని లోపాలు తగ్గలేదు సరికదా మరింత పెరిగాయి. మరోపక్క దేశవ్యాప్తంగా 10 లక్షల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:60గా కూడా ఉంది. ముఖ్యంగా సబ్జెక్టు టీచర్లు లేరని నివేదికలో పేర్కొంది.

టీడీపీలో వర్గ విభేదాలు

- ఇఫ్తార్ విందు సాక్షిగా బట్టబయలు
- చంద్రబాబు, లోకేష్ హాజరు ..
- ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే వంశీ, కొనకళ్ల తదితరులు గైర్హాజరు
- అంటీ ముట్టనట్లుగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

సాక్షి, విజయవాడ: తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆ పార్టీలోని వర్గ విభేదాలు బైటపడ్డాయి. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ ఇఫ్తార్ విందులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లు పాల్గొన్నారు. టీడీపీ ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వంశీ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణలు గైర్హాజరయ్యారు. దేవినేని ఉమతో మొదటనుంచీ దూరంగా ఉన్న వీరు ఈ కార్యక్రమానికి రాకపోవడం ఆపార్టీలో చర్చనీయాశంగా మారింది.

ఉమ వ్యవహారశైలి నచ్చక...

తెలుగు దేశం పార్టీ కృష్ణా జిల్లా విభాగం ఆధ్వర్యంలో విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో ఇఫ్తార్ విందు సోమవారం నిర్వహించారు. వారం క్రితమే ఈ విషయాన్ని మాజీ మంత్రి దేవినేని పార్టీ నాయకులకు తెలియజేశారు. అయితే ఆయన వ్యవహారశైలితో మొదటి నుంచీ దూరం పాటిస్తున్న మరో గ్రూపు నాయకులు విందు కార్యక్రమానికీ గైర్హాజరయ్యారు. ఇఫ్తార్ విందు ఉన్న రోజునే ఎంపీ కేశినేని నాని ఢిల్లీ పర్యటన పెట్టుకుని వెళ్లిపోయారు. దేవినేని ఉమాతో తొలి నుంచి కేశినేని నానికి విభేదాలున్నాయి. దీనికి తోడు ఎన్నికల్లోనూ కేశినేనిని ఓడించేందుకు దేవినేని ఉమా శక్తి వంచన లేకుండా పనిచేశారని ఆపార్టీ నాయకులే చెబుతున్నారు. అయితే కేశినేని నాని గెలుపొందగా.. దేవినేని ఉమా ఓటమి చెందారు. తనకు వ్యతిరేకంగా పనిచేసిన ఉమాతో కలిసి వేదిక పంచుకోవడం ఇష్టంలేకనే కేశినేని నాని ఢిల్లీ పర్యటన పెట్టుకున్నారని ఆయన అనుచరుల నుంచి అందిన సమాచారం. మాజీ ఎంపీ కొనకళ్ల కూడా ఈ విందుకు దూరంగా ఉన్నారు. తొలినుంచీ ఉమాను వ్యతిరేకించే గన్నవరం ఎమ్మెల్యే వంశీ కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వచ్చినా అంటీ ముట్టనట్లుగా వ్యవహరించారు. వచ్చిన ఇతర నాయకులంతా ఇటీవలి ఎన్నికల్లో పార్టీ పరాజయం గురించి, పార్టీలోని గ్రూపు తగాదాల గురించే చర్చించుకున్నారు. ఇప్పటికైనా దేవినేని ఉమాను పక్కన పెట్టి, అన్ని వర్గాలతో సఖ్యతగా ఉండే వారిని ప్రోత్సహించే విధంగా చంద్రబాబు చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పార్టీ మరింత మూల్యం చెల్లించాల్సి వస్తుందని పార్టీ నాయకులు చర్చల్లో అభిప్రాయపడ్డారు.

వచ్చే నెల 7న మాదిగల ఆత్మగౌరవ జాతర

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడిలో మాదిగల ఆత్మగౌరవ జాతర నిర్వహిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చెప్పారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. జాతరను విజయవంతం చేయాలని కోరుతూ.. వచ్చే నెల ఐదో తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించనున్నట్లు వివరించారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వైఎస్ జగన్‌కు కృష్ణమాదిగ శుభాకాంక్షలు తెలిపారు.

రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీ పూర్తి

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో సీట్ల భర్తీ నిమిత్తం గుంటూరు పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్ష భవన్‌లో గత మూడు రోజులుగా నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ముగిసింది. గత నెల 9న జరిగిన ఏపీఆర్‌డీసీ సెట్‌లో ర్యాంకులు పొందిన విద్యార్థులకు నాగార్జున సాగర్ కాలేజీ (బాలుర), కర్నూలులోని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్)లో సీట్లను భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌లో ఇప్పటికే లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్స్ అనుబంధ కోర్సుల్లో సీట్లను భర్తీ చేయగా, చివరి రోజైన సోమవారం ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగాల్లో సీట్లను భర్తీ చేశారు. సిల్వర్ జూబ్లీ కాలేజీలో 64 సీట్లు భర్తీ కాగా, 10 సీట్లు మిగిలాయి. నాగార్జునసాగర్ కాలేజీలో 52 సీట్లు భర్తీ కాగా, ఏడు సీట్లు మిగిలాయి. ఈ సందర్భంగా కౌన్సెలింగ్‌కు హాజరైన వారిలో ముగ్గురు టాప్ ర్యాంకర్లకు ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఎం.నాగభూషణ శర్మ సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్లు అందజేశారు.

వైద్య ఆరోగ్యశాఖలో కమీషన్ల కక్కుర్తి

- రాజకీయ నేతలు, అధికారుల కుమ్మక్కు
- కమీషన్లు ఇవ్వకుంటే నిర్మాణ పనుల అడ్డగింత
- రూ.వందల కోట్ల విలువైన పనులు ఇప్పటికీ పెండింగ్‌లోనే...

సాక్షి, అమరావతి: వైద్య ఆరోగ్యశాఖలో జరగాల్సిన పనులకు రాజకీయ నేతలు, కొందరు అధికారులు అడ్డంకిగా మారారు. ఏ పని చేపట్టినా సంవత్సరాల తరబడి చెయ్యకపోవడం, నచ్చిన కంపెనీకి కాంట్రాక్టు రాకపోతే పదేపదే టెండర్లు నిర్వహించడం.. వెరసి అవినీతి జబ్బు నిలువెల్లా ఆవహించింది. ప్రతి జిల్లాలోనూ ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయారు. వైద్య ఆరోగ్య శాఖలో నిర్మాణ పనులను పర్యవేక్షించేది రాష్ట్ర మౌలిక వైద్య సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎంఎస్ ఐడీసీ) ఇంజనీర్లే. కొందరు రాజకీయ నేతలు ఇంజనీర్లతో కుమ్మక్కై పలు నిర్మాణ పనుల్లో భారీగా కమీషన్లు నొక్కేశారు. గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఆస్పత్రి భవనం నిర్మాణం జరగ్గా తెలుగుదేశం పార్టీ నేత రంగంలోకి దిగారు. రూ.6 కోట్ల పనికి తన వాటా కింద రూ.70 లక్షలు కమీషన్ తీసుకుని చివరకు కాంట్రాక్టర్ పరారయ్యేలా చేశారు. గుంటూరు జిల్లాకు చెందిన ఓ ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ కూడా ఇలాగే కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు డిమాండ్ చేశారు. దాంతో సదరు కాంట్రాక్టర్ పనులు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడు. ఓవైపు రాజకీయ నాయకులు, మరోవైపు ఏఈ నుంచి ఎస్ఈల వరకూ కమీషన్ల కక్కుర్తి వల్ల నిర్మాణ పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. కర్నూలులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.125 కోట్లు మంజూరు చేసింది. కానీ, ఇప్పటికీ కనీసం పునాదులు కూడా వెయ్యలేకపోయారు.

పెండింగ్‌లో ఉన్న కొన్ని కీలకమైన పనులు

పెండింగ్ పనులు	ప్రాజెక్టు వ్యయం (రూ.లక్షల్లో)
ఎంసీహెచ్ భవనం, కాకినాడ	630
ఎస్వీ మెడికల్ కళాశాల హాస్టల్	247
గైనిక్ వార్డు మరమ్మతులు, కర్నూలు	315
అకడెమిక్ బ్లాక్, ఏఎంసీ, విశాఖపట్నం	4,000
టీబీ ఐసోలేషన్ బ్లాక్, నెల్లూరు	1,250
బర్న్ ఇంజూరిస్ వార్డ్-4 జిల్లాలు	870
పీజీ సీట్ల పెంపునకు మౌలిక వసతులు	2,155
ట్రామాకేర్, కాకినాడ	150
స్కిల్ సెంటర్ నిర్మాణాలు	280
క్యాన్సర్ ఆస్పత్రి, కర్నూలు	12,500

రేయ్.. అడ్డంగా నరుకుతాం

- మీ ఇంటిముందు బాంబులేస్తాం
- డ్రిప్ పైపులు, బోరు ధ్వంసం చేస్తా..
- మడసంగా ఉంటే ఉండు.. లేదంటే ఈడ్చి ఈడ్చి కొడతాం
- రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పరిటాల శ్రీరామ్ అనుచరుల బెదిరింపులు
- సామాజిక మాధ్యమాల్లో ఆడియో టేపుల హల్‌చల్
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

బెదిరించిన అమర్‌నాథ్ యాదవ్

బాధితుడు చాకలి ప్రతాప్

అనంతపురం: ఎన్నికల్లో ప్రజలు పరిటాల కుటుంబాన్ని ఓట్ల రూపంలో తిరస్కరించినా.. వారి అనుచరుల దౌర్జన్యాలు, బెదిరింపులకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. తాజాగా రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం గుంతపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చాకలి ప్రతాప్‌ను పరిటాల శ్రీరామ్ అనుచరులు బెదిరించిన ఆడియో టేపులు హల్‌చల్ చేస్తున్నాయి. మీ ఇంటి ముందు బాంబు లేస్తాం. మీ ఊరిలోనే నిన్ను అడ్డంపెట్టి నరుకుతామంటూ శ్రీరామ్ అనుచరుడు భానుకోటకు చెందిన బాలా అమర్‌నాథ్ యాదవ్ బెదిరించారు. గుంతపల్లికి చెందిన వినోద్‌కుమార్ యాదవ్, అక్కులప్ప, భానుకోటకు చెందిన రవితేజతో కలిసి అమర్‌నాథ్ బెదిరిస్తున్నాడని బాధితుడు వాపోతున్నాడు.

ఫోన్‌లో బెదిరింపుల వివరాలు ఇలా...

'రే పూ.. నేను కాలువ వద్ద ఉన్నాను. నీ బలగం ఎంతుందో అందర్నీ పిలుచుకురా తేల్చుకుందాం. తోటలో బోర్లు వేయించుకున్నావు, అక్కడ నీ డ్రిప్ పైపులు, బోరును ధ్వంసం చేస్తా. ఎవరనుకుంటున్నావ్ రా నన్ను. ఇంటికాటికి వచ్చి చంపుతా లం.. కొడకా. మేము అనుకుంటే నిన్ను తగరకుంటలోనైనా చంపుతాం. ఇద్దరు బిడ్డలున్నారు బతకాలని ఉందా లేదారా? నా కొడకా. బట్టలు ఉతికేదాంట్లో వేస్తాం. ఈడ్చిఈడ్చి కొడతాం. మడసంగా ఉంటే ఉండు, లేదంటే నువ్వు దొరికినావంటే చంపుతాం రే. మాకు పోలీసులు, లాయర్లున్నారు. అడ్డంపెట్టి నరుకుతాం. మొన్న వచ్చినాం కొట్టేందుకు, ఏమంటే మీరు అక్కడ లేరు. కానిస్టేబుల్ కూడా వద్దని చెప్పాడు. ఎక్స్‌ట్రాలు దెం...నారో ఐదేళ్లే మీ ప్రభుత్వం. తర్వాత నిన్నే ఫస్టు చంపేది. నాకు పెళ్లికూడా కాలేదు. మాట చెబుతున్నా చూడు కచ్చితంగా బాంబులేసి చంపుతా. మీరు భానుకోట బోయొళ్లకు చెప్పినా వారంతా నా ఫ్రెండ్సే. కిట్టప్ప కొడుకులు, ఎవరైనా సరే అందరూ నాకు తెలిసి నోళ్లే' నంటూ బెదిరించడం కలకలం రేపుతోంది.

ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

రెండు రోజుల కిందట బాధితుడు చాకలి ప్రతాప్ కనగానపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. బెదిరింపు టేపులు, బెదిరించిన వారి వివరాలు అందజేసినా కేసుకూడా కట్టలేదు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పోలీసులతో మాట్లాడగా.. బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఆడియో టేపులతోసహా ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని, పైగా తమపైనే బైండోవర్ కేసు నమోదు చేశారని బాధితుడి సోదరుడు చాకలి నరసింహులు వాపోయాడు.

కేసు నమోదు చేస్తాం: ఎస్ఐ

బాధితుడి ఫిర్యాదు తీసుకున్నాం. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం. బాధితుడి సోదరుడితో మాట్లాడాను తప్ప బైండోవర్ కేసు పెట్టలేదు. విచారించి నిందితులపై కేసు నమోదు చేస్తాం.

సిండికేట్ బ్యాంక్ SyndicateBank
స్టేస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఫ్లాట్ నం.104, 1వ అంతస్తు, గోల్డెన్ ఎడిఫైస్ హౌస్ కాంప్లెక్స్, ఖైరతాబాద్ హైదరాబాద్-తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-23322157

షోకాజ్ నోటీస్ తేది: 03.06.2019

1.శ్రీ లక్ష్మి స్వర్ణాంధ్ర పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించువారు: శ్రీ మెండా వెంకటరమణమూర్తి, డి.నం.15-12, మెండావారి స్ట్రీట్, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఇక మీదట పార్టీగా రిఫర్ చేయబడును)

2. శ్రీ వెంకటరమణ మూర్తి మెండా, మేనేజింగ్ డైరెక్టర్ మెసర్స్ శ్రీ లక్ష్మి స్వర్ణాంధ్ర పేపర్‌మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డి.నం.15-12, మెండావారి స్ట్రీట్, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మీచే వినియోగించుకోబడిన రుణాలకు సంబంధించి అవి 31.05.2019 నాటికి రూ.21,57,49,904.81 (ఇరవై ఒక్క కోట్ల యాభై ఏడు లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల నాలుగు రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) చెల్లించవలసిన మిగులు బకాయిలో NPA అయిఉన్నవి. మాస్టర్ సర్క్యులర్ DBOD No.CID.BC.3/20.06.003/2014-15 తేది: 01 జూలై, 2014లో RBI చే నిర్దేశించబడిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా మిమ్మల్ని ఎందుకు ఉద్దేశపూర్వక డిఫాల్టర్లుగా పరిగణించరాదో కారణం తెలుపవలసిందిగా మిమ్మల్ని కోరుతూ మేము సవివరమైన నోటీసును రిజిస్టర్ పోస్ట్/స్పీడ్ పోస్ట్ ద్వారా మీకు జారీ చేశాము. అది దిగువ తెలిపిన రిమార్కులతో బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది.

"అట్టి వ్యక్తి చిరునామాలో లేరు."

దిగువ సంతకందారు నుంచి పోస్టల్ అథారిటీలచే తిప్పి పంపబడిన ఒరిజినల్ నోటీసు/కవరును తీసుకోవాల్సిందిగా మరియు ఈరోజు నుంచి ఏడు రోజుల లోగా సదరు షోకాజ్ నోటీసుకు మీ ప్రతిస్పందన దాఖలు చేయవలసిందిగా మీకు సూచించదమైనది, లేనట్లయితే మీకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ఈ విషయమై ఏకపక్షంగా మేము ముందుకు సాగుతాము. మరిన్ని మరియు పూర్తి వివరాల కోసం ఏ పనిరోజునైనా మీరు బ్రాంచ్‌కు రమ్మని పిలువబడతారు.

సం/-
బ్రాంచ్ హెడ్

VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)
'e' Procurement Shoft Tender Notice
No. Rc. PD3-107302/2019, Dt. :03-06-2019

Sl. No.	Name of work	Estimate Amount
1.	Park Works : Operation & Maintenance of Prasthana, Pragathi Parks and Bandar Canal bund and various Fountains (6 nos) in VMC for the period of One Year (April 2019 to March 2020) (Two Works)	Rs. 74,09,371.00
2.	Electrical Works : Supply of skilled Electricians on Contract basis (Two works) (Total 4 works)	

Download of bid documents starts : 04-06-2019 from 10.30 A.

హిందీపై కేంద్రం వెనక్కి

- హిందీ తప్పనిసరి నిబంధన తొలగింపు
- దక్షిణాది వ్యతిరేకతతో కేంద్రం వెనకడుగు
- సవరించిన విద్యా ముసాయిదా విడుదల

న్యూఢిల్లీ: హిందేయేతర రాష్ట్రాల్లో హిందీ భాషను తప్పనిసరిగా బోధించాలన్న నిబంధనపై కేంద్రం వెనక్కి తగ్గింది. శనివారం విడుదలయిన జాతీయ విద్యా విధానం ముసాయిదాలో హిందీయేతర రాష్ట్రాల్లో హిందీ భాషను తప్పనిసరిగా బోధించాలని ప్రతిపాదించారు.దీనిపై తమిళనాడు, కర్ణాటక సహా దక్షిణాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమయింది. హిందీని బలవంతంగా రుద్దేందుకు జరుగుతున్న ఈ ప్రయత్నానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని డీఎంకే వంటి పార్టీలు హెచ్చరించాయి. దాంతో కేంద్రం ముసాయిదాల ోంచి ఈ నిబంధనను తొలగించింది. సవరించిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదాను సోమవారం విడుదల చేసింది.' తాము నేర్చుకుంటున్న మూడు భాషల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ భాషలను మార్చుకోవాలనుకునే విద్యార్థులు 6, 7 గ్రేడుల్లో (తరగతులు) ఆ పని చేయవచ్చు. మాధ్యమిక పాఠశాల బోర్డు పరీక్షల్లో మూడు భాషల్లోనూ ప్రావీణ్యాన్ని ప్రదర్శించగలిగిన విద్యార్థులు ఆరు లేదా ఏడు తరగతుల్లో భాషను మార్చుకోవచ్చు.'అని సవరించిన ముసాయిదాలో పేర్కొన్నారు. భాషా నైపుణ్యంపై బోర్డు నిర్వహించే పరీక్షల్లో కేవలం ప్రాథమిక స్థాయిలోనే పరీక్ష ఉంటుందని తెలిపింది. హిందీయేతర ప్రాంతాల్లో హిందీని తప్పనిసరి భాషగా బోధించాలని ఇంతకు ముందు ముసాయిదాలో పేర్కొన్నారు. దీనిని తమిళనాడులోని డీఎంకే పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము ఐదు దశాబ్దాలుగా ద్విభాషా సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నామని, ఇప్పుడు త్రిభాషా సిద్ధాంతం పేరుతో తమపై బలవంతంగా హిందీని రుద్దడానికి ప్రయత్నిస్తే సహించబోమని డీఎంకే నేత స్టాలిన్ హెచ్చరించారు. బీజేపీ మిత్రపక్షమైన పీఎంకే కూడా ఈ ప్రతిపాదనను తొలగించాలని డిమాండు చేసింది. ఇది కేవలం ముసాయిదా మాత్రమేనని, అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే తుది విధానం రూపొందిస్తామని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పినా వ్యతిరేకత ఆగలేదు. దాంతో ఆ ప్రతిపాదనను తొలగించి కొత్త ముసాయిదాను కేంద్రం విడుదల చేసింది. హిందీ నిబంధనను తొలగించడం పట్ల డీఎంకే హర్షం వ్యక్తం చేసింది. తమ పార్టీ అధినేత కరుణానిధి సజీవంగానే ఉన్నారనడానికి కేంద్రం సవరణే నిదర్శనమన్నారు. కరుణానిధి 95వ జయంతి సందర్భంగా స్టాలిన్ పార్టీ జిల్లా కార్యదర్శులు,ఎంపీలు, ఎమ్మెల్యేలనుద్దేశించి ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. త్రిభాషా సిద్ధాంతం ప్రతిపాదనను తిరస్కరిస్తూ సమావేశం తీర్మానం ఆమోదించింది. జాతీయ విద్యా విధానం ముసాయిదా నుంచి హిందీ తప్పనిసరి నిబంధనను తొలగించడం పట్ల కాంగ్రెస్ నేత మర్రి శశిధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ఫలానా భాష వల్ల తనకు లాభముందని అనుకుంటే ఆ భాష నేర్చుకోవచ్చని అంతేకాని వారిపై బలవంతంగా ఏ భాషనూ రుద్దరాదని హైదరాబాద్‌లో అన్నారు. గతంలో త్రిభాషా సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నాలు, దానికెదురైన వ్యతిరేకతలను ఆయన గుర్తు చేశారు. దక్షిణాదిన హిందీ భాషను ప్రచారం చేస్తున్న దక్షిణ హిందీ ప్రచార సభను మరింత పటిష్టం చేయాలని ఆయన సూచించారు. బలవంతంపు హిందీ భాష ప్రతిపాదనను తొలగించడం పట్ల కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంతోషం వ్యక్తం చేశారు.' త్రిభాషా సిద్ధాంతం అవసరం లేదు. మాకు కన్నడ, ఇంగ్లీషు ఉన్నాయి. అవి చాలు. కన్నడకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం'అని మైసూరులో అన్నారు.

ఉడికిపోతున్న ఉత్తర భారతం

- రెండు దశాబ్దాలుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

జైపూర్: ఉత్తరభారతం వడగాడ్పులతో ఉడుకెత్తిపోతోంది. ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా నమోదైన 15 అత్యంత వేడి ప్రదేశాల్లో 10 ఉత్తర భారతంలోవే కావడం విశేషం. మిగతా ఐదు పాకిస్తాన్‌లో ఉన్నాయి. రాజస్థాన్‌లోని చురు (48.9 డిగ్రీలు) , శ్రీ గంగానగర్ (48.6 డిగ్రీలు)లు ఈ జాబితాలో మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి . తర్వాత స్థానాల్లో పాకిస్తాన్‌లోని జకోబాబాద్(48 డిగ్రీలు), ఉత్తర ప్రదేశ్‌లోని బండా(47.4డిగ్రీలు), హరియాణాలోని నర్నాల్(47.2డిగ్రీలు) ఉన్నాయి. ఈఐ డొరాడో వెదర్ వెబ్‌సైట్ ఈ వివరాలు వెల్లడించింది. శనివారం నుంచి అగర్తలలో ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం నమోదవుతున్నా ఈ ప్రాంతంలో ఎండలు మండిపోయాయి. దేశంలోని పర్వత ప్రాంతాల్లో గత రెండు దశాబ్దాలుగా ఎండ ఎక్కువుండే రోజులు పెరుగుతున్నాయని, ముస్సోరీ లాంటి ప్రాంతంలో ఈ జూన్ 1న 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయిందని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ మహాపాత్ర చెప్పారు. పశ్చిమ దిశ నుంచి వస్తున్న పొడిగాలులు పాకిస్తాన్, రాజస్తాన్ ఎడారుల్లోని వేడిని గ్రహించడమే ప్రస్తుతం వేడిగాలుల ఉధృతికి కారణమని ఆయన చెప్పారు. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ పెరుగుతుండటం వల్ల భూతలం బాగా వేడెక్కుతోందని,ఫలితంగా వేడిగాలులు ఎక్కువ కాలం కొనసాగుతున్నాయని, రెండు దశాబ్దాలుగా ఇలాంటి పరిస్థితిని గమనిస్తున్నామని మహాపాత్ర వివరించారు. 2010-2018 మధ్య కాలంలో దేశంలో వడగాడ్పుల కారణంగా 6,167 మంది చనిపోయారని, ఒక్క 2015లోనే 2,081 మంది వడగాడ్పులకు బలయ్యారు. మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే వడగాడ్పుగా పరిగణిస్తారు.

ఎన్ఎస్ఏగా మళ్లీ దోవల్

కేబినెట్ మంత్రి హోదా

న్యూఢిల్లీ: జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ – నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్)గా అజిత్ దోవల్ (74)ను కేంద్ర ప్రభుత్వం వరుసగా రెండోసారి నియమించింది. ఆయనకు కేంద్ర కేబినెట్ మంత్రి హోదాను కూడా తాజాగా కల్పించింది. దోవల్ 2014 మే 30న తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీకాలం గత నెల 30న ముగిసింది. దీంతో మరోసారి ఆయననే ఎన్ఎస్ఏగా నియమించామనీ, మే 31 నుంచి మొదలై వచ్చే ఐదేళ్లపాటు ఆయన ఈ పదవిలో ఉంటారని తెలుపుతూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులు సోమవారం బయటకు వచ్చాయి. 1968 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన దోవల్ 2005లో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) చీఫ్‌గా పదవీ విరమణ పొందారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టాక చేపట్టిన తొలి కీలక నియామకం ఇదే. నియామకాల కేబినెట్ కమిటీ దోవల్ నియామానికి ఆమోదం తెలిపినట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఐదేళ్ల తర్వాత మోదీ పదవి నుంచి దిగిపోయినప్పుడే దోవల్ పదవీ కాలం కూడా ముగుస్తుందని. వరుసగా రెండు పర్యాయాలు ఎన్ఎస్ఏగా నియమితులైన తొలి వ్యక్తి దోవలే. 2014 మే నెలలో ఆయన ఈ పదవి చేపట్టారు. అప్పటికి మంత్రి హోదా లేదు. అయితే మంత్రిస్థాయి వ్యక్తులతో తాము మాట్లాడతామని చైనా పట్టుబట్టడంతో అదే ఏడాది సెప్టెంబర్ నెలలో దోవల్‌కు కేంద్రం సహాయ మంత్రి హోదా కల్పించింది. ఉరీలో ఉగ్రవాద దాడి అనంతరం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ (లక్ష్యిత దాడులు) చేయడంలో దోవల్ కీలక పాత్ర పోషించారు. ఇటీవల పుల్వామా ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాక్‌లోని బాలాకోట్‌పై వాయుసేన జరిపిన దాడిలోనూ ఈయన పాత్ర కీలకం. శౌర్య పురస్కారమైన కీర్తి చక్రను అందుకున్న తొలి వ్యక్తి దోవలే. 1988లో మిజో తీవ్రవాద నాయకుడు లాల్ డెంగాను చర్చలకు ఒప్పించడంతో ఆయనకు ఈ అవార్డు దక్కింది. మిజో తీవ్రవాద సంస్థ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు మయన్మార్, చైనాల్లోకి ఆయన అప్పట్లో రహస్యంగా వెళ్లారు. దేశం లోపలే కాకుండా, సరిహద్దుల ఆవల నుంచి కూడా దేశానికి పొంచి ఉన్న ప్రమాదాల గురించి దోవల్ ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ ఉంటారు. 33 ఏళ్లపాటు ఐబీలో పనిచేశారు.

ఢిల్లీ మహిళలకు శుభవార్త

- బస్సు, మెట్రోల్లో వారికి ఉచిత ప్రయాణం
- ఢిల్లీ సీఎం ప్రకటన

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఢిల్లీ శాసన సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఇప్పటి నుంచే ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారు. దానిలోభాగంగా రాజధానిలో బస్సు, మెట్రో రైళ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. 'ఢిల్లీలో డిటీసీ, క్లస్టర్ బస్సులు, ఢిల్లీ మెట్రోలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. వారి ప్రయాణ ఖర్చుల్ని ప్రభుత్వం భరిస్తుంది' అని సోమవారం ఢిల్లీలో కేజ్రీవాల్ చెప్పారు. 2, 3 నెలల్లో దీన్ని అమలు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ప్రభుత్వంపై ఈ ఆర్థిక సంవత్సరంలో 7 నుంచి 8 వందల కోట్ల భారం పడుతుందన్నారు. ఈ ప్రతిపాదనకు సంబంధించి వారం రోజుల్లోగా నివేదిక అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఢిల్లీ మెట్రోలో రోజూ పాతిక లక్షల మంది ప్రయాణిస్తున్నారని, ఉచిత ప్రతిపాదన వల్ల ప్రయాణికుల సంఖ్య మరో లక్ష పెరిగే అవకాశం ఉందన్నారు. నగరంలో 1.50 లక్షల సీసీ కెమెరాల ఏర్పాటుకు టెండర్లు ఆమోదించామని తెలిపారు.ఈ డిసెంబరు నాటికి 70వేల కెమెరాలు అమర్చుతామన్నారు. కాగా, ఉచిత ప్రయాణ ప్రతిపాదనపై వ్యాఖ్యానించడానికి ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ నిరాకరించింది.

కేరళలో నిఫా కలకలం!

ఎర్నాకుళం ఆస్పత్రిలో మాస్కులు ధరించిన సిబ్బంది

తిరువనంతపురం: కేరళలో మళ్లీ నిఫా వైరస్ కలకలం సృష్టించింది. కొచిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థికి నిఫా వైరస్ సోకిందని వైద్యులు అనుమానిస్తున్నారు. దానిని ఇంకా నిర్ధారించాల్సి ఉంది. విద్యార్థికి సంబంధించిన రక్తనమూనాలను పరీక్షల నిమిత్తం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ(ఎన్ఐవీ)కి పంపినట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, కాలమస్సరి వైద్యకళాశాల ఆస్పత్రివర్గాలు ఆ విద్యార్థికి ప్రత్యేకవార్డు కేటాయించాయని ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు.ఎర్నాకుళంకు చెందిన సదరు విద్యార్థి ఇటీవల క్యాంపు నిమిత్తం త్రిశూర్‌కు వెళ్లాడని, ఆ సందర్భంగా అతడికి జ్వరం సోకడంతో ఆసుపత్రిలో చేరాడని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రీనా తెలిపారు. ఆ క్యాంపులో 16 మంది విద్యార్థులు ఉన్నారని, అతడితో సన్నిహితంగా ఉన్న ఆరుగురు విద్యార్థులు ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. ఏవైనా అనుమానిత కేసులు వస్తే వెంటనే తెలియజేయాలని ప్రైవేట్ ఆసుపత్రులను మంత్రి ఆదేశించారు. కేరళలో గత ఏడాది మే నెలలో నిఫా వైరస్ సోకి 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

గర్‌బంధన్‌కు గుడ్‌బై

- యూపీ ఉప ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- బీఎస్పీ చీఫ్ మాయావతి వెల్లడి

న్యూఢిల్లీ: త్వరలో యూపీలో జరగనున్న ఉపఎన్నికల్లో ఒంటరిగానే పోటీకి దిగనున్నట్లు బీఎస్పీ అధినేత్రి మాయావతి ప్రకటించారు. కూటమిలో ఉంటే గెలుస్తామనుకోవద్దని, ముందుగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని తెలిపారు. ఢిల్లీలో పార్టీ నేతలతో ఆమె మాట్లాడారు. ఇటీవలి ఎన్నికల్లో ఎస్పీ-బీఎస్పీ- ఆర్ఎల్డీ 'మహా గర్‌బంధన్' సీట్లు సర్దుబాటు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మాయా వ్యాఖ్యలతో మహాగర్‌బంధన్ భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడినట్లయింది. 'ఎమ్మెల్యేలు, పార్టీ పదవుల్లో ఉన్న వారు, కొత్తగా ఎన్నికైన ఎంపీలు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండండి. కూటమితో పనిలేకుండా ఒంటరిగానే బరిలో నిలుస్తాం. రాష్ట్రంలో బీఎస్పీ సంప్రదాయ ఓటుబ్యాంకు ఉన్న 10 సీట్లను బీఎస్పీ గెలుచుకుంది. ఎస్పీ ఓట్లు మన అభ్యర్థులకు బదిలీ కాలేదు' అని వివరించారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి చెందిన 9 మంది, బీఎస్పీ, ఎస్పీలకు చెందిన ఒక్కొక్కరు చొప్పున ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. దీంతో రాష్ట్రంలో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక అవసరమైంది.

ములాయం కుటుంబీకులే గెలవలేదు

యూపీలో బీఎస్పీ-ఎస్పీ- ఆర్ఎల్డీతో ఏర్పాటైన మహాగర్‌బంధన్ వృథాయేనని మాయావతి అన్నారు. 'యాదవుల ఓట్లు మన అభ్యర్థులకు బదిలీ కాలేదు. మన పార్టీ ఓట్లు వాళ్లకు పడ్డాయి. ముస్లింలు పెద్ద సంఖ్యలో ఓట్లు వేసిన నియోజకవర్గాల్లో ఎస్పీ గెలిచింది. యాదవుల ఓట్లు అఖిలేశ్ యాదవ్ కుటుంబీకులకు కూడా పడలేదు' అని తెలిపారు. కూటమి లేకున్నా ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తాం. ఎందుకంటే అతడు తండ్రి(ములాయం సింగ్ యాదవ్)లాంటి వాడు కాదు' అని మాయ పేర్కొన్నారు. 'అఖిలేశ్‌తో విభేదించిన అతడి బాబాయి శివ్‌పాల్‌యాదవ్, కాంగ్రెస్ కారణంగానే యాదవుల ఓట్లు చీలాయి. అఖిలేశ్ భార్య డింపుల్‌ను కూడా గెలిపించుకోలేకపోయాడు. అతని ఇద్దరు సోదరులూ ఓడారు. మనం ఈ ఉప ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేద్దాం' అని తెలిపారు.

సామాజిక న్యాయం కోసం కలిసి పోరాడతాం: అఖిలేశ్

సామాజిక న్యాయం కోసం బీఎస్పీతో కలిసి పోరాటం సాగిస్తామని ఎస్ చీఫ్ అఖిలేశ్‌యాదవ్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికలు జరిగిన తీరు వేరేగా ఉందని, అది తనకు కూడా అర్థం కాలేదని తెలిపారు. 'ఈ ఎన్నికల్లో ఫెరారీ, సైకిల్ (ఎస్పీ ఎన్నికల గుర్తు) మధ్య పోటీ. ఫెరారీయే గెలుస్తుందని అందరికీ తెలుసు. అంశాల ప్రాతిపదికన కాకుండా వేరే రకంగా ఎన్నికలు జరిగాయి. టీవీలు, సెల్‌ఫోన్ల ద్వారా ప్రజలతో వాళ్లు(బీజేపీ)మైండ్ గేమ్ ఆడారు. అది నాకూ అర్థం కాలేదు' అని పేర్కొన్నారు. ఆ యుద్ధ తంత్రం అర్థమైన రోజున తాము విజేతలుగా నిలుస్తామన్నారు.

బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్

న్యూఢిల్లీ: వైద్య రంగం నుంచి రాజకీయ రంగంలోకి ప్రవేశించిన కేంద్ర మంత్రి హర్షవర్ధన్ సోమవారం ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్మాణ్ భవన్‌కు సైకిల్‌మీద వచ్చిన ఆయన, దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్‌ను విస్తరించడం, మెరుగైన సేవలు అందించడం తన లక్ష్యమని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తరువాత ఆయన తిరిగి ఆరోగ్య శాఖ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ఆరోగ్య శాఖ నిర్వహించినప్పటికీ ఆ తరువాత ఆ శాఖను జె.పి.నడ్డాకు బదిలీ చేశారు. సైకిల్ తొక్కడం తనకిష్టమైన వ్యాపకం అంటూ, ఆయన సైకిల్ తొక్కుతున్న ఫోటోలు ట్విట్టర్‌లో షేర్ చేశారు.

గాంధీజీపై వ్యాఖ్యలు.. ఐఏఎస్ బదిలీ

ముంబై: గాంధీజీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిణి నిధి చౌధరిపై బదిలీ వేటు పడింది. ముంబై మునిసిపల్ కార్పొరేషన్ నుంచి మంత్రాలయలోని నీటి సరఫరా విభాగానికి మహారాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ట్విట్టర్ వ్యాఖ్యలపై షోకాజ్ నోటీసు జారీ చేసింది. 'భారత కరెన్సీపై గాంధీ ఫొటో తొలగించాలి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గాంధీజీ విగ్రహాలను, సంస్థలు, రోడ్లకు పెట్టిన గాంధీ పేరును మార్చాలి. థాంక్యూ గాడ్సే'అంటూ ముంబై డిప్యూటీ మునిసిపల్ కమిషనర్‌గా ఉన్న చౌధరి చేసిన ట్వీట్ వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే.

20 నుంచి రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ: రాజ్యసభ సమావేశాలు ఈ నెల 20 నుంచి జూలై 26 వరకు నిర్వహించనున్నట్లు రాజ్యసభ సెక్రటరీ జనరల్ దేశ్ దీపక్ ప్రకటనలో వెల్లడించారు. ఇక లోక్‌సభ సమావేశాలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్నాయి. 17, 18 తేదీల్లో కొత్తగా ఎంపికైన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. 19వ తేదీన స్పీకర్‌ను ఎన్నుకుంటారు. 20వ తేదీన ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రసంగించనున్నారు. ఈ సమావేశాల్లోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

బ్రిటన్ చేరుకున్న ట్రంప్

లండన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మూడు రోజుల బ్రిటన్ పర్యటనలో భాగంగా సోమవారం లండన్ చేరుకున్నారు. బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో బ్రిటన్ రాణి ఎలిజబెత్-2ను ఆయన సతీసమేతంగా కలుసుకున్నారు.అనంతరం ప్రిన్స్ చార్లెస్‌ను కూడా ట్రంప్ కలిశారు. త్వరలో పదవి నుంచి దిగిపోబోతున్న బ్రిటన్ ప్రధాని థెరెసా మేతో ట్రంప్ మంగళవారం భేటీ అయ్యి, చైనా సంస్థ హువావే వివాదం, వాతావరణ మార్పులు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. కాగా, తన పాత శత్రువు, లండన్ మేయర్ సాదిక్ ఖాన్‌పై ట్రంప్ లండన్‌లో దిగగానే ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు.

సియాచిన్‌లో రక్షణమంత్రి

ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధక్షేత్రమైన కశ్మీర్‌లోని సియాచిన్‌లో జవాన్లతో తినుబండారాలు పంచుకుంటున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్. ఆయన వెంట ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్, ఇతర ఉన్నతాధికారులు వచ్చారు.

వాయుసేన విమానం గల్లంతు

ఈటానగర్/న్యూఢిల్లీ: 13 మందితో బయలుదేరిన భారత వాయుసేన (ఐఏఎఫ్)కు చెందిన ఏఎన్32 రకం విమానం గాలిలోకి ఎగిరిన 33 నిమిషాల అనంతరం గల్లంతైంది. అస్సాంలోని జొర్హాత్ నుంచి మధ్యాహ్నం 12.27 గంటలకు బయలుదేరిన ఈ విమానం అరుణాచల్ ప్రదేశ్‌లోని మెంచుకాకు (చైనా సరిహద్దుకు దగ్గర్లో) చేరాల్సి ఉండగా, మార్గమధ్యంలోనే కనిపించకుండా పోయింది. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత విమానం ఆచూకీ లభించలేదని అధికారులు తెలిపారు. ఐఏఎఫ్ ఓ ప్రకటన విడుదల చేస్తూ 'కొన్నిచోట్ల విమానం కూలిపోయి ఉండొచ్చని మాకు సమాచారం రావడంతో అక్కడంతా గాలించాం. కానీ ఏఎన్-32 విమానం కానీ, దాని శకలాలు కానీ ఎక్కడా కనిపించలేదు. విమానంలో 8 మంది సిబ్బంది, ఐదుగురు ప్రయాణికులు కలిపి మొత్తం 13 మంది ఉన్నారు' అని తెలిపింది. తప్పిపోయిన విమానాన్ని గుర్తించేందుకు ఆర్మీతోపాటు అన్ని ప్రభుత్వ విభాగాలు, శాఖలతో సమన్వయంతో పనిచేస్తున్నామని వాయుసేన వెల్లడించింది. రాత్రంతా గాలింపును కొనసాగిస్తామంది. విమానం గల్లంతైన ఘటనకు సంబంధించి ఐఏఎఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ రాకేశ్ సింగ్ బహదూరియాతో తాను మాట్లాడినట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. 2009 జూన్ నెలలో కూడా సరిగ్గా ఇలాంటి ఘటనే అరుణాచల్‌లో జరిగింది. ఏఎన్-32 రకం విమానం 13 మందిని ఎక్కించుకుని వెళ్తుండగా అరుణాచల్ ప్రదేశ్‌లోనే కూలిపోయింది. అందులోని మొత్తం 13 మంది మరణించారు. పశ్చిమ సియాంగ్ జిల్లాలోని రించీ హిల్‌పైన ఆ విమానం కూలిపోయింది.

గుజరాత్‌లో బీజేపీ ఎమ్మెల్యే దాష్టీకం

- నీళ్లడిగిన మహిళను బూటుకాలితో తన్నిన వైనం

తన్నుతున్న ఎమ్మెల్యే (వృత్తంలో కాషాయం రంగు చొక్కా వ్యక్తి)

అహ్మదాబాద్: పట్టపగలు, నడిరోడ్డు మీద ఒక మహిళ అని చూడకుండా బీజేపీ ఎమ్మెల్యే ఒకరు దాష్టీకానికి పాల్పడ్డారు. ఇష్టమొచ్చినట్లు కొట్టారు. ముఖాన్ని బూటు కాలుతో తొక్కారు. ఇంతకీ ఆమె చేసిన నేరం ఏమిటంటే తమ ప్రాంతానికి నీటి సరఫరా ఎప్పట్నుంచి పునరుద్ధరిస్తారని ప్రశ్నించడమే. సంబంధిత వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో క్షమాపణలు చెప్పాడు. గుజరాత్‌లోని నరోదా పట్టణంలో స్థానిక ఎన్సీపీ మహిళా నేత తేజ్‌వని తమ సమస్యపై తొలుత అక్కడి కార్పొరేటర్, బీజేపీ ఎమ్మెల్యే బలరామ్ థావాని సోదరుడు కిశోర్ థావానీని సంప్రదించారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని కూడా సమర్పించారు. ఆయన పట్టించుకోలేదు. పైగా దుర్భాషలాడారు. ఐదారు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో తేజ్‌వని అహ్మదాబాద్‌లో మేఘాని నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే ఇంటికి తమ ప్రాంతంలోని ఇతర మహిళలతో కలసి వెళ్లారు. ఆ సమయంలో ఎమ్మెల్యే ఆఫీసులో లేరు. అయితే ఆయన మద్దతుదారులు వారిని దుర్భాషలాడటంతో మహిళలు కిశోర్ థావానీకి వ్యతిరేకంగా నినాదాలు మొదలు పెట్టారు. ఇంతలో ఎమ్మెల్యే బలరామ్ వచ్చారు. 'వస్తూ వస్తూనే ఆవేశంగా నా చేతిలో మొబైల్ ఫోన్ లాక్కున్నాడు. నా కడుపులో తన్నాడు. నేను కింద పడిపోతే కాళ్లతో నా ముఖం మీద కొట్టడం మొదలు పెట్టాడు. చివరికి కర్రతో కూడా కొట్టాడు. నా భర్త అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో అతని అనుచులు ఆయనను అక్కడ నుంచి గెంటేశారు''అని తేజ్‌వని వివరించారు. ఈ ఘటన వీడియో యూ ట్యూబ్‌లో వైరల్‌గా మారింది. దీనిపై బీజేపీ అధిష్టానం సీరియస్ అయ్యింది. దీంతో ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పారు. కాగా ఎమ్మెల్యేని వెంటనే అరెస్ట్ చేయాలని ఎన్సీపీ డిమాండ్ చేసింది.

విద్యార్థులకూ నేరుగా నగదు!

- ఈచ్ వన్, టీచ్ వన్ ఉద్యమం చేపట్టనున్న కేంద్రం
- ఉన్నత స్థాయి విద్యా వ్యవస్థలో సంస్కరణలకు ప్రతిపాదనలు

న్యూఢిల్లీ: దేశంలోని అత్యున్నత విద్యా సంస్థల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బదులుగా విద్యార్థులకు నేరుగా నగదు బదిలీ పథకాన్ని వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అంతే కాకుండా ఐఐటీ వంటి ఉన్నత విద్యా సంస్థలో చదువుకునే విద్యార్థులకు చదువుకోవడానికి ఆర్థిక సాయం అందించే వారితో కలిసి నిధుల్ని సమీకరించడానికి ఒక వేదిక ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈచ్ వన్, టీచ్ వన్ (ప్రతీ ఒక్కరూ, ఒక్కరిని చదివించాలి) అనే నినాదంతో జాతీయ స్థాయిలో ఒక ఉద్యమాన్ని లేవనెత్తడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.

ఈచ్ వన్, టీచ్ వన్: ధనిక వర్గాల్లోని ఒక్కో కుటుంబం ఒక నిరుపేద విద్యార్థికి చదవించడానికి ముందుకు రావాలని కేంద్రం పిలుపునివ్వనుంది. ఈ విధానంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా, ఇచ్చిన డబ్బులు వృథా కాకుండా ఒక డిజిటల్ ప్లాట్ ఫామ్‌ను ఏర్పాటు చేయనుంది. విద్యాదాన్ పోర్టల్ తరహాలో రూపొందించే ఈ కొత్త పోర్టల్‌లో విద్యార్థులు, వారి చదువుకి సాయం అందించే దాతలు, విద్యాసంస్థల్ని అనుసంధానం చేస్తారు. మొత్తమ్మీద రూ.25 వేల కోట్ల నిధుల్ని సమీకరిస్తారు. వీటిని పూర్తి పారదర్శకంగా ఖర్చు చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోనున్నారు. 10 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరుతుంది. ఈ సిఫారసుల్ని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణులతో కూడిన 10 గ్రూపులు మేధోమథనం నిర్వహించి (ఎడ్యుకేషన్ క్వాలిటీ అప్‌గ్రేడేషన్ అండ్ ఇన్‌క్లూజన్ ప్రోగామ్ (ఎక్విప్)) రూపొందించారు. ఉన్నత విద్యా వ్యవస్థను ప్రక్షాళన కోసం వచ్చే అయిదేళ్లలో ఏయే నిర్ణయాలు తీసుకో

సాక్షి బిజినెస్
మంగళవారం
4-6-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
553 ▲	166 ▲
40,267	12,089

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం.లకు)

నాస్‌డాక్	7,327	▽ 125
డోజోన్స్	24,757	▽ 58
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,185	▲ 23
డాక్స్	11,793	▲ 66
షాంఘై	2,890	▽ 9
నికాయ్	20,411	▽ 190

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎన్‌జీవ	68.70	70.34
£	బ్రిటన్ పౌండ్	ఎన్‌జీవ	86.39	89.54
€	యూరో	ఎన్‌జీవ	76.33	79.20
¥	జపాన్ ఎన్ (100)	ఎన్‌జీవ	63.07	65.49
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎన్‌జీవ	47.30	49.48
S$	సింగపూర్ డాలర్	ఎన్‌జీవ	49.84	51.61
SAR	సౌదీ రియాల్	ధామన్‌కుక్	17.69	19.45
UAE D	యూఏఈ దిర్హామ్	ధామన్‌కుక్	18.12	19.68
¥	చైనా యువాన్	ధామన్‌కుక్	9.41	10.76

భవిష్యత్తు 'ఎలక్ట్రిక్' సవారీదే!

బిడది(కర్ణాటక) నుంచి ఎం. శివరామకృష్ణ

టయోటా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (సేల్స్ అండ్ సర్వీస్) ఎన్. రాజా

- ఈ నెల నుంచి మళ్లీ అమ్మకాలు బాగుంటాయ్
- ఎన్నికలు, అధిక బీమా వ్యయాల వల్లే డిమాండ్ తగ్గింది
- 2050కల్లా జీరో సీఓ2 వాహనాల ఉత్పత్తే మా లక్ష్యం
- 2020 ఏప్రిల్ నుంచి బీఎస్-6 వాహనాల విడుదల
- భారత్‌లోకి టెస్లా రాక పరిశ్రమకు మంచిదే..
- ఇతర రాష్ట్రాల్లోకి ప్లాంట్ విస్తరణ ప్రణాళికల్లేవు
- సుజుకీతో భాగస్వామ్యం ఇరు కంపెనీలకూ మేలు
- కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగాన్ని అధ్యయనం చేస్తున్నాం

కొద్ది నెలలుగా దేశీ ఆటోమొబైల్ పరిశ్రమ తీవ్రమైన కుదుపులకు గురవుతోంది. టయోటాతో పాటు ఇతరత్రా చాలా దిగ్గజ కంపెనీల అమ్మకాలు భారీగా పడిపోయాయి. దీనికి ప్రధాన కారణాలేంటి? ఈ ధోరణి ఇంకా ఎన్నాళ్లుండొచ్చు?

డిమాండ్ క్షీణతకు చాలా కారణాలున్నాయి. ప్రధానంగా జీడీపీ వృద్ధి మందగమనం, అధిక బీమా వ్యయాలు, వ్యవస్థలో లిక్విడిటీ తగినంత లేకపోవడంతో పాటు సార్వత్రిక ఎన్నికల సీజన్ కూడా కూడా దీనికి తోడైంది. వాస్తవానికి ఎన్నికల కారణంగా వాహన కొనుగోళ్లు పెరుగుతాయనే వాదనలు నిజం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వాహనాల వినియోగాలపై పరిమితులుంటాయి. దీనివల్ల ఎన్నికల ముందు నెలల్లో అమ్మకాలపై గణనీయమైన ప్రతికూల ప్రభావం ఉంది. గత మూడు నాలుగు ఎన్నికల సందర్భంగా కూడా ఇదే ధోరణిని మేం చూశాం. ఎన్నికలు పూర్తయి కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వం కొలువుదీరడంతో మళ్లీ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడంతో పాటు వాహన పరిశ్రమకు కూడా మంచిరోజులు వస్తాయని భావిస్తున్నాం. కోడ్ ముగియడంతో ప్రభుత్వపరంగా కొనుగోళ్లు మళ్లీ మొదలవుతాయి. దీనికి తోడు వడ్డీరేట్లు తగ్గుముఖం పడుతుండటం కూడా కలిసొచ్చే అంశం. ఇవన్నీ చూస్తే వాహన అమ్మకాలు ఈ నెల (జూన్) నుంచి మళ్లీ జోరందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే కస్టమర్ల నుంచి ఎంక్వైరీలు భారీగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా వాహన పరిశ్రమ వృద్ధి బాటలోనే ఉంటుంది. అయితే, అమ్మకాల వృద్ధి లోయర్ సింగిల్ డిజిట్‌కే (1-5%) పరిమితం అవుతుందనేది మా అంచనా.

బీఎస్-6 కాలుష్య ప్రమాణాల అమలుకు గడువు దగ్గర పడుతోంది? దీనికి మీరు ఎలా సన్నద్ధమవుతున్నారు?

2020 ఏప్రిల్ 1 నుంచి బీఎస్ (భారత్ స్టేజ్)-6 ప్రమాణాలతో వాహనాలు విడుదల చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో నెలకొన్న అనిశ్చితికి సుప్రీం కోర్టు తీర్పు తెరదించడంతో వాహన కంపెనీలన్నీ ఈ సన్నాహాల్లో తలమునకలై ఉన్నాయి. మేం కూడా ఈ డెడ్‌లైన్‌కు సిద్ధంగానే ఉన్నాం. బీఎస్-4 వాహనాల ఉత్పత్తిని క్రమంగా నిలిపివేసి.. వాటి స్థానంలో బీఎస్-6 వాహనాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాం. మార్కెట్లో బీఎస్-6 ఇంధన లభ్యతకు అనుగుణంగా మేం వ్యూహాలు రూపొందించుకుంటున్నాం.

కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో ప్రస్తుతం పోటీ పెరిగింది. భారత్‌లోని చాలా కార్ల కంపెనీలు ఈ సెగ్మెంట్‌లోకి వస్తున్నాయి. ప్రపంచ దిగ్గజం టయోటా మాత్రం ఈ రేసులో ఇప్పటిదాకా అడుగుపెట్టలేదు? ఎందుకిలా?

ప్రస్తుతం మేం ఈ మొత్తం మార్కెట్‌ను అవగాహన చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. కేవలం భారత్ మార్కెట్ కోసమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తుల విడుదలపైనే టయోటా ఎప్పుడూ దృష్టి పెడుతుంది. గ్లోబల్ బ్రాండ్స్‌ను తీసుకురావాలన్నదే మా ఆకాంక్ష. దీనిపై మా అధ్యయనం కొనసాగుతుంది.

దీనివల్ల వాహనాల రేట్లు కూడా పెరుగుతాయి కదా, అసలే అమ్మకాలు పడిపోతున్న తరుణంలో దీన్నెలా ఎదుర్కొంటారు?

అవును, కచ్చితంగా రేట్లు పెరుగుతాయి. సాంకేతిక పరిజ్ఞానం పెంచాల్సి వచ్చినప్పుడు ఉత్పాదక వ్యయం కూడా తదనుగుణంగా పెరుగుతుంది. ఈ భారాన్ని మేం కస్టమర్లపైనే వేయాల్సి వస్తుంది కూడా. బీఎస్-6 కారణంగా పెట్రోలు వాహనాలతో పోలిస్తే డీజిల్ వాహనాల రేట్లు మరికొంత అధికంగా పెరిగే అవకాశం ఉంటుంది.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలం చెల్లిన వాహనాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం వెహికల్ స్క్రాపింగ్ పాలసీని తీసుకొచ్చే సన్నాహాల్లో ఉంది. దీనిపై ప్రభుత్వానికి మీరేమైనా సూచనలు చేస్తున్నారా?

వాహన తయారీ సంస్థల సంఘం (సియామ్) ద్వారా ప్రభుత్వం సంబంధిత ముసాయిదా పాలసీపై మా అభిప్రాయాలను కోరింది. దీనిపై మేం మా సూచనలు తెలిపాం. కచ్చితంగా ఈ పాలసీ వల్ల అటు పర్యావరణంతో పాటు వాహన పరిశ్రమకూ ప్రయోజనం చేకూరుతుంది. పూర్తిస్థాయి పాలసీ, మార్గదర్శకాలను ప్రభుత్వం ప్రకటించిన వెంటనే దానికి అనుగుణంగా మేం చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాం.

ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో చాలా ఆసక్తిగా ఉంది. భారత్‌లో వీటికి ఎంతమేరకు ఆదరణ లభిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి టయోటా లక్ష్యాలేంటి?

ఎలక్ట్రిక్ వాహన విభాగంపై మేం నిర్దిష్టమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నాం. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఆటోమొబైల్ పరిశ్రమ భవిష్యత్తు కచ్చితంగా ఎలక్ట్రిక్ వాహనాలదే. ఈ ప్రస్థానంలో క్రమంగా హైబ్రిడ్ వాహనాల నుంచి పూర్తిగా ఎలక్ట్రిక్‌కు మారడం మంచిదనేది మా అభిప్రాయం. ఎందుకంటే ముందుగా చార్జింగ్ స్టేషన్లు, అధిక సామర్థ్యంగల బ్యాటరీల (ఫ్యూయల్ సెల్స్) లభ్యత వంటి మౌలికాంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇక సంప్రదాయ వాహనాలతో పోలిస్తే వీటి ధర కూడా అధికంగా ఉంటుంది. అందుకే ఒకేసారి ఎలక్ట్రిక్‌లోకి మారడం అసాధ్యం. ప్రభుత్వ తాజా అధ్యయనం కూడా ఇదే చెబుతోంది. 2030 నాటికి దేశంలో ఏటా కోటి కొత్త కార్ల అమ్మకాలు జరుగుతాయనేది పరిశ్రమ అంచనా. దీనిలో 30 శాతం వాహనాలు ఎలక్ట్రిక్‌వి ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. మరోపక్క, ఎలక్ట్రిక్ వాహనాలతో సమానంగా హైబ్రిడ్ వాహనాలకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వాలనేది మా డిమాండ్. ప్రధానంగా వీటిపై పన్నులు తగ్గించడంవల్ల కస్టమర్లకు ప్రయోజనం లభిస్తుంది. రానున్న కాలంలో జీఎస్‌టీ మండలి ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాం.

ఎలక్ట్రిక్ వాహనాల్లో ప్రపంచ దిగ్గజంగా ఉన్న టెస్లా కూడా భారత్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధంగా ఉంది కదా, ఆ పోటీని తట్టుకోవడానికి మీరెలాంటి వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు?

మేం కూడా ఇప్పటికే హైబ్రిడ్‌తో పాటు ఎలక్ట్రిక్ వాహనాలను భారత్‌లోకి దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నాం. టెస్లా ప్రవేశం వల్ల మాకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. వాస్తవానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు దేశంలోకి అడుగుపెట్టడం పరిశ్రమకు మంచిదే. దీన్ని మేం స్వాగతిస్తున్నాం కూడా. అయితే, భారత్ వంటి మార్కెట్లలో కస్టమర్ల కొనుగోళ్లను నిర్ణయించేది అంతిమంగా ధరే. ప్రస్తుతం భారత్‌లో 70 శాతం కార్ల విక్రయాలకు సంబంధించి సగటు ధర రూ.9 లక్షల లోపే ఉంటుంది. అదే ప్రపంచ వ్యాప్తంగా లేదా యూఎస్‌లో టెస్లా ఎలక్ట్రిక్ కార్ల ధరలను అన్వయించుకుంటే.. భారత్‌లో వీటి రేట్లు రూ.60 లక్షల కంటే తక్కువకు లభించే అవకాశం లేదు. వాస్తవానికి 2050 నాటికి పూర్తిగా సీఓ2 ఉద్గార రహిత వాహనాలను మాత్రమే ఉత్పత్తి చేయాలనే స్వీయ సవాలుకు అనుగుణంగా టయోటా అడుగులు వేస్తోంది. దీనిలో ఎంతమేరకు విజయం సాధిస్తామనేది ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఎలక్ట్రిక్ పాలసీ(ప్రోత్సాహకాలు ఇతరత్రా), మౌలిక సదుపాయాల కల్పనపై ఆధారపడి ఉంటుంది.

ఇటీవలే సుజుకీతో టయోటా భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది కదా... దీని ద్వారా భారత్‌లో టయోటా ఎలాంటి వ్యాపార ప్రణాళికలను రూపొందిస్తోంది?

ప్రపంచ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా మా మాతృ సంస్థ టయోటా, మారుతీ మాతృ సంస్థ సుజుకీతో జట్టుకట్టింది. దీనివల్ల అటు సాంకేతికంగా, ఇటు ఉత్పాదక సామర్థ్యం పరంగా ఇరు కంపెనీలకూ ఉభయతారకంగా ఉంటుంది. వ్యయాలను కూడా తగ్గించుకోవడానికి వీలవుతుంది. ఇందులో భాగంగా మేం మారుతీ బాలెనో ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌ను కొన్ని మార్పులతో మా సొంత బ్రాండ్‌తో ముందుగా ప్రవేశపెట్టనున్నాం(గ్లాంజా ఈ నెల 6న విడుదల కానుంది). దశలవారీగా బ్రెజా, సియాజ్, ఎర్టిగాలను మేం మా బ్రాండ్‌తో ప్రవేశపెట్టనున్నాం. తదుపరి దశల్లో వీటిని మా ప్లాంట్లలోనే తయారు చేసే ప్రణాళికలు కూడా ఉన్నాయి. ఇంకా సాంకేతికత బదిలీ ఒప్పందంలో భాగంగా మా హైబ్రిడ్ టెక్నాలజీని సుజుకీకి కూడా అందిస్తాం. అదేవిధంగా సుజుకీ కూడా తన చిన్న పెట్రోలు ఇంజిన్లను టయోటా కాంపాక్ట్ కార్ల కోసం సరఫరా చేస్తుంది.

ఒకవైపు వడ్డీరేట్లు క్రమంగా దిగొస్తున్నాయి. మరోపక్క ఇంధన ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. అయితే, వాహన కంపెనీలు మాత్రం రేట్లు పెంచుకుంటూపోతున్నాయి. దీనికి కారణమేంటి?

ఇంధన ధరలు ఇటీవల కొంత దిగొచ్చినమాట వాస్తవమే. అయితే, ఇరాన్‌పై ఆంక్షల కారణంగా మళ్లీ క్రూడ్ ధరలకు రెక్కలొచ్చే అవకాశం కనబడుతోంది. దీనిపైనే మా ఆందోళన అంతా. అంతేకాకుండా వాహన ధరల పెంపునకు చాలా కారణాలున్నాయి. ముందుగా చెప్పుకోవాల్సినది ముడివస్తువుల రేట్లు పెరగడం. దీనివల్ల ఉత్పాదక వ్యయం గణనీయంగా పెరిగింది. ఇంకా రవాణా, విద్యుత్ ఖర్చు ఇలా చాలా పెరిగాయి కూడా. అయినాసరే మేం ఈ భారాన్ని పూర్తిగా కస్టమర్లకు బదలాయించడం లేదు. చాలావరకూ మేం భరించి, ఇక తప్పనిసరి పరిస్థితుల్లోనే కొంతమేరకు రేట్లు పెంచాల్సి వస్తోంది. ఒకసారి రేటు పెంపు ప్రతిపాదన వస్తే.. కనీసం 6 నెలలపాటు పరిశీలన జరిపాకే అమలు చేస్తున్నాం. ఇక తాజాగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బీఎస్-6 ఇంధనాల ధరలను పెంచబోమంటూ చేసిన ప్రకటన అటు వినియోగదారులతో పాటు వాహన పరిశ్రమకు కూడా తీపి కబురే.

భారత్‌లో టయోటా కర్ణాటక రాష్ట్రానికే పరిమితమైంది. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహన విభాగంలో కొత్త తయారీ యూనిట్‌ను పెట్టాల్సి వస్తే ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే ప్రణాళికలు ఏవైనా ఉన్నాయా?

మీరు మా ప్లాంట్ మొత్తం చూశారు కదా. ఎంత భారీస్థాయిలో ఉందో. 432 ఎకరాల స్థలం ఉంది. ఇందులో ఇంకా మేం వినియోగించకుండా ఉన్నది 150 ఎకరాలకు పైనే. అయినా, ప్రస్తుతానికి మేం ఇక్కడ చాలా సౌకర్యవంతంగా ఉన్నాం. అన్నీ ఒకే చోట ఉంటే నిర్వహణ కూడా సులువుగా ఉంటుంది. సమీపకాలంలో ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలేవీ లేవు.

సాక్షి ఇంటర్వ్యూ

ఆటోమొబైల్ రంగంలో భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనని జపాన్ కార్ల దిగ్గజం టయోటా కిర్లోస్కర్ మోటార్స్(టీకేఎం) చెబుతోంది. భారత్‌లోనే కాక... ప్రపంచవ్యాప్తంగా ఇదే ట్రెండ్ ఉంటుందని సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.రాజా అంచనా వేశారు. దేశీయంగా వాహన అమ్మకాల్లో కొనసాగుతున్న డౌన్‌ట్రెండ్‌కు ఇకపై అడ్డుకట్టపడొచ్చని... త్వరలోనే మళ్లీ విక్రయాలు పుంజుకుంటాయని చెప్పారాయన. భారత్‌లో టీకేఎం ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించి ఈ ఏడాదితో 20 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ కీలకమైన మైలురాయిని చేరుకోవడంతో మీడియా ప్రతినిధులను బెంగళూరు సమీపంలోని బిడది వద్దనున్న ప్లాంట్ సందర్శనకు టీకేఎం ఆహ్వానించింది. ఈ సందర్భంగా 'సాక్షి బిజినెస్ ప్రతినిధి'తో ఎన్.రాజా ప్రత్యేకంగా మాట్లాడారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న ప్రయత్నాలు, బీఎస్-6 వాహనాల విషయంలో సన్నద్ధత ఇలా పలు అంశాలకు సమాధానాలిచ్చారు. ఆ వివరాలు సాక్షి పాఠకులకు ప్రత్యేకం...

శ్రేయి చేతికి డెక్కన్ క్రానికల్

ఆ సంస్థ ప్రణాళికకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (డీసీహెచ్‌ఎల్) విషయంలో శ్రేయి మల్టిపుల్ అస్సెట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌కు చెందిన విజన్ ఇండియా ఫండ్ సమర్పించిన రూ.1,000 కోట్ల పరిష్కార ప్రణాళికకు జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోదం తెలిపింది. శ్రేయి పరిష్కార ప్రణాళికకు రుణదాతల కమిటీ(సీవోసీ) గతంలోనే 81.39% మెజారిటీతో ఆమోదం తెలియజేయగా, దీనికి తాజాగా ఎన్‌సీఎల్‌టీ కూడా ఓకే చెప్పింది. డీసీహెచ్‌ఎల్ నుంచి బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు రూ.8,000 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉన్నాయి. వీటిల్లో దాదాపు రూ.400 కోట్ల వరకు ఎక్స్‌పోజర్ కలిగిన కెనరా బ్యాంకు పరిష్కారం కోరుతూ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించడం తెలిసిందే. పరిష్కార ప్రణాళికకు చట్ట ప్రకారం అవసరమైన అన్ని రకాల అనుమతులను ఏడాదిలోగా పొందాల్సి ఉంటుందని ఎన్‌సీఎల్‌టీ హైదరాబాద్ బెంచ్ తన ఆదేశాల్లో పేర్కొంది.

మార్కెట్లోకి జిక్సర్ ఎస్ఎఫ్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ద్విచక్ర వాహన తయారీ కంపెనీ సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా (ఎస్ఎంఐపీఎల్) 250 సీసీ ప్రీమియం బైక్స్ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చింది. సోమవారమిక్కడ జిక్సర్ ఎస్ఎఫ్ 250, జిక్సర్ ఎస్ఎఫ్ పేరిట రెండు స్పోర్ట్స్ బైక్స్‌ను విడుదల చేసింది. జిక్సర్ ఎస్ఎఫ్ 250 ధర రూ.1,70,655 కాగా, జిక్సర్ ఎస్ఎఫ్ ధర రూ.1,09,870గా కంపెనీ నిర్ణయించింది. ఈ సందర్భంగా సుజుకీ ఇండియా హెడ్ కిచిరో హిరావు మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో 7.5 లక్షల బైక్‌లను విక్రయించామని, వీటిలో 6.7 లక్షలు దేశీ మార్కెట్లో, మిగిలినవి ఎగుమతి మార్కెట్లో చేశామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల బైక్‌ల విక్రయాలను సాధిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్లాంట్ సామర్థ్యం విస్తరణతో పాటూ కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.

మోల్డ్‌టెక్ మరో రెండు ప్లాంట్లు

- హైదరాబాద్‌తోపాటు ఉత్తరాదిన ఏర్పాటు
- రూ.75 కోట్ల పెట్టుబడికి అవకాశం
- యూఏఈ తయారీ కేంద్రం మూత
- 'సాక్షి'తో కంపెనీ సీఎండీ జె.లక్ష్మణ రావు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్లాస్టిక్ ప్యాకేజింగ్ రంగ సంస్థ మోల్డ్‌టెక్ మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. 2,000 టన్నుల వార్షిక తయారీ సామర్థ్యంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్తరాదిన ఒక యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. దీనికి సుమారు రూ.15 కోట్లు వెచ్చించనుంది. అలాగే హైదరాబాద్ సమీపంలోని సుల్తాన్‌పూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో మరో ప్లాంట్ రానుంది. రెండేళ్లలో ఇది సిద్ధం కానుంది. 10-12 వేల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో రానున్న ఈ కేంద్రానికి సుమారు రూ.60 కోట్ల పెట్టుబడి పెట్టే అవకాశం ఉందని మోల్డ్‌టెక్ ప్యాకేజింగ్ సీఎండీ జె.లక్ష్మణ రావు 'సాక్షి' బిజినెస్ బ్యూరో ప్రతినిధితో చెప్పారు.

నష్టాలు వస్తున్నందునే..

కంపెనీకి యూఏఈలోని రస్ అల్ ఖైమాలో 3,000 టన్నుల కెపాసిటీ గల ప్లాస్టిక్ ప్యాకేజింగ్ ప్లాంటు ఉంది. గత మూడేళ్లలో ఈ యూనిట్ ద్వారా కంపెనీకి సుమారు రూ.11 కోట్ల నష్టం వచ్చింది. ఇరాన్, ఇరాక్‌కు సరఫరాలపై నిషేధం ఉండడంతో పాటు ఆర్థికంగా సంస్థకు అక్కడి మార్కెట్ కలిసి రాలేదు. అక్కడి పెయింట్ కంపెనీలింకా ప్యాకేజింగ్ కోసం టిన్‌నే వినియోగిస్తున్నాయి. భారత్‌లో మాదిరి ప్యాకేజింగ్‌కు టిన్ నుంచి ప్లాస్టిక్‌కు మళ్లుతాయని భావించిన మోల్డ్‌టెక్‌కు నిరాశే మిగిలింది. దీంతో ప్లాంటును మూసేసి మెషినరీని భారత్‌లోని ప్లాంట్‌లకు తరలించింది. రూ.11 కోట్లను రైటాఫ్ చేసింది.

ఈ ఏడాది 20 శాతం వృద్ధి..

గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మూలధన వ్యయం రూ.75 కోట్లు. 2019-20లో ఇది రూ.30 కోట్లకు పరిమితం కానుంది. ఇందులో రూ.15 కోట్లు ఉత్తరాది ప్లాంటుకు, మిగిలిన మొత్తం సామర్థ్యం పెంపునకు వినియోగిస్తారు. మైసూరు యూనిట్ ఫిబ్రవరిలో, వైజాగ్ కేంద్రం మార్చి నుంచి అందుబాటులోకి వచ్చాయి. వీటికి రూ.45 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కొక్కటి 3,000 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటయ్యాయి. ఈ ఏడాది ఈ 2 యూనిట్ల సామర్థ్యం పూర్తి స్థాయిలో తోడవనుంది. హైదరాబాద్, డామన్, హోసూరు, సతారా ప్లాంట్లతో కలిపి మొత్తం సామర్థ్యం 38,000 టన్నులకు చేరుకుంది. 2019-20లో టర్నోవర్‌లో 20% వృద్ధిని మోల్డ్‌టెక్ ఆశిస్తోంది. 2018-19లో కంపెనీ రూ.407 కోట్ల టర్నోవర్‌పై రూ.32 కోట్ల నికరలాభం ఆర్జించింది.

ఈ ఏడాదే స్పెక్ట్రం వేలం

- 100 రోజుల్లో 5జీ ట్రయల్స్
- ఇక బ్రాడ్‌బ్యాండ్ సంసిద్ధత సూచీ
- టెలికం మంత్రి రవి శంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ: 5జీ సేవలకు సంబంధించి టెలికం స్పెక్ట్రం వేలాన్ని ఈ ఏడాదే నిర్వహించాలని కేంద్రం యోచిస్తోంది. అలాగే వచ్చే 100 రోజుల్లో 5జీ ట్రయల్స్ కూడా ప్రారంభించాలని భావిస్తోంది. కొత్తగా టెలికం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రవి శంకర్ ప్రసాద్ సోమవారం ఈ విషయాలు తెలిపారు. 'స్పెక్ట్రం వేలంపై టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ సిఫార్సులు సమర్పించింది. స్థాయీ సంఘం, ఆర్థిక కమిటీ మొదలైనవి పరిశీలిస్తున్నాయి. ఒక నిర్ణయానికొచ్చాక ప్రతిపాదన క్యాబినెట్ ముందుకొస్తుంది. ప్రస్తుతానికి తగినంత స్పెక్ట్రం అందుబాటులో ఉంది. ఈ ఏడాదే వేలం కూడా నిర్వహించవచ్చని భావిస్తున్నాను' అని మంత్రి తెలిపారు. 5జీ సేవలకు కూడా ఉపయోగపడే 8,644 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రంను వేలం వేయొచ్చని ట్రాయ్ సూచించింది. దీనికి మొత్తం బేస్ ధర రూ.4.9 లక్షల కోట్లుగా నిర్దేశించవచ్చని పేర్కొంది. అయితే, ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న తాము ఇంత భారీ రేటును భరించలేమంటూ టెల్కోలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రవి శంకర్ ప్రసాద్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మార్కెట్‌ను ప్రతిబింబించే సూచీ ..

100 రోజుల్లో 5జీ సేవల ప్రయోగాత్మక పరీక్షలు ప్రారంభించడంతో పాటు దేశీయ మార్కెట్లో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే బ్రాడ్‌బ్యాండ్ సంసిద్ధత సూచీని (బీఆర్ఐ) ఏర్పాటు చేయడం కూడా మంత్రి ఎజెండాలో ప్రధానాంశాలుగా ఉన్నాయి. ఇన్‌ఫ్రా, అనుమతుల ప్రక్రియ, హై స్పీడ్ ఇంటర్నెట్ వినియోగం తదితర అంశాలను బీఆర్ఐ కోసం పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే అయిదు లక్షల వైఫై హాట్‌స్పాట్స్ ఏర్పాటు, దేశీయంగా టెలికం పరికరాల తయారీని ప్రోత్సహించడం వంటి వాటిపైనా దృష్టి పెట్టనున్నారు. 'అణగారిన వర్గాల సంక్షేమానికి, విద్య .. వైద్యం వంటి వాటిని మెరుగుపర్చేందుకు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సాంకేతికతను చేరువ చేసేందుకు 5జీ టెక్నాలజీని వినియోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని ప్రసాద్ చెప్పారు. మరోవైపు, 5జీ ట్రయల్స్‌లో చైనా కంపెనీ హువావేని కూడా అనుమతించే విషయంపై స్పందిస్తూ.. ఇది భద్రతా పరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున.. మరింత లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి చెప్పారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని యన చెప్పారు.

సోషల్ మీడియాను దుర్వినియోగం చేయనివ్వొద్దు

ఉగ్రవాదం, మతతత్వాలకు సోషల్ మీడియా వేదిక కాకూడదని రవి శంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా సైట్లు దుర్వినియోగం కాకుండా ఆయా సంస్థలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. డేటా భద్రత బిల్లుకు పార్లమెంటు ఆమోదం పొందేందుకు అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు మంత్రి చెప్పారు. ఇక పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల తరహాలో 10 నగరాల్లో ఆధార్ సేవా కేంద్రాలను కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయని ఆయన తెలిపారు.

ఆర్‌బీఐ పాలసీ సమీక్ష షురూ

కీలక వడ్డీ రేట్లపై 6న నిర్ణయం వెల్లడి

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో ద్వైమాసిక పరపతి విధాన సమీక్షను రిజర్వ్ బ్యాంక్ ఆరంభించింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సారథ్యంలోని మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సోమవారం సమాలోచనలు మొదలెట్టింది. జూన్ 3 నుంచి 6 దాకా సమావేశం జరుగుతుందని, 6న ఉదయం 11.45 గం.లకు ఆర్‌బీఐ వెబ్‌సైట్లో ఎంపీసీ తీర్మానాన్ని ఉంచుతామని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. గడిచిన రెండు సమీక్షల్లోనూ పావు శాతం మేర రెపో రేటు తగ్గించిన రిజర్వ్ బ్యాంక్ ఈ సారి కూడా ఎకానమీకి ఊతమిచ్చేలా మరో పావు శాతం తగ్గింపును ప్రకటించే అవకాశం ఉందని అంచనాలు నెలకొన్న నేపథ్యంలో ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్షపైనే అందరి దృష్టి ఉంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల వెల్లడి తర్వాత ఆర్‌బీఐ పాలసీ సమీక్ష జర

జాన్ డీర్ నుంచి కొత్త ట్రాక్టర్లు

ఇండోర్: వ్యవసాయ యంత్రాల తయారీ సంస్థ జాన్ డీర్ తాజాగా ఏడు రకాల ట్రాక్టర్లు, ఒక హార్వెస్టర్‌ను విడుదల చేసింది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ మోడళ్లు ఉత్పాదకతను మరింత పెంచుతాయని కంపెనీ తెలిపింది. 5105 మోడల్ భారత్‌లో తొలిసారిగా 40 హెచ్‌పీ విభాగంలో ఫోర్ వీల్ డ్రైవ్ ఆప్షన్‌తో రూపొందింది. 5405 గేర్ ప్రో 63 హెచ్‌పీ ట్రాక్టర్ గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని కంపెనీ ఎండీ సతీష్ నడిగర్ ఈ సందర్భంగా తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ నిర్ణయానికి ఆర్‌బీఐ ఆమోదం

న్యూఢిల్లీ: యాక్సిస్ బ్యాంక్ స్వతంత్ర డైరెక్టర్ 'రాకేష్ మఖీజా'ను మూడేళ్ల వ్యవధితో నాన్ ఎగ్జిక్యూటివ్ (పార్ట్-టైం) చైర్మన్‌గా నియమించేందుకు ఆర్‌బీఐ ఆమోదముద్రవేసింది. ఆయన నియామకానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే కాగా, ఆర్‌బీఐ ఆమోదంతో నియామకం ఖరారైంది. ఈనెల 18 నుంచి 2022 జూలై 17 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో సోమవారం బ్యాంక్ ప్రకటించింది.

భారతీ ఆక్సా ప్రీమియంలో 25% వృద్ధి

bharti AXA
jeevan suraksha ka naya nazariya

న్యూఢిల్లీ: భారతీ ఆక్సా లైఫ్ ఇన్సూరెన్స్ నూతన వ్యాపార ప్రీమియం (కొత్త పాలసీల ప్రీమియం ఆదాయం) గడిచిన ఆర్థిక సంవత్సరంలో 25 శాతం వృద్ధి చెంది రూ.911 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో నూతన వ్యాపార ప్రీమియం రూ.731 కోట్లుగా ఉంది. రెన్యువల్ ప్రీమియం సైతం 22 శాతం పెరిగి రూ.1,164 కోట్లకు చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.954 కోట్లు. మొత్తం ప్రీమియం 2018-19లో 23 శాతం పెరిగి రూ.2,076 కోట్లుగా ఉన్నట్టు కంపెనీ ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,684 కోట్లుగా ఉన్నట్టు తెలిపింది. అన్ని అంశాల్లోనూ మంచి పనితీరును నమోదు చేసినట్టు భారతీ ఆక్సా లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో వికాస్‌సేత్ తెలిపారు. నూతన వ్యాపార ప్రీమియంతోపాటు రెన్యువల్ ప్రీమియం సైతం అధికంగా ఉండడం వృద్ధికి దోహదపడినట్టు చెప్పారు.

బులియన్ రూ.లలో

హైదరాబాద్	
బంగారం (24 క్యారెట్లు)	32,300
బంగారం (22 క్యారెట్లు)	30,760
వెండి (కిలో)	39,400
ప్రొద్దుటూరు	
బంగారం (24 క్యారెట్లు)	33,150
బంగారం (22 క్యారెట్లు)	30,700
వెండి (కిలో)	37,600
ఏపీ బులియన్ అసోసియేషన్	
బంగారం (24 క్యారెట్లు)	33,260
బంగారం (22 క్యారెట్లు)	30,760
వెండి (కిలో)	39,400

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	53.62 రాత్రి 11.30కు	$53.50 శుక్రవారం ముగింపు
బ్రెంట్	61.69 రాత్రి 11.30కు	$61.99 శుక్రవారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 4-6-2019

విశాఖ	325-00
చిత్తూరు	368-00
వరంగల్	326-00
విజయవాడ	315-00
నమక్కల్	375-00
గోదావరి	315-00
3-6-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	323-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.85

కొత్త శిఖరాలకు సెన్సెక్స్, నిఫ్టీలు

- ఐదేళ్ల కనిష్టానికి గత క్యూ4 జీడీపీ...
- దీంతో రేట్ల కోత అంచనాలకు బలం
- ఆ ఆశలతోనే రివ్వుమన్న మార్కెట్లు
- మరోవంక ప్రపంచ మార్కెట్లు పతనం
- కలసివచ్చిన ముడి చమురు ధరల తగ్గుదల
- బలపడిన రూపాయి
- అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల సునామీ
- ఇంట్రాడే, ముగింపుల్లో సూచీల రికార్డులు
- 553 పాయింట్లు పెరిగి 40,268కు సెన్సెక్స్
- 166 పాయింట్ల లాభంతో 12,089కు నిఫ్టీ

గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసిక వృద్ధి రేటు ఐదేళ్ల కనిష్టానికి పడిపోయింది. నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ట స్థాయికి చేరింది. మే నెల వాహన విక్రయాలు నిరాశపరిచాయి. కంపెనీల క్యూ4 ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అంతర్జాతీయ సంకేతాలు బలహీనంగా ఉన్నాయి. ఇన్ని ప్రతికూలతల మధ్య మన స్టాక్ మార్కెట్ కూడా పడిపోవాలి. కానీ దీనికి భిన్నంగా సోమవారం స్టాక్ మార్కెట్ భారీగా లాభపడింది. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల సునామీ వెల్లువెత్తింది. కీలక రేట్లను ఆర్‌బీఐ తగ్గించగలదన్న అంచనాలకు సంస్కరణలు కొనసాగుతాయనే ఆశలు కూడా జతకావడంతో సెన్సెక్స్, నిఫ్టీలు ఇంట్రాడేలోనూ, ముగింపులోనూ కొత్త రికార్డులను నెలకొల్పాయి. సెన్సెక్స్ 40 వేల పాయింట్లు, నిఫ్టీ 12 వేల పాయింట్లపైకి ఎగబాకాయి. ప్రపంచ మార్కెట్లు నష్టపోయినా, ముడి చమురు ధరలు భారీగా పతనం కావడం, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు కొనసాగుతుండటం, రూపాయి బలపడటం సానుకూల ప్రభావం చూపించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 553 పాయింట్ల లాభంతో 40,268 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 166 పాయింట్లు పెరిగి 12,089 పాయింట్ల వద్ద ముగిశాయి. సెన్సెక్స్ 40 వేల పాయింట్ల ఎగువున ముగియడం ఇదే మొదటిసారి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 40,309 పాయింట్ల వద్ద, నిఫ్టీ 12,103 పాయింట్ల వద్ద జీవిత కాల గరిష్ట స్థాయిలను తాకాయి.

రూ.1.76 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

స్టాక్ మార్కెట్ భారీగా లాభపడటంతో ఇన్వెస్టర్ల సంపద రూ.1.76 లక్షల కోట్లు పెరిగింది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.1,76,402 కోట్ల నుంచి రూ.1,56,14,417 కోట్లకు ఎగసింది.

లాభాలు ఎందుకంటే..!

1. రేట్ల కోత అంచనాలు
గత ఆర్థిక సంవత్సరం చివరి క్వార్టర్‌లో జీడీపీ ఐదేళ్ల కనిష్టానికి, 5.8 శాతానికి చేరిందని కేంద్ర గణాంకాల సంస్థ(సీఎస్ఓ) శుక్రవారం వెల్లడించింది. మార్చి క్వార్టర్‌లో జీడీపీ తగ్గడంతో ఈ వారంలో జరిగే మానేటరీ పాలసీ కమిటీ(ఎంపీసీ)సమావేశంలో ఆర్‌బీఐ కీలక రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు బలం పుంజుకున్నాయి. దీంతో అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్లు జోరుగా సాగాయని నిపుణులంటున్నారు.

2. ప్యాకేజీ, సంస్కరణలపై ఆశలు....
గత క్యూ4 జీడీపీ ఐదేళ్ల కనిష్టానికి పడిపోవడంతో వినియోగం జోరును పెంచే సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం తెస్తుందనే ఆశలు పెరిగాయి. శుక్రవారం జరిగిన తొలి కేబినెట్ భేటీలో రైతులు, చిన్న వ్యాపారులకు కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవడం కలిసి వచ్చింది.

3. భారీగా చమురు ధరల పతనం
ఈ ఏడాది ఏప్రిల్ 30 నుంచి చూస్తే, ముడి చమురు ధరలు 15 శాతం మేర పతనమయ్యాయి. గత శుక్రవారం నాడే 2 శాతం క్షీణించగా, సోమవారం 1 శాతం పతనమయ్యాయి.

4. విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు
గత నెల మొదటి మూడు వారాల వరకూ నికర అమ్మకందారులుగా ఉన్న విదేశీ ఇన్వెస్టర్లు ఎన్నికల ఫలితాల కారణంగా నికర కొనుగోలుదారులుగా మారారు. మొత్తం మే నెలలో రూ.9,031 కోట్లు నికర పెట్టుబడులు పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు ఒక్క సోమవారం రోజే రూ.3,069 కోట్ల మేర మన స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం విశేషం.

5. పుంజుకున్న రూపాయి
డాలర్‌తో రూపాయి మారకం విలువ 44 పైసలు పుంజుకుని 69.26కు చేరింది.

6. జూన్ రోల్ ఓవర్ల జోరు
జూన్ సిరీస్ నిఫ్టీ ఫ్యూచర్స్ రోల్ ఓవర్స్ 72 శాతంగా ఉన్నాయి. ఈ రోల్ ఓవర్స్ మూడు నెలల సగటు 69 శాతమే. మూడు నెలల సగటు కన్నా అధికంగా ఉండటం మార్కెట్ షార్ట్‌టర్మ్ ట్రెండింగ్ పీరియడ్‌లోకి ప్రవేశించడాన్ని సూచిస్తోందని టెక్నికల్ ఎనలిస్టులు అంటున్నారు.

7. హెవీ వెయిట్స్ ర్యాలీ
సూచీలో హెవీ వెయిట్స్‌ను చూస్తే, సెన్సెక్స్ మొత్తం 553 పాయంట్ల లాభంలో ఒక్క రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటాయే 91 పాయింట్లుగా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ వాటా 76 పాయింట్లుగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వాటా 63 పాయింట్లుగా, టీసీఎస్ వాటా 45 పాయింట్లు, హెచ్‌యూఎల్ వాటా 36 పాయింట్లుగా ఉంది. మొత్తం మీద ఈ ఐదు షేర్ల వాటాయే 311 పాయింట్లుగా ఉంది.

మార్కెట్ పరుగు సంబరాల్లో బీఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్‌కుమార్ చౌహాన్ తదితరులు

సూచీల జీవిత కాల గరిష్ట స్థాయిలు

సూచీ	ఇంట్రాడే	ముగింపు
సెన్సెక్స్	40,309	40,268
నిఫ్టీ	12,103	12,089

మరిన్ని విశేషాలు...

- 31 సెన్సెక్స్ షేర్లలో మూడు షేర్లు -ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఐటీసీలు నష్టపోయాయి. మిగిలిన 28 షేర్లు లాభపడ్డాయి.
- బీఎస్ఈలో 19 రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి.
- నిఫ్టీ 50లో 44 షేర్లు లాభపడగా, ఆరు షేర్లు నష్టపోయాయి.
- మే నెలలో వాహన విక్రయాలు 13 శాతం పెరగడంతో హీరో మోటొకార్ప్ షేర్ 6 శాతం లాభంతో రూ.2,843 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా లాభపడిన షేర్ ఇదే.
- గత వారం ముడి చమురు ధరలు బాగా పతనం కావడంతో పెయింట్, ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, టైర్, విమానయాన సంస్థల షేర్లు లాభపడ్డాయి.
- విమానయాన ఇంధనం ధరలు తగ్గడంతో విమానయాన రంగ షేర్లు జోరుగా పెరిగాయి. ఇంట్రాడేలో ఆల్‌టైమ్‌హై, రూ.157ను తాకిన స్పైస్‌జెట్ చివరకు 4 శాతం లాభంతో రూ.152 వద్ద ముగిసింది.
- నికర లాభం దాదాపు రెట్టింపు కావడంతో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 10 శాతం పెరిగి రూ.1,360 వద్ద ముగిసింది.
- గత క్యూ4 ఆర్థిక ఫలితాలు అంచనాలను మించడంతోఅదానీ గ్యాస్‌సహా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల షేర్లు ఇంట్రాడేలో ఆల్‌టైమ్ హైలను తాకాయి.
- స్టాక్ మార్కెట్ దుమ్మురేపుతున్నా, హెరిటేజ్ ఫుడ్స్ షేర్ సోమవారం 5 శాతం పతనమై, 30 నెలల కనిష్ట స్థాయి, రూ.388ని తాకింది. చివరకు 5.3 శాతం నష్టంతో రూ.391 వద్ద ముగిసింది. కంపెనీ ప్రమోటరైన చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో ఘోర పరాజయం పాలవడంతో గత ఏడు రోజుల్లో ఈ షేర్ 20 శాతం మేర పతనమైంది.
- ముడి చమురు ధరలు తగ్గడం, రేట్ల కోత అంచనాలు బలం పుంజుకోవడంతో ప్రభుత్వ బాండ్ల రాబడులు పడిపోయాయి. పదేళ్ల బాండ్ల రాబడులు 6.998 శాతానికి చేరాయి. 2017, నవంబర్ తర్వాత బాండ్ల రాబడులు 7 శాతం దిగువకు పడిపోవడం ఇదే మొదటిసారి.
- సెన్సెక్స్, నిఫ్టీలతో పాటే ఇంట్రాడేలో పలు షేర్లు ఆల్‌టైమ్ హైలను తాకాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ, అదానీ గ్యాస్, గుజరాత్ గ్యాస్, ఇంద్రప్రస్థ గ్యాస్ తదితర షేర్లు ఈ జాబితాలో ఉన్నాయి

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,985
ఎన్ఎస్ఈ	33,472
ఎన్ఎస్ఈ (డెలివేటివ్స్)	17,16,927
ఎఫ్ఐఐ	3,069
డీఐఐ	- 463

నిఫ్టీ 50

టాప్ 6 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
HEROMOTOCO	2,835.00	5.77
ASIANPAINT	1,461.00	3.82
BAJAJ-AUTO	3,030.15	3.56
INDUSINDBK	1,658.00	3.28
IBULHSGFIN	812	3.24
HINDUNILVR	1,838.00	2.77

టాప్ 6 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
GAIL	358.2	-0.78
TECHM	758.7	-0.22
ICICIBANK	422.85	-0.2
ULTRACEMCO	4,754.75	-0.11
NTPC	133.15	-0.08
INFRATEL	268.85	-0.06

ఐసీఐసీఐ బ్యాంక్ రేటింగ్ డౌన్‌గ్రేడ్

న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్న నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంకు రేటింగ్‌ను అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ ఒక అంచె డౌన్‌గ్రేడ్ చేసింది. దీర్ఘకాలిక ఇష్యూయర్ డిఫాల్ట్ రేటింగ్ (ఐడీఆర్) 'BBB-' నుంచి 'BB+'కి తగ్గించినట్లు వెల్లడించింది. అలాగే లాభదాయకత రేటింగ్‌ను 'bbb-' నుంచి 'bb+'కి మార్చింది. ఐడీఆర్ భవిష్యత్ అంచనాలను స్థిరంగా కొనసాగిస్తున్నట్లు ఫిచ్ పేర్కొంది. రుణాల చెల్లింపులో మెరుగైన సామర్థ్యాలను BBB రేటింగ్ సూచిస్తుంది. మరోవైపు BB రేటింగ్.. స్పెక్యులేటివ్ ధోరణిని సూచిస్తుంది. ఇక దేశీ బ్యాంకింగ్ రంగం పనితీరు అంచనాలను 'bbb-' నుంచి 'bb+'కి తగ్గిస్తున్నట్లు ఫిచ్ తెలిపింది. దేశీ బ్యాంకులు గడ్డు కాలాన్ని దాటినా, ఇప్పటికీ మొండిబాకీలు, మూలధనంపరమైన సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయని ఫిచ్ వివరించింది.

రూపాయి 44 పైసలు అప్

ముంబై: డాలర్‌తో రూపాయి మారకం విలువ సోమవారం 44 పైసలు పెరిగి రూ.69.26 వద్ద ముగిసింది. ముడి చమురు ధరలు భారీగా పతనం కావడం, కీలక రేట్లను ఆర్‌బీఐ తగ్గిస్తుందనే అంచనాలతో స్టాక్ మార్కెట్ భారీగా లాభపడటం సానుకూల ప్రభావం చూపించింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ లాభాల్లోనే ఆరంభమైంది. గత శుక్రవారం రూపాయి మారకం విలువ 69.70 వద్ద ముగిసింది. ఈ ధరతో పోల్చితే సోమవారం 38 పైసల లాభంతో 69.48 వద్ద ఆరంభమైన రూపాయి ఇంట్రాడేలో 60 పైసల లాభంతో 69.10 వద్ద గరిష్ట స్థాయిని తాకింది. చివరకు 44 పైసల లాభంతో 69.26 వద్ద ముగిసింది.

బాట్లిబాయ్ సంస్థపై ఆర్‌బీఐ నిషేధం

ముంబై: ప్రముఖ ప్రముఖ చార్టర్డ్ అకౌంటెన్సీ సంస్థ 'ఎస్ ఆర్ బాట్లిబాయ్ అండ్ కో ఎల్ఎల్పీ'పై ఆర్‌బీఐ నిషేధం విధించింది. ఈ సంస్థకు అప్పగించిన ఒక ఆడిట్‌ను సరిగా చేయనందున... ఏడాదిపాటు వాణిజ్య బ్యాంకుల చట్టపర ఆడిట్ చేయరాదని ఆదేశించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి నిషేధం అమల్లోకి రానుంది. ఈ అంశాన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ)కు తెలియజేసినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

రానున్న నెలల్లో వృద్ధి స్పీడ్: గార్గ్

న్యూఢిల్లీ: భారత్ వృద్ధి రేటు రానున్న నెలల్లో పుంజుకుంటుందన్న విశ్వాసాన్ని ఫైనాన్స్ కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ వ్యక్తం చేశారు. దిగివస్తున్న చమురు ధరలు, స్థిర శ్రేణిలో కదులుతున్న రూపాయి విలువ, తగ్గుతున్న వడ్డీ రేట్లు ఇందుకు దోహదపడతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో (జనవరి-మార్చి) భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు ఐదేళ్ల కనిష్టస్థాయి 5.8 శాతానికి పడిపోయిన నేపథ్యంలో గార్గ్ భారత్ భవిష్యత్ వృద్ధి తీరుపై ఒక ట్వీట్ చేశారు.

పుంజుకున్న తయారీ రంగం

కొత్త ఆర్డర్లతో డిమాండ్ మెరుగు • మే లో 52.7కు నికాయ్ ఇండియా పీఎంఐ

న్యూఢిల్లీ: డిమాండ్ మెరుగుపడుతున్న దాఖలాలతో కంపెనీలు ఉత్పత్తిని పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా తయారీ రంగం గత నెల మళ్లీ కాస్త పుంజుకుంది. ఏప్రిల్‌లో 51.8 పాయింట్లుగా ఉన్న నికాయ్ ఇండియా తయారీ రంగ సూచీ (పీఎంఐ) మే నెలలో 52.7 పాయింట్లకు పెరగడం ఇందుకు నిదర్శనం. పీఎంఐ 50 పాయింట్ల పైన కొనసాగడం ఇది వరుసగా 22వ నెల కావడం గమనార్హం. పీఎంఐ 50కి పైన ఉంటే వృద్ధిని, అంతకన్నా దిగువన ఉంటే మందగమనాన్ని సూచిస్తుంది. 'కొత్త ఆర్డర్ల రావడం మొదలు కావడంతో, డిమాండ్‌కి అనుగుణంగా ఉత్పత్తి చేయడంపై కంపెనీలు మరింతగా దృష్టి పెట్టాయి. దీంతో తయారీ రంగంలో ఉత్పత్తి కూడా వేగంగా పెరిగింది' అని పీఎంఐ సూచీ నిర్వహించే ఐహెచ్ఎస్ మార్కిట్ సంస్థ ప్రధాన ఆర్థికవేత్త, నివేదిక రూపకర్త పోల్యానా డి లిమా పేర్కొన్నారు. కొత్త ఆర్డర్లు వస్తుండటం, ఉత్పత్తి పెంపుపై కంపెనీలు ఆశావహంగా ఉండటం వంటి అంశాలతో తయారీ రంగంలో మరింత మందికి ఉపాధి కల్పన జరిగినట్లు వివరించారు. ఏప్రిల్ నుంచి సెంటిమెంటు మెరుగుపడుతుండటంతో రాబోయే రోజుల్లోనూ ఉత్పత్తి పెంపుపై నికాయ్ సానుకూలంగా ఉంది.

త్వరలో మహీంద్రా బీఎస్-6 వాహనాలు

ద్వితీయ త్రైమాసికంలో గ్యాసోలిన్ వాహనం: పవన్ గోయెంకా

ముంబై: మోటార్ వాహనాల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించే లక్ష్యంతో భారత ప్రభుత్వం భారత్ స్టేజ్ (బీఎస్) నిబంధనలను ఎప్పటికప్పుడు మార్పులుచేస్తుండగా.. వీటికి అనుగుణంగా తమ వాహనాల ఉత్పత్తిలో మార్పులు చేస్తున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా తెలిపింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి 'బీఎస్-సిక్స్' నిబంధనలు అమల్లోకి వస్తున్న నేపథ్యంలో తాజా నిబంధనలకు తగిన వాహనాలను ఈ ఏడాది నుంచే విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ అంశంపై మాట్లాడిన ఎంఅండ్ఎం మేనేజింగ్ డైరెక్టర్ పవన్ గోయెంకా.. 'ఈ ఏడాది ద్వితీయ త్రైమాసికం చివరినాటికి బీఎస్-6 గ్యాసోలిన్ వాహనాన్ని సిద్ధంచేస్తున్నాం. ఈ వాహనానికి.. నూతన నిబంధనలకు తగిన విధంగా ఇంధనం ఉండాలనే ఆంక్షలు లేనందున తొలుత దీనిని విడుదలచేస్తున్నాం. అయితే, డీజిల్ వాహనానికి మాత్రం దేశం మొత్తం ఒకే బీఎస్-6 ఇంధనం అందుబాటులో ఉండాలన్న నిబంధన ఉన్నందున ఈ వాహన విడుదల ఆలస్యం కానుంది. నూతన నిబంధనలకు సరిపడే విధంగా వాహనాలను ఉత్పత్తి చేయడం కోసం రూ.1,000 కోట్లు పెట్టుబడి పెట్టాం' అని తెలిపారు.

ఏడాదిలో రూ.71వేల కోట్ల మాయం!

న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం బ్యాంకు మోసాల కేసులు గణనీయంగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో 6,801 కేసులు నమోదు కాగా.. విలువపరంగా ఇవి రూ. 71,500 కోట్లు ఉండొచ్చని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వెల్లడించింది. 2017-18లో రూ. 41,167 కోట్లకు సంబంధించి 5,916 కేసులు నమోదయ్యాయి. దీంతో పోలిస్తే 2018-19లో పరిమాణం ఏకంగా 73 శాతం పెరిగిందని సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తుకు ఆర్‌బీఐ వివరణ ఇచ్చింది. గడిచిన 11 ఆర్థిక సంవత్సరాల్లో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో 53,334 ఫ్రాడ్ కేసులు నమోదు కాగా, రూ.2.05 లక్షల కోట్ల మేర మోసాలు జరిగాయి. ఆర్‌బీఐకి నివేదించిన ఫ్రాడ్ కేసులకు సంబంధించి ఆయా బ్యాంకులు క్రిమినల్ కేసులు పెట్టాల్సి ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. అయితే ఈ కేసుల్లో తీసుకున్న చర్యల గురించి పూర్తి సమాచారం సిద్ధంగా లేదని పేర్కొంది.

- 2018-19లో బ్యాంకులకు భారీ టోపీలు
- మోసాలకు సంబంధించి 6,800 కేసులు
- రిజర్వ్ బ్యాంక్ వెల్లడి

నీరవ్ మోదీ, విజయ్ మాల్యా వంటి వ్యాపారవేత్తలు బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు పారిపోయిన నేపథ్యంలో తాజా గణాంకాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ కుంభకోణాలపై దృష్టి సారించిన సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ప్రత్యేకంగా అధ్యయనం చేసి, టాప్ 100 ఫ్రాడ్‌లపై నివేదిక కూడా రూపొందించింది. మోసాలకు పాల్పడిన తీరు, నగదు పరిమాణం, రుణ లావాదేవీల తీరుతెన్నులు, విధానపరమైన లొసుగులు తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంది. ప్రధానంగా 13 రంగాల్లో చోటు చేసుకున్న ఫ్రాడ్స్‌ను పరిశీలించింది. తయారీ, వజ్రాభరణాలు, వ్యవసాయం, మీడియా, ఏవియేషన్, ట్రేడింగ్, ఐటీ తదితర రంగాలు వీటిలో ఉన్నాయి. అటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తదితర ఏజెన్సీలు ఈ కేసులను దర్యాప్తు చేస్తున్నాయి.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	424.75	416.4
ASIAN PAINT	1459.25	1407.3
AXIS BANK L	812.65	808.3
BAJAJ AUTO	3034.6	2925.9
BAJAJ FINSE	8348.1	8187.95
BAJAJ FINAN	3511.05	3467.1
BHARTI AIRT	352.75	348.8
BPCL	417.1	409.35
BRITANNIA I	2970.2	2921.95
CIPLA LTD	568.25	558.85
COAL INDIA	260.9	253.5
EICHER MOTO	19948.15	19947.75
GAIL (INDIA)	357.45	361
GRASIM INDU	895.05	886.1
HCL TECHNOL	1115.2	1092.55
HDFC LTD	2230.45	2182.65
HDFC BANK L	2457.1	2425.35
HERO MOTOCO	2840.25	2680.25
HINDALCO I	199.4	197
HUL	1839.7	1788.5
INDIABULLS	810.85	786.55
ICICI BANK	422.9	423.7
INDUSIND BA	1662.65	1605.35
BHARTI INFR	268.75	269
INFOSYS LIM	744.65	737.75
INDIAN OIL	169.7	165.55
ITC LTD	278.55	278.55
JSW STEEL L	274.55	271.7
KOTAK MAHIN	1531.25	1522.15
LARSEN & T	1559.4	1557.55
MAHINDRA &M	653.4	647.05
MARUTI SUZU	7022.9	6869.85
NTPC LTD	133.1	133.25
ONGC	172.15	171.95
POWER GRID	193.05	189.3
RIL	1360.2	1330.15
SBI	355.45	352.5
SUN PHARMAC	416.8	409.85
TATA MOTORS	174.5	172.6
TATA STEEL	497.65	488.3
TCS	2242.3	2196.55
TECH MAHIND	757.6	760.35
TITAN COMPA	1266.25	1235.75
ULTRATECH C	4762.3	4760.1
UPL LIMITED	1007.1	998.95
VEDANTA LIM	164.2	160.55
WIPRO LTD	291.3	286.4
YES BANK LI	149.45	147.8
ZEE ENTERTA	359.55	357.45

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1593.35	1569.3
ACC LIMITED	1725.2	1686
AMBUJA CEME	237.15	230.6
ASHOK LEYLA	91.85	88.85
BAJAJ HOLDI	3505.3	3496.4
BANDHAN BAN	599.75	591.7
BANK OF BAR	131.55	133.25
BHEL	71.55	70.2
BIOCON LIMI	553.4	541.9
BOSCH LIMIT	17404.85	17722.85
CADILA HEAL	252.85	248
COLGATE PAL	1168.1	1152.35
CONTAINER C	530.9	530.05
DABUR INDIA	408.8	395.95
DLF LIMITED	196.15	191.2
AVENUE SUPE	1340.3	1323.1
GENERAL INS	229.9	225.4
GODREJ CONS	706.85	688.05
HAVELLS IND	769.95	747.95
HDFC AMC LI	1784.25	1772.3
HDFC LIFE I	444	441.65
HINDUSTAN P	324.75	324.25
HINDUSTAN Zinc	248.55	245.8
ICICI LOMBA	1220.5	1176.5
ICICI PRU L	398.2	387.75
VODAFONE ID	14	13.95
INTERGLOBE	1691.35	1676.3
L&T FINANCE	136.2	134.05
LUPIN LIMIT	745.25	745.55
MARICO LIMI	377.45	371.95
UNITED SPIR	557.6	554.05
MOTHERSON S	113.75	115.35
MRF LTD	56002.45	55265.1
NHPC LTD	24.85	25.05
THE NEW IND	163.25	163.45
NMDC LTD.	103.8	101.3
ORACLE FIN	3435.95	3418.25
PAGE INDUST	21102	19757.3
PIRAMAL ENT	2223.3	2222.95
PETRONET LN	245.5	247.05
P&G

సాక్షరభారత్ కోఆర్డినేటర్లకు ఉపాధి కల్పించాలి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్లకు ఉపాధి కల్పించాలని ఏపీ అడల్ట్ ఎడ్యుకేషన్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సిద్దారెడ్డి, కె.సుబ్బారావులు డిమాండ్ చేశారు. సోమవారం సీఎం వైఎస్ జగన్ విద్యా, వైద్యంపై సమీక్ష చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్లు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వారు క్యాంపు కార్యాలయం నుంచి బయటకు వచ్చిన విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్‌కు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం పథకం ఎత్తివేయటం పేరుతో విధుల నుండి తాత్కాలికంగా తొలగించిందని, దీంతో తాము వీధిన పడ్డామని, తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ 2018 కి హాజరైన ఎస్జీటీ అభ్యర్థులు కూడా వినతి పత్రం సమర్పించారు.

లేని కంపెనీ సృష్టించి..రూ.10 కోట్ల మోసం!

కర్నూలుకు చెందిన వ్యక్తి అరెస్టు • 14 రోజుల రిమాండ్

తిరుపతి రూరల్: అసలు లేని కంపెనీని పేపర్లపై సృష్టించి.. కోట్ల రూపాయల వ్యాపారం చేశారు. చివరికి హైదరాబాద్‌లోని సెంట్రల్ ట్యాక్స్, సర్వీసు ట్యాక్స్(సీజీఎస్‌టీ) అధికారులు తీగ లాగితే కర్నూలు జిల్లాలో డొంక కదిలింది. చివరకు వ్యాపారి జైలు పాలయ్యాడు. కర్నూలుకు చెందిన ఆప్టికల్ ఫైబర్ వ్యాపారం చేసే ఓ వ్యక్తి లేని కంపెనీని సృష్టించాడు. దొంగ ఇన్‌వాయిస్‌లతో ఇనుము, సిమెంట్ వ్యాపారం చేశాడు. ఇలా దాదాపు రూ.10.84 కోట్లకు పైగానే వ్యాపార లావాదేవీలు నిర్వహించాడు. దీనిపై హైదరాబాదులోని మేడ్చల్ సీజీఎస్‌టీ అధికారులకు అనుమానం వచ్చింది. విచారించాలని తిరుపతిలోని సీజీఎస్‌టీ కమిషనరేట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో డెప్యూటీ కమిషనర్ బాలాజీ ఆధ్వర్యంలో యాంటీ-ఎవెషన్, కర్నూలు సీజీఎస్‌టీ డివిజన్ అధికారులు పూర్తిస్థాయిలో విచారించారు. వ్యాపారిని అరెస్టు చేశారు. వ్యాపారిని కోర్టులో హాజరు పరిచారు. ఈ నెల 14వ తేదీవరకు రిమాండ్ విధించారు.

7 నుంచి గుంటూరులో రైతు సదస్సు

ప్రముఖ పర్యావరణవేత్త వందనాశివ రాక

సాక్షి, అమరావతి: వ్యవసాయ రంగ సమస్యలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పరిష్కార మార్గాలు వంటి అంశాలను చర్చించేందుకు 7వ తేదీ నుంచి గుంటూరులో మూడు రోజుల పాటు అధ్యయన గోష్ఠి నిర్వహించాలని ఏపీ రైతు సంఘం నిర్ణయించింది. రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు ఈ అధ్యయన గోష్ఠికి హాజరవుతారు. ప్రారంభ సమావేశానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ వందనా శివ, ముగింపు సమావేశానికి రైతు నాయకుడు అతుల్ కుమార్ అంజన్ హాజరుకానున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా వక్తలు పలు సూచనలు చేస్తారని సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.

తల్లి, ఇద్దరు పిల్లల కిడ్నాప్?

భర్త నాగరాజుతో పార్వతి, ఇద్దరు పిల్లలు(ఫైల్)

పెరవలి: పశ్చిమగోదావరి జిల్లా పెరవలికి చెందిన తల్లి, ఇద్దరు పిల్లలు కిడ్నాప్‌నకు గురయ్యారు. తోట పార్వతి(35), తన కుమారుడు(6), కుమార్తె(15)తో కలిసి అన్నవరప్పాడులో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు సోమవారం పెరవలిలో ఆటో ఎక్కింది. ఆ తర్వాత భర్త నాగరాజుకు పార్వతి నుంచి ఫోన్ వచ్చింది. ఖండవల్లిలో నలుగురు మహిళలు తాము వెళ్తున్న ఆటో ఎక్కారని, తమను ఎక్కడికో తీసుకెళ్తున్నారని చెప్పింది. తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పార్వతి ఫోన్ నంబర్‌ను ట్రేస్‌అవుట్ చేయడానికి యత్నిస్తున్నారు.

రాజధానిలో 35 నిర్మాణాలు..

25 శాతం లోపే

అందులో కొన్ని ఐదు శాతం కూడా పూర్తికాలేదు

- వివాదాస్పదమైన స్టార్టప్ ఏరియా ప్రాజెక్టుపై ఇప్పటికీ గందరగోళమే
- పనులన్నీ అప్పులతోనే మొదలుపెట్టిన సీఆర్‌డీఏ
- వాటి విలువ రూ.35 వేల కోట్లకు పైనేనంటున్న అధికారులు
- రెండో ప్యాకేజీకి ఇంకా టెండర్లకు నోచుకోని సీడ్ యాక్సెస్ రోడ్డు
- మూడున్నరేళ్ల నుంచి డిజైన్లతో హడావుడి
- అధికారుల భవన నిర్మాణ పనులూ అంతంతమాత్రం
- ఒక్క జోన్‌లోనూ మొదలుకాని రైతుల ప్లాట్ల అభివృద్ధి
- బిల్లుల కోసం నిర్మాణ సంస్థల ఒత్తిళ్లు
- రకరకాల సాకులతో తప్పించుకుంటున్న ఉన్నతాధికారులు

సాక్షి, అమరావతి : నిధుల లభ్యత లేకపోయినా, పెద్దగా అవసరం లేకపోయినా రాజధానిలో గత తెలుగుదేశం ప్రభుత్వం ఎడాపెడా మొదలుపెట్టిన 73 పనుల్లో 35 నిర్మాణాలకు సంబంధించిన పనులు 25 శాతంలోపే అయినట్లు తేలింది. వాటిలో కొన్ని ఐదు శాతం కూడా పూర్తికాలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రభుత్వ శాఖల్లో పనుల తీరుపై నివేదికలు కోరిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటో తేదీ కంటే ముందు కేటాయించిన పనుల్లో ఇప్పటివరకూ అసలు మొదలు కానివి.. కేటాయించిన పనుల్లో 25 శాతం కన్నా తక్కువ పూర్తయిన వాటి వివరాలతో సీఆర్‌డీఏ (క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ), ఏడీసీ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) అధికారులు నివేదికలు సిద్ధంచేస్తున్నారు.

నాలుగున్నరేళ్లల్లో కట్టినవి ఇవే..

టీడీపీ పాలనలోని నాలుగున్నరేళ్లలో రాజధాని నగర పరిధిలో మొత్తం 73 పనులు చేపట్టగా వాటిలో అందుబాటులోకి వచ్చినవి కేవలం తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాలు, సిటీ సివిల్ కోర్టు కాంప్లెక్స్ మాత్రమే. మిగిలిన పనులన్నీ వివిధ దశల్లో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వీటిలో 38 పనులే 25 శాతానికి మించి జరిగినట్లు చెబుతున్నారు. ఏడీసీ అధ్వర్యంలో జరిగిన రోడ్ల పనులు కొన్ని సగానికి పైగా పూర్తయ్యాయి. రాజధానిని జాతీయ రహదారితో అనుసంధానం చేసే సీడ్ యాక్సెస్ రోడ్డు కూడా అందులో ఉన్నా ఒక ప్యాకేజీలోనే పనులు జరిగాయి. రెండో ప్యాకేజీకి ఇంకా టెండర్లే పిలవకపోవడంతో ఈపని అసంపూర్తిగానే ఉంది. గెజిటెడ్, నాన్-గెజిటెడ్ అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్టుమెంట్లు కొంతవరకూ పూర్తయ్యాయి.

అన్ని పనులు అప్పులతోనే ముందుకు

ఇదిలా ఉంటే.. మొదలైన ఈ మొత్తం పనుల విలువ రూ.35 వేల కోట్లకు పైనే ఉంటుందని సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. కానీ, నిధులు లేకపోవడంతో అన్ని పనుల్ని దాదాపు అప్పులతోనే మొదలుపెట్టారు. పీపీపీ కింద కేటాయించిన పనులు మినహా మిగిలిన పనుల కోసం ప్రభుత్వ గ్యారంటీతో బ్యాంకులు, పలు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకున్నారు. ఏ పనికి ఎంత రుణం తీసుకున్నారు, ఎక్కడి నుంచి తీసుకున్నారనే పూర్తి వివరాలను సీఆర్‌డీఏ ఇప్పటివరకూ బయట పెట్టకపోయినా తీసుకున్న రుణాల్లో నిర్మాణ సంస్థలకు చెల్లించింది మాత్రం మూడు వేల కోట్ల వరకే ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఆయా నిర్మాణాలు చేపట్టిన సంస్థలు చాలారోజుల నుంచి బిల్లుల కోసం గత ప్రభుత్వ పెద్దలు, సీఆర్‌డీఏ ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తున్నా వారు ఏదో ఒక సాకుతో తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి చేపట్టిన పనులన్నింటినీ సమీక్షిస్తున్న నేపథ్యంలో వాటికి సంబంధించి పూర్తి వాస్తవాలను బయటపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హడావుడి తప్ప పురోగతి లేని పనులు

గత ప్రభుత్వం మూడున్నరేళ్ల నుంచి డిజైన్ల పేరుతో హడావుడి చేసినా పూర్తిస్థాయి అసెంబ్లీ నిర్మాణం ఇంకా మొదలు కాలేదు. లండన్‌కు చెందిన నార్మన్ ఫోస్టర్స్ సంస్థతో దీని డిజైన్ రూపొందించినా నిర్మాణ పనుల్ని ఇంకా ఎవరికీ అప్పగించలేదు. అలాగే..

- సచివాలయం కోసం నిర్మించే ఐదు టవర్లు, హైకోర్టు, ముఖ్యకార్యదర్శులు.. కార్యదర్శుల నివాస భవనాలు, మంత్రులు..జడ్జీల బంగ్లాలు, ఎమ్మెల్యేలు-ఐఏఎస్ అధికారుల భవన నిర్మాణ పనులు 25 శాతానికి మించలేదు.
- సచివాలయ టవర్లు, హైకోర్టు పనులైతే ఐదు శాతం కూడా దాటకపోవచ్చని అధికారులు చెబుతున్నారు.
- ఇబ్రహీంపట్నం నుంచి లింగాయపాలెం వరకూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎన్నికలకు ముందు హడావుడిగా శంకుస్థాపన చేసినా మొదలు పెట్టలేదు.
- అలాగే, సింగపూర్ కన్సార్టియంకు అప్పగించిన స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు కూడా వివాదాల కారణంగా ఒక్కడుగూ ముందుకు పడలేదు.
- భూసమీకరణ పథకం కింద రైతుల నుంచి సేకరించిన భూమికి బదులుగా వారికిచ్చే ప్లాట్ల లేఅవుట్ల అభివృద్ధి పనుల్లో ఒక్కటీ మొదలు కాలేదు. మొత్తం 11 జోన్ల కింద విభజించిన ఈ లేఅవుట్ల అభివృద్ధి పనులపై ఇప్పటికీ స్పష్టత లేవకపోవడం గమనార్హం.

ఏపీ భవన్‌లో ఇఫ్తార్ విందు

సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో ఘనంగా ఏర్పాట్లు

సాక్షి, న్యూఢిల్లీ: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ముస్లిం సోదరులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు హస్తిన లోని ముస్లిం ప్రముఖులతోపాటు పలు దేశాల భారత రాయబార కార్యాలయాల ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా సాయంత్రం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దువా చేశారు. ఇఫ్తార్ అనంతరం మగ్రీబ్ నమాజ్ చేశారు. ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఇఫ్తార్ విందు ఏర్పాట్లను ఘనంగా చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరులో ఇఫ్తార్ విందు ఇస్తుండగా వారి ఆదేశాల మేరకు ఢిల్లీలో కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంప్రదాయ తెలుగు పండుగలతోపాటు ముస్లిం, క్రిస్టియన్స్ పండుగలను ఏటా ఏపీభవన్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా రంజాన్ మాసం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఇచ్చినట్టు చెప్పారు. సర్వ మానవ సౌభ్రాతృత్వానికి, శాంతి సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులో రిపబ్లిక్ ఆఫ్ పనామా దేశ రాయబారి ముహమ్మద్ తల్హా హాజీ, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ దేశ రాయబార కార్యాలయ ప్రతినిధి అసఘర్ ఒమిది, మారిషస్ హై కమిషనర్ సీవరాజ్ నుందులాల్, పలువురు సీనియర్ ఐఏఎస్‌లు, ఇస్లామిక్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు. హజరత్ నిజాముద్దీన్ ఆలియా జాఫ్రాదా నషీన్ దర్గా ప్రముఖ ఇమామ్ సయెద్ జోహాబ్ నిజామి ఆధ్వర్యంలో మగ్రీబ్ నమాజ్ చేశారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రవీణ్ ప్రకాశ్

హిజ్రాల కోసం మల్టీస్పెషాలిటీ వైద్య విభాగం

తమిళనాడులో రెండుచోట్ల ఏర్పాటు

సాక్షి ప్రతినిధి, చెన్నై: హిజ్రాల వైద్య చికిత్సల కోసం తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక వైద్య విభాగాలను ఏర్పాటు చేసింది. చెన్నైలోని రాజీవ్‌గాంధీ సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ వైద్యశాలలో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన మల్టీస్పెషాలిటీ వైద్య విభాగాన్ని తమిళనాడు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ విజయభాస్కర్ సోమవారం ప్రారంభించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రోగుల్లానే హిజ్రాలకు సైతం ప్రతి రోజూ 24 గంటల వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైద్య చికిత్సతో పాటు శస్త్ర చికిత్సలు కూడా చేయడానికి రూ. 1.34 కోట్ల నిధులతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. చెన్నైతో పాటు మధురై జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోనూ ఈ వైద్యవిభాగాలు సోమవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తగిన విద్యార్హతలు ఉన్న హిజ్రాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తోందన్నారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.